విజేతకాంపిటీషన్స్

ఆగస్ట్ 2010

# కంప్యూటర్ ఎరా

http://computerera.co.in
http://youtube.com/nallamothu

రోజుకి 500 మొబైల్ రీఛార్జ్ కరెక్టేనా?

వీడియో రికార్డ్ చేసి నేరుగా మెయిల్ కే...

బూటింగ్ ఎందుకు స్లో అవుతోంది?

అన్ని సోషల్ నెట్ వర్కింగ్ సైట్లలోనూ అప్ డేట్లు




రెండు కంప్యూటర్లని పోల్చి చూడడం ఎలా?

అన్ని ఫైళ్లూ ఆటోసేవ్ చేసుకోవచ్చు..!!

సెట్ చేసిన టైమ్‌కి కంప్యూటర్ షట్ డౌన్ అవాలా?

రికార్డెడ్ వీడియో నుండి అడ్వర్‌టైజ్‌మెంట్లు తీసేయాలా?

Talk @ 1 ps/ 3 sec BSNL Network

Talk unlimited local & STD BSNL Network

SMS @ 1 ps

Talk local @ 30ps / min Any Network

BSNL MOBILE

# BSNL SPECIAL TARIFF VOUCHERS

# BREAKING LIMITATIONS

## ENJOY upto 3 STVs SIMULTANEOUSLY*



**FEATURES OF STVs.**

| NEW SPECIAL TARIFF VOUCHERS (STVs) | CATEGORY | MRP IN Rs. INCL. S.T | VALIDITY IN DAYS | APPLICABILITY |
|---|---|---|---|---|
| Local & STD within BSNL N/W / @ 20ps / min. | I | 47 | 30 | 2G & 3G |
| Local within BSNL N/W @ 1ps / 3 sec | I | 54 | 30 | 2G |
| 125 min FREE local Video call | I | 57 | 30 | 3G |
| Local any network @ 30 ps / min. | I | 61 | 30 | 2G & 3G |
| Local within BSNL N/W @ 10ps/min. | I | 65 | 30 | 2G & 3G |
| SMS @ 1 ps / SMS | I | 13 | 30 | 2G & 3G |
| Unlimited Local within BSNL N/W FREE and other net work @ 49 ps / min. | I | 298 | 30 | 2G |
| Local/STD/Roaming all @ 49 ps / min. any network | I | 99 | 365 | 2G |
| Local/STD/Roaming within BSNL N/W @ 1 ps / sec and 1.2 ps / sec for other network | I | 45 | 365 | 2G |
| Unlimited Local/STD within BSNL N/W for 7 days | II | 151 | 7 | 2G & 3G |
| Unlimited Local/STD within BSNL N/W for 30 days | II | 501 | 30 | 2G & 3G |
| Unlimited Local/STD within BSNL N/W for 1 day | II | 31 | 1 | 2G & 3G |
| 2000 P2P SMS FREE (Local and National) | III | 23 | 30 | 2G & 3G |
| 3000 P2P SMS FREE (Local and National) | III | 33 | 30 | 2G & 3G |

Conditions Apply.

*Customer can select one STV from each category and can use simultaneously

For further details dial 1800 180 1503 (Tollfree)    Visit : www.ap.bsnl.co.in

BSNL Connecting India
A.P. Telecom Circle

# GITAM UNIVERSITY

(Estd. u/s 3 of UGC Act, 1956)

★VISAKHAPATNAM ★HYDERABAD




## CENTRE FOR DISTANCE LEARNING

## PROGRAMMES OFFERED 2010-11

APPROVED BY THE JOINT COMMITTE OF UGC-AICTE-DEC
ELIGIBLE FOR CENTRAL & STATE GOVERNMENT EMPLOYMENT

**MBA** General

**MBA** HRM

**MCA**

**M.Sc.** Biotechnology

**MA** English

**MA** Economics

**M.Com.**

**BA**

**B.Com.**

PG Diploma in Env. & Sustainable Mgmt.

PG Diploma in Communication Skills

Diploma in Communicative English

Diploma in Computer Applications

**IMPORTANT DATES**

| | |
|---|---|
| Download Applications from | 01-07-2010 |
| Last Date for Submission | 04-09-2010 |

Applications also available at

**24 Study Centres across Andhra Pradesh**

*For details*

www.gitam.edu

Director

Contact

**CENTRE FOR DISTANCE LEARNING**

3rd Floor, Balaji Metro Plaza, Dondaparthy Mainroad, Visakhapatnam - 530016

Ph: 0891-2797499, 2796499 email: cdl@gitam.edu

# కంప్యూటర్ ఎరా

సంపుటి: 10, సంచిక: 11, ఆగస్ట్ 2010, రూ. 20/- ఎడిటర్: బండ్ల లావణ్య
బండ్ల పబ్లికేషన్స్: 2-2-1133/7/1, న్యూనల్లకుంట, హైదరాబాద్-44. ఫోన్: 27673494, 27626336
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 2-2-1130/24/1/D/1, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

## సృష్టిధర్మంలో పావులం!

ఏదైనా ఒక పని జరిగినా, ఇద్దరు మనుషులు కలిసినా, మరో సంఘటన ఏదైనా తటస్థించినా ఈ సృష్టిలో ప్రతీ దానికీ ఓ లక్ష్యం, గమ్యం నిర్దేశించబడి ఉంటాయి. ఇద్దరు వ్యక్తుల స్థాయి నుండి యావత్ ప్రపంచపు స్థాయి వరకూ ప్రతీదీ మన అంచనాకంటూ అందని ఓ లయబద్ధమైన అమరికలో నడిచిపోతూ ఉంటుంది. మన వరకూ మనం ఈ క్షణం మనకు ఎదురైన అనుభవాన్ని విశ్లేషించి కుంగిపోవడమో, పొంగిపోవడంతోనో సరిపెట్టుకుంటూ ఉంటాం తప్ప.. ఈ సంఘటన ఓ గొలుసుకట్టు చర్యల క్రమంలో ఒక భాగమని గ్రహించం! అన్నింటికన్నా ముఖ్యంగా మన జీవితంలో ఎదురైన ఓ సంఘటన పూర్తిగా మనల్ని ఒక్కరినే ప్రభావితం చేస్తోందని గుడ్డిగా భ్రమిస్తుంటాం. అలాంటి సంఘటనలు పునరావృతం అవకుండా వాటి దశా, దిశలను మార్చడానికి ప్రయత్నిస్తాం.. అందులో ఒక్కోసారి కొంతవరకూ కృతకృత్యులమవుతాం. ఇలాంటి మానవ ప్రయత్నాల ఫలితాలే "అన్నీ మన చేతిలోనే ఉన్నాయనే అహంభావం!", "అస్సలు మనమేమీ చెయ్యలేమనే నిస్సహాయతా!". ఇలా ప్రతీ సంఘటననూ మన ఒక్కరికే ఆపాదించుకోవడం వల్ల తలెత్తే భావావేశాలు ఇవి. ఈ రెండింటిలోనూ వాస్తవం లేదు. అలాగని మునీశ్వరుల్లా ఏ ప్రయత్నమూ చెయ్యకుండా కూర్చోవడానికీ వీలవదే! మన నుండి మనం విడిపడి దూరంగా ప్రేక్షకుల్లా మన జీవితంలో చోటుచేసుకునే పరిణామాలూ, వాటి పర్యవసానాలూ, అవి ఇతరుల పై చూపించే ప్రభావాలూ, ఆ ఇతరులు మన ద్వారా సంక్రమించిన భావనాస్రవంతి ఆధారంగా మరికొందరిపై, పరోక్షంగా యావత్ సమాజంపై ప్రదర్శించే ప్రవర్తనలు.. వీటన్నింటినీ అంచనాకు అందినంత వరకూ విశ్లేషించడానికి పూనుకుంటే మనదని మనం విర్రవీగుతున్న 'మనదైన ప్రపంచం' ఎంత ఇరుకైనదో.. మన ఆలోచనలు ఎంత విస్తృతం అవాలో అర్థమవుతుంది. చిన్నతనంలో జీవించడం నేర్చుకుంటాం, ఆ తర్వాత జీవితంతో పోరాడతాం.. ఆ పోరాటంలో గెలుస్తాం. ఆ గెలుపు అన్నీ మన చేతిలోనే ఉన్నాయనే భ్రాంతిని కలిగిస్తుంది. 'ఏదీ నీ చేతిలో లేదు' అని నిరూపించడానికి వెంటనే ఏదో వైఫల్యం ఎదురవుతుంది. దాన్ని అర్థం చేసుకుని మన ఆలోచనల్లో పరివర్తన సాధిస్తే జీవితాంతం ఒద్దికగా ఉంటాం. ఆ వైఫల్యాన్ని జీర్ణించుకోలేక కుంగిపోతే, సృష్టి ధర్మానికి ఎదురీదాలని విశ్వప్రయత్నం చేస్తే అలసిపోతాం. ఇది ఆశావాద మనిపించినా, నిరాశావాదమనిపించినా ఈ ప్రపంచంలో మన ఉనికి పరమాణువంతే! మన ఉనికిని బ్రహ్మాండమంత పెంచుకోవడానికి మనం చేసే ప్రయత్నాలన్నీ మన జీవితంపై మనకు ఆశని కాపాడేటందుకే. మన ఉనికి ద్విగుణీకృతం అవుతున్నట్లు పరిస్థితులు గోచరించినా అదీ సృష్టి కార్యంలోని భాగమే తప్ప మన విజయం కాదు. మన విజయం కాకపోయినా మన విజయంగా భ్రమించేలా చేయాలి.. లేకపోతే మనం తదుపరి కర్మలను కొనసాగిస్తూ ముందుకు సాగిపోం! అందుకే సృష్టి మనకు ఉత్తేజాన్నిచ్చే ఎన్నో ఆనందాలనూ, పూడ్చుకోవలసిన ఎన్నో విచారాలనూ మన ముందుంచుతుంది. బుద్ధిమంతుల్లా వాటిని చక్కదిద్దుకునే పనిలో తలమునకలై జీవితాన్ని అర్థవంతంగా గడుపుతున్నామన్న భ్రమలో ముందుకు సాగిపోవడమే మనం చేయవలసిన, చేస్తున్న పనులు!

మీ
నల్లమోతు శ్రీధర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
నల్లమోతు శ్రీధర్

▼ ఇంట్రెస్టింగ్ వెబ్ సైట్లు ........................ 4
▼ ఎపి డాట్స్ ప్లీజ్ ........................ 5
▼ రిజిస్ట్రీ టిప్స్ ........................ 7
▼ పిసి హార్డ్‌వేర్ ........................ 10
▼ కొత్త ఉత్పత్తులు ........................ 12
▼ స్మాల్ థింగ్స్ ........................ 14
▼ పిసి ట్రబుల్‌షూటింగ్ ........................ 16
▼ అడోబ్ ఫొటోషాప్ ........................ 19
▼ టెక్ టర్మ్స్ (ప్రత్యేక వ్యాసం) ........................ 21
▼ మైక్రోసాఫ్ట్ విండోస్ ........................ 42
▼ సెల్ కాలమ్ ........................ 45
▼ యూజ్‌ఫుల్ సాఫ్ట్‌వేర్లు ........................ 47

కంప్యూటర్ ఎరా తెలుగు మాసపత్రిక ప్రతి నెలా రిలీజ్ అయ్యే తేదీలు ఫోన్/మెయిల్ ద్వారా పొందాలంటే మీ వివరాలు http://computerera.co.in వెబ్‌సైట్‌లో ఎంటర్ చేయండి. ఒకవేళ మీ మెయిల్, ఫోన్ మారితే అప్‌డేట్ చేయండి.

కాపీరైట్ నోటీస్: "కంప్యూటర్ ఎరా" తెలుగు పత్రికా, ఈ పత్రికలో ప్రచురించబడే సమాచారంపై కాపీరైట్ హక్కులను 'బండ్ల పబ్లికేషన్స్' సంస్థ కలిగి ఉంది. ప్రింటెడ్, డిజిటల్ రూపాల్లో వీటిని పునర్ముద్రించినట్లయితే చట్టప్రకారం తీసుకోబడే చర్యలకు బాధ్యులవుతారు.

సంవత్సర చందా రూ.240/-
విడిప్రతి - రూ.20/-

నూతన చందాదారులకు 99 రూపాయల విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్ బుక్ ఉచితంగా పంపబడుతుంది

చందా పంపవలసిన చిరునామా...
BANDLA PUBLICATIONS
2-2-1130/24/1/D/1, 305, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

BANDLA PUBLICATIONS పేరిట DD/MO పంపండి

పాత సంచికలు, చందా కట్టడానికి, కాపీ మిస్ అయినప్పుడు సంప్రదించవలసిన చిరునామా:
2-2-1130/24/1/D/1, 305,
ఇండియన్ బ్యాంక్ ప్రక్కన శివమ్ రోడ్,
న్యూనల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్: 27673494, 9963293399

సిడిల వివరాల కోసం:
ఫోన్: 9000239948

Cover Design
M.Y. Swamy

# ఎడిటింగ్ రంగంలో 'సంచలనం'

**3D ఎఫెక్ట్స్, New 3D Back Grounds, 120 Projects తో**
**3CCD క్వాలిటీలో HD మరియు SD CAPTURES మరియు**
**ఎడిటింగ్‌తో మీకు అందుబాటు ధరలో CANOPUS ACE DVIO**

***22 Inches Monitor Free***
***LAST DATE: 15th August 2010***

## ఎడిట్ పాయింట్ వారి కొత్త ప్రొడక్ట్స్

1. ***New HollyWood Fx, XPLODE FX***
2. ***New Song Projects (Premiere, AVID)***
3. ***ANIMATIONS***
4. ***NATURALS***
5. ***P.S.D.S***

*Edit Point HELP LINE*
*9246598649, 9949698649,*
*040-66498649*

**WEDDING ON LINE సరికొత్త LIVE MIXING CARD**
**అతి త్వరలో... DEMO IN VIZAG 6,7,8 తేదీలలో (ఆగస్టు)**

**Digital ALBUM తొందరగా చేసుకోవడానికి**
**CS2, CS3 మరియు CS5 లో సాఫ్ట్ ఫోకస్,**
**కలర్ కరెక్షన్ లాంటి అద్భుతమయిన ఫిల్టర్స్‌తో**
**ULTRA ALBUM STUDIO DELUX**
**మీకు అందుబాటు ధరలలో....**

**విశాఖటపట్నంలో**
**జరుగు TEAM 3**
**DIGITAL EXPO 6, 7, 8**
**AUGUST 2010 లో**
**మా DEMOS చూడండి.**

Edit Point
COMPLETE EDITING SOLUTION

# Edit Point

**Shop No.9, 1st Floor, beside Murali Electronics, Srinath Commercial Complex, Near Chandana Bros., Patny Centre, Secunderabad. Pin:500 003**

***NO BRANCHES& RESELLER IN INDIA***

VISIT OUR WEBSITE FOR UPDATES
**www.editpoint.in**

# INTERSTING WEBSITES

## అన్ని సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలోనూ అప్‌డేట్లు

ఫేస్‌బుక్, ట్విట్టర్, లింక్డిన్ వంటి వివిధ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలో మీకు పలువురు స్నేహితులు ఉన్నప్పుడు మీరు వారితో పంచుకోదలుచుకున్న విషయాలను ప్రతీసారీ ఆ సర్వీసులన్నింటిలోకీ లాగిన్ అయి విడివిడిగా పోస్ట్ చేయవలసిన అవసరం లేకుండా **http://ping.fm/** అనే సైట్‌లో రిజిస్టర్ చేసుకుని ఆ సైట్ సహాయం తీసుకోవచ్చు. ఈ సైట్‌లో Add More Networks అనే ఆప్షన్ ద్వారా మనకు ఏయే సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలో అకౌంట్లు ఉన్నాయో వాటన్నింటినీ జతచేసుకుంటే ఇకపై క్రింది చిత్రంలో విధంగా




ping.fm సైట్‌లో మనం స్నేహితులకు తెలియజెప్పదలుచుకున్నది టైప్‌చేసి Ping it అనే బటన్‌ని క్లిక్ చేస్తే మనం add చేసుకున్న అన్ని సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలోనూ మన స్టేటస్ దానంతట అదే అప్‌డేట్ చేయబడుతుంది.

## మిత్రుల ఫోన్ నెంబర్లు మారిపోయాయా?

చాలారోజుల గ్యాప్ తర్వాత ఎవరికైనా ఫ్రెండ్‌కి కాల్ చేస్తే నెంబర్ వర్కింగ్‌లో లేదని మెసేజ్ వస్తే ఎలా ఉంటుంది? వారి కొత్త నెంబర్‌ని పట్టుకోలేక నానా తంటాలు పడుతుంటాం. ఇటువంటి ఇబ్బందులను అధిగమించడానికే







**http://phonenomber.com/** అనే వెబ్‌సైట్ ప్రారంభించబడింది. ఎప్పుడైనా మనం కొత్త ఫోన్ నెంబర్‌ని తీసుకున్నప్పుడు ఈ సైట్‌లోకి వెళ్లి రిజిస్టర్ అనే ఆప్షన్ ద్వారా మన పాత నెంబర్‌ని, కొత్త నెంబర్‌ని పేర్కొంటే ముమ్ముందు ఎవరైనా మన పాత నెంబర్ ఆధారంగా కొత్త నెంబర్ తెలుసుకోవాలనుకుంటే ఈ సైట్ వెదికిపెడుతుంది. సాంబశివరావు అనే ఔత్సాహికునిచే ప్రారంభించబడిన ఈ సైట్ ఓ వినూత్నమైన ఆలోచన అనడంలో సందేహం లేదు.

## అపరిమితంగా ఫొటోలూ, వీడియోల అప్‌లోడింగ్‌కి..

ఇంటర్నెట్ ద్వారా మిత్రులతో ఫొటోలూ, వీడియోలు షేర్ చేసుకోవడానికి లభిస్తున్న పలు వెబ్‌సైట్ల గురించి గతంలో మన 'కంప్యూటర్ ఎరా'లో చర్చించుకున్నాం. తాజాగా **http://www.photorem.com/** అనే వెబ్‌సైట్‌ని తీసుకుంటే ఇందులో ఒక ఉచిత అకౌంట్‌ని క్రియేట్ చేసుకుని jpg, gif, mov, flv, mp4, mp3, pdf, doc, xls అనే పలు రకాల ఎక్స్‌టెన్షన్‌లకు చెందిన ఫైళ్లని




మన అకౌంట్‌లోకి అప్‌లోడ్ చేసుకోవచ్చు. Webcam Snapshot అనే ఆప్షన్ ద్వారా మన పిసికి వెబ్‌కామ్ కనెక్ట్ చేయబడి ఉంటే దాన్నుండీ నేరుగా ఫొటోని కేప్చర్ చేసుకుని మన అకౌంట్‌లో స్టోర్ చేసుకోవచ్చు. అపరిమితమైన స్టోరేజ్ లభిస్తుంది, మన ఫైళ్లని మిత్రులతో షేర్ చేసుకోవచ్చు.

## వీడియో రికార్డ్ చేసి నేరుగా మెయిల్‌కే పంపొచ్చు

మీ మిత్రులతో మీరు webcam ద్వారా ఇప్పటికిప్పుడు ఏదైనా వీడియోని రికార్డ్ చేసుకుని మెయిల్ ద్వారా షేర్ చేసుకోవాలంటే **http://mailvu.com/** అనే వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. దీని ద్వారా మీరు webcam ముందు కూర్చుని గరిష్ఠంగా 5 నిముషాల నిడివి గల వీడియోని రికార్డ్ చేసి దాని లింకుని మీ మిత్రులకు పంపొచ్చు.

mailVU
mail you can view

## ఎయిర్‌టెల్‌లో ఫేస్‌బుక్ ఉచిత బ్రౌజింగ్

ఎయిర్‌టెల్ ఫోన్ కనెక్షన్‌ని కలిగి ఉండీ, www.facebook.com సైట్‌లో లభించే మొబైల్ వెర్షన్ సాఫ్ట్‌వేర్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని వాడేవారు.. 54323 అనే నెంబర్‌కి, **FACEBOOK** అని మెసేజ్‌ని పంపించడం ద్వారా ఆగస్ట్ 31, 2010 వరకూ ఎంతసేపు Facebook సర్వీస్‌ని gprs ద్వారా వాడినా డేటా ఛార్జీలు పడకుండా ఉచిత ఆఫర్‌ని పొందవచ్చు.

Airtel + facebook

## లినక్స్ కోసమూ పోర్టబుల్ అప్లికేషన్లు లభిస్తున్నాయి..

ప్రత్యేకంగా ఇన్‌స్టాల్ చేయవలసిన పనిలేకుండానే నేరుగా పెన్‌డ్రైవ్ నుండి రన్ అవగలిగే పోర్టబుల్ విండోస్ అప్లికేషన్ల గురించి మన 'కంప్యూటర్ ఎరా'లో చెప్పుకున్నాం. అలాగే www.portablelinuxapps.org అనే లింక్‌లో మీడియా ప్లేయర్లు, ఇన్‌స్టెంట్ మెసెంజర్లు, బ్రౌజర్లు వంటి పలు లినక్స్ పోర్టబుల్ సాఫ్ట్‌వేర్లు లభిస్తున్నాయి, ప్రయత్నించండి.

**DDR3 SDRAM కోవకు చెందిన మెమరీ మాడ్యూళ్లు ఒక్కొకటి 4GB కెపాసిటీ కలిగినవి ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్నాయి.**

# Q & A

మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్

**ANY DOUBTS PLEASE**

303, Sai Pavan Nivas, Dayarguda, Kukatpalli, Hyd.

సమయాభావం వల్ల ఫోన్/మెయిల్ ద్వారా

డౌట్స్ చెప్పట్లేదు, సహకరించండి.

## Public, Private IP అడ్రస్‌లంటే ఏమిటి?

**ప**బ్లిక్, ప్రైవేట్ IP అడ్రస్‌లని రెండు పదాలను తరచూ వింటుంటాను. రెండింటికీ మధ్య తేడా ఏమిటో అర్థం కావట్లేదు. చెప్పగలరా?

- కార్తీక్‌ప్రసాద్, నిజామాబాద్

- మనం BSNL, Reliance, Airtel, BeamCableల వంటి ISPల ద్వారా బయటి ప్రపంచానికి కనెక్ట్ అయినప్పుడు ఆయా ISPలు మన కంప్యూటర్‌కి కేటాయించే IP అడ్రస్‌ని పబ్లిక్ IP అంటారు. ఇలా ఒకసారి నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు ఒకరికి కేటాయించబడిన పబ్లిక్ IP ప్రపంచంలోని వేరే ఏ సిస్టమ్‌కీ




అదే సమయంలో వాడుకలో ఉండదు. ఉదా.కు.. పై చిత్రంలో 117.195.174.210అనే Public IP అడ్రస్‌ని ప్రస్తుతం మా కంప్యూటర్ ఒక్కదానికే కేటాయించబడి ఉంటుంది. Public IPల్లో డైనమిక్, స్టాటిక్ IPలని మరో రెండు రకాలుంటాయి. సహజంగా మనకు అన్ని ఇంటర్నెట్ సేవలు అందించే సంస్థలూ డైనమిక్ IPని కేటాయిస్తుంటాయి. అంటే మనం నెట్ నుండి డిస్‌కనెక్ట్ అయి మరోసారి రీకనెక్ట్ అయిన సమయంలో పాత IP స్థానంలో కొత్త IP అడ్రస్ లభిస్తుంటుంది. ఒకవేళ మనకు ఎల్లప్పుడూ ఒకటే పబ్లిక్ IP అడ్రస్ కావాలంటే Static IP కోసం రిక్వెస్ట్ పెట్టి పొందవచ్చు. ఇక Private IP విషయానికి వస్తే.. LANద్వారా ఒకటి కన్నా ఎక్కువ కంప్యూటర్లని ఒకదానికొకటి కనెక్ట్ చేసుకోవడం కోసం వాడబడే IP అడ్రస్‌లను ప్రైవేట్ IPలుగా పిలుస్తారు. సహజంగా.. 10.0.0.0నుండి 10.255.255.255 వరకూ ఉండే IP అడ్రస్‌లూ, 172.16.0.0 నుండి 172.31.255.255 వరకూ, 192.168.0.0 నుండి 192.168.255.255 వరకూ ఇలా ఇంటర్నల్ నెట్‌వర్క్‌ల కోసం ప్రైవేట్ IPలుగా వాడుకోవచ్చు.

## 32-bit, 64-bit OS టైప్‌ని తెలుసుకోవాలి..

**మా** కంప్యూటర్లో ప్రస్తుతం ఇన్‌స్టాల్ చేయబడి ఉన్నది 32-bit ఆపరేటింగ్ సిస్టమా లేక 64-bit ఆపరేటింగ్ సిస్టమా అన్నది తెలుసుకోవడానికి మార్గమేదైనా ఉంటే తెలుపగలరు!

- రాజేష్‌కుమార్, తిరుపతి




- మీరు ఏ వెర్షన్ విండోస్‌ని వాడుతున్నా కీబోర్డ్‌పై ఉండే Win+Pause కీలను ప్రెస్ చేయండి. వెంటనే




స్క్రీన్‌పై ప్రత్యక్షమయ్యే బాక్స్‌ని నిశితంగా పరిశీలిస్తే మీదగ్గర ఉన్నది 32-bit, 64-bitలలో ఏది అన్నది అర్థమవుతుంది. Win XPలో మీరు వాడుతున్నది 32-bit వెర్షన్ అయితే పైన మొదటి చిత్రంలోని విధంగా కేవలం ఆపరేటింగ్ సిస్టమ్ పేరు మాత్రమే Microsoft Windows XP Professional అని కన్పిస్తుంది. అదే 64-bit వెర్షన్ అయితే, ఆ పదం పేర్కొనబడి ఉంటుంది. అదే Win 7, Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లలో 2వ చిత్రంలోని విధంగా System type ప్రత్యేకంగా చూపించబడుతూ ఉంటుంది.

## రోజుకి 500 మొబైల్ రీఛార్జ్‌ని నమ్మవచ్చా?

**నే**ను ఆర్కుట్ ఎక్కువ వాడుతుంటాను. ఇటీవల మా ఫ్రెండ్స్ అప్‌డేట్ల ద్వారానూ, నేను జాయిన్ అయిన కొన్ని కమ్యూనిటీల్లోనూ **FREE MOBILE RECHAGE RS 500** అంటూ ఓ లింక్ కన్పిస్తోంది. మా ఫ్రెండ్స్ అందరి నుండి ఆ అప్‌డేట్ వస్తుండడం వల్ల అది నిజమే అని ప్రయత్నిద్దామనుకుంటున్నాను. ఒక్కసారి మీ అభిప్రాయం తెలుసుకోవడానికి ఈ లెటర్ రాస్తున్నాను. ఈ మెసేజ్‌ని నమ్మవచ్చా?

- వినాయకరావు, కోరుట్ల

- ఇటీవల ఆర్కుట్‌లో వేగంగా విస్తరిస్తున్న ఫిషింగ్ అటాక్ ఇది. అందులోని లింక్‌ని క్లిక్ చేసిన వెంటనే గూగిల్ వారు అందిస్తున్న ఉచిత కానుక అంటూ

## ఎక్స్‌టర్నల్ డివిడి డ్రైవ్‌ని అమర్చుకోవచ్చు

ఒకవేళ మీ కంప్యూటర్లో SATA, IDE పోర్ట్‌లు పరిమితంగా ఉండి కాబినెట్ లోపల ఇంటర్నల్‌గా డివిడి రైటర్‌ని అమర్చుకోవడానికి వీలుపడకపోతుంటే రూ. 2,200 వరకూ ధర పలికే USB పోర్ట్‌కి కనెక్ట్ చేసుకోగలిగే డివిడి రైటర్‌ని కొని మన పిసిలోని ఏ USB పోర్ట్‌కైనా కనెక్ట్ చేసుకోవచ్చు. అవసరం తీరిపోగానే దాన్ని పోర్ట్ నుండి తొలగించి ప్రక్కన పెట్టుకోవచ్చు. ముఖ్యంగా రూ. 15,000 నుండి 25,000 మధ్య దొరికే వివిధ రకాల నెట్‌బుక్‌లకు ఇది బాగా పనికొస్తుంది. నెట్‌బుక్‌లలో ల్యాప్‌టాప్‌ల మాదిరిగా డివిడి రైటర్ ఉండదు. అలాంటప్పుడు ఏదైనా ముఖ్యమైన డేటాని నెట్‌బుక్‌లో నుండి సిడి/డివిడిలోకి రైట్ చేసుకోవాలంటే ఇలాంటి ఎక్స్‌టర్నల్ USB రైటర్లు బాగా పనికొస్తాయి.

## ప్రొఫైల్ ఫ్రేమ్‌ని మార్చడానికి చిన్న టూల్

**విం**డోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌ని వాడుతున్న వారు Start బటన్‌పై క్లిక్ చేస్తే యూజర్ పేరుపైన యూజర్ ప్రొఫైల్ ఇమేజ్ ఒక ఫ్రేమ్‌లో కన్పిస్తుంటుంది కదా! ఆ ఫ్రేమ్‌ని మీకు కావలసిన షేప్‌లో మార్చడానికి http://computerera.co.in/magazine/w7profile.exe అనే లింకులో లభించే ప్రోగ్రామ్ పనికొస్తుంది. మీదగ్గర సిద్ధంగా BMP ఫార్మేట్‌లో ఉండే ఏదైనా ఇమేజ్‌ని ఫ్రేమ్‌గా సెట్ చేసుకోవచ్చు.

లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్ కలిగిన కంప్యూటర్లపై దాడిచేసిన మొట్టమొదటి వైరస్‌గా Slapper వార్మ్‌ని పేర్కొనవచ్చు.

మనల్ని మభ్యపెట్టే విధంగా మెసేజ్ కన్పించి. అచ్చం ఆర్కుట్ హోమ్ పేజీలా ఉండే పేజీ ఓపెన్ అవు తుంది. చాలామంది అది నిజమైన ఆర్కుట్ లాగిన్ పేజీనే అని నమ్మేసి తమ యూజర్‌నేమ్,




పాస్‌వర్డ్‌లను అందులో ఎంటర్ చేస్తుంటారు. దాంతో మీ Orkut/Gmail యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ హ్యాకర్‌కి చేరిపోతుంది. కాబట్టి ఇలాంటి ఉచిత ఆఫర్లని అస్సలు నమ్మకండి. ఒకవేళ ఎవరైనా పొరబాటున తమ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేసి ఉంటే వెంటనే Gmailలో Account Settingsలోకి వెళ్లి పాత పాస్‌వర్డ్ స్థానంలో కొత్త పాస్‌వర్డ్‌ని సెట్ చేసుకోండి. ఆలస్యం చేస్తే పూర్తి నష్టం జరుగుతుంది.

## ప్రాక్సీలు వాడి దాక్కుండే వారిని బ్యాంకులు అడ్డుకోవా?

కొంతమంది హ్యాకర్లు మన క్రెడిట్, డెబిట్‌కార్డ్ వివరాలూ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలూ తస్కరించి తమ IP అడ్రస్ తెలియకుండా proxy servers సాయంతో ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా కొనుగోళ్లు జరుపుతుంటారని 'కంప్యూటర్ ఎరా'లోనే గతంలో చదివాను. వీటిని బ్యాంకులు అడ్డుకోవా?

- జె. వీరబాలకృష్ణ, వనపర్తి




- ఇటీవలి కాలంలో చాలావరకూ ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలను అందించే బ్యాంకుల వంటి సంస్థలు proxy serverల ద్వారా బ్రౌజ్ చేసేవారిని గుర్తించి వారిని బ్లాక్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాయి. Hide IP వంటి టూల్స్ సాయంతోనూ, ఎప్పటికప్పుడు మారుతుంటే proxy servers సాయంతోనూ దొంగలు గోప్యంగా లావాదేవీలు నిర్వహించడానికి ప్రయత్నిస్తుంటారు. వీరి ద్వారా నిజమైన కస్టమర్లకు ఏర్పడుతున్న ప్రమాదాలను గుర్తించి బ్యాంకులు MaxMind, FraudLabs వంటి ప్రాక్సీ డిటెక్షన్ సర్వీసుల సాయంతో ఆ ipలను బ్లాక్ చేస్తున్నాయి. బ్యాంక్ వెబ్‌సైట్‌ని విజిట్ చేసే ప్రతీ కస్టమర్ యొక్క IP అడ్రస్ ఈ సర్వీసులకు వెరిఫికేషన్‌కి పంపించబడుతుంది. ఎప్పటికప్పుడు ఈ ప్రాక్సీ డిటెక్షన్ సర్వీసుల వద్ద అప్‌డేట్ అవుతుంటే ప్రాక్సీ IP అడ్రస్‌లలో ఇలా బ్యాంకుల నుండి పంపించబడిన ip ఉంటే ఇక ఆ బ్యాంక్ సైట్‌ని యాక్సెస్ చెయ్యడానికి ఆ హ్యాకర్‌కి వీలుపడదన్నమాట.

## ఇటీవల ఓపెన్ చేసిన ఫైళ్లన్నింటి వివరాలూ టైమ్‌స్టాంప్‌తో కావాలి..

విండోస్‌లో Recent Documentsని చూసే అవకాశం ఉన్నా ఏ ఫైల్‌ని తేదీన, ఏ సమయంలో ఓపెన్ చేయబడిందీ అన్న వివరాలు తెలియట్లేదు. దీనికేదైనా మార్గముందా?

- పార్థసారధి, గుంటూరు

- http://recentfiles.robustit.com/RecentFiles32_1.0Beta.msi అనే వెబ్‌సైట్‌లోని Recent Files అనే ఉచిత టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోండి. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత డెస్క్‌టాప్‌పై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసినప్పుడు క్రింది చిత్రంలోని విధంగా Recent Files అనే మెనూలో మన కంప్యూటర్లోని అన్ని ఫోల్డర్లలోనూ ఓపెన్ చేసిన ఫైళ్ల వివరాలు టైమ్‌స్టాంప్‌తో కన్పిస్తాయి..




## Notepadపై రిబ్బన్ స్వరూపాన్ని పొందడం

ఆఫీస్ 2010 వెర్షన్‌ని వాడిన వారికి అందులో ribbon ఇంటర్‌ఫేస్ ఎంత ఆకర్షణీయంగా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది. మనం తరచూ వాడే notepad ప్రోగ్రామ్‌కి ప్రత్యామ్నాయంగా ఓ చిన్న ప్రోగ్రామ్‌ని వాడడం ద్వారా ఇదే మాదిరి సౌలభ్యాన్ని పొందవచ్చు. http://tinyurl.com/33ljdey అనే లింకులో లభించే FluentNotepad అనే జిప్ ఫైల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని అందులో ఉండే FluentNotepad Beta 3 అనే ఫోల్డర్‌ని డెస్క్‌టాప్‌పైకి వెలికి తీయండి. ఇప్పుడు ఆ ఫోల్డర్




లో ఉండే FluentNotepad.exe అనే ఫైల్‌ని డబుల్‌క్లిక్ చేస్తే మనం కోరుకున్న విధంగా రిబ్బన్‌బార్‌తో కూడిన notepad పై చిత్రంలోని విధంగా ఓపెన్ అవుతుంది. Win 7, Vista యూజర్లు తమ కంప్యూటర్లో ఉన్న డీఫాల్ట్ notepad ప్రోగ్రామ్‌కి ప్రత్యామ్నాయంగా దీన్ని వాడదలుచుకుంటే.. C:\Windows\System32 అనే ఫోల్డర్‌లో ఉండే notepad.exe అనే ఫైల్‌కి రైట్‌క్లిక్ చేసి ప్రాపర్టీల తమకి తాము పూర్తి పర్మిషన్లు కేటాయించుకుని ఆ ఫైల్‌ని notepadold.exeగా మార్చుకుని ఆ ఫైల్ స్థానంలో ఈ FluentNotepad.exe ఫైల్‌ని notepad.exeగా రీనేమ్ చేసుకోవాలి. దాంతోపాటే Fluent.dll ఫైల్‌ని అదే ఫోల్డర్‌లోకి కాపీ చేస్తే సరి!

## డెస్క్‌టాప్‌పై కన్పించని గ్రిడ్‌లను రూపొందించడం

మన desktopపై కన్పించని విధంగా gridlinesని పొందుపరచడం ద్వారా మనం రన్ చేసే అప్లికేషన్లు, ఇతర విండోలను ఆయా గ్రిడ్‌లకు అతుక్కుపోయేలా అమర్చుకోవడానికి వీలుకల్పించే ఓ ప్రోగ్రామ్ లభిస్తోంది. http://sector-seven.net/software/gridy అనే వెబ్‌సైట్‌లో Gridy పేరుతో లభిస్తున్న ఈ ప్రోగ్రామ్‌ని ఎనేబుల్ చేసిన తర్వాత డెస్క్‌టాప్‌పై ఏదైనా ప్రోగ్రామ్ విండోని గానీ, ఇతర మెసేజ్‌బాక్స్‌ని గానీ కావలసిన ప్రదేశం వద్దకు డ్రాగ్ చేసినా, రీసైజ్ చేసినా అక్కడకు దగ్గరలో ఉన్న gridకి అది ఆటోమేటిక్‌గా snap అయిపోతుంది. మనకు అనుకూలంగా ఉండేలా విండోల పొజిషన్‌ని దీంతో అమర్చుకోవచ్చు.

# డిజిటల్ ఆల్బమ్స్‌లో అద్భుత సృష్టి

# ALFA DIGITAL ALBUMS

తక్కువ బరువుతో డిజిటల్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఫ్లాట్ ఆల్బమ్ మేకింగ్, డిజైనింగ్, ప్రింటింగ్ అందుబాటు ధరలలో అతి తొందరగా అందించడానికి మీ ముందుకు వచ్చింది.

విశాఖపట్నం ఎగ్జిబిషన్‌లో
ఆగస్టు 6,7,8 తేదిలలో ఆల్బమ్స్ డెమో

మీ

Ramu

## Alfa Digitals

**మా ప్రత్యేకతలు**

- ***2 Side Printing***
- ***Light Wight Printing***
- ***Book Type & Flat Binding***
- ***Photo Paper Album Creation & Printing Making***
- ***Photo Graphy***
- ***Video Graphy***
- ***Video Editing***
- ***Total Digital Album Solution for All Functions***

Ramu
Alfa
lbums
98491 61991
www.alfadigitals.com

**HOUSE NO: 1-8-522/7**
**SISS BUILDING**
*Above Jagruthi Institute of Technology*
CHIKADAPALLI,
HYDERABAD - 500020.
**Ph: 9640525051**

# REGISTRY TIPS

## Win 7లో బ్యాటరీ ఐకాన్ మిస్ అయితే..

ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్న అధికశాతం ల్యాప్‌టాప్‌లు, నెట్‌బుక్‌లలో Windows 7 ఆపరేటింగ్ సిస్టమ్ పొందుపరచబడి ఉంటోంది. వీటిలో ఒక్కోసారి సిస్టమ్ ట్రేలో ఇంకెంత బ్యాటరీ మిగిలి ఉందో తెలియజేసే బ్యాటరీ ఐకాన్




మాయమవుతూ ఉంటుంది. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా ఆ ఐకాన్ తిరిగి రాదు. అలాంటప్పుడు ఈ చిట్కా ఫాలో అవండి. Search బటన్ క్లిక్‌చేసి Search programs and files అనే ఖాళీబాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Classes\Local Settings\Software\Microsoft\Windows\CurrentVersion\TrayNotify అనే విభాగంలో ఎడమచేతి వైపు.. **IconStreams** మరియు **Past IconStream** అనే రెండు ఎంట్రీలను డిలీట్ చేయండి. ఇప్పుడు కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తే మాయమైన బ్యాటరీ ఐకాన్ తిరిగి వచ్చేస్తుంది.

## Gadgets ఆప్షన్‌ని తొలగించదలుచుకుంటే

విండోస్ 7లో డెస్క్‌టాప్‌పై రైట్‌క్లిక్ చేసినప్పుడు Gadgets అనే ఆప్షన్ ఒకటి కన్పిస్తుంది. అవసరం లేని అంశాలను తొలగించి రైట్‌క్లిక్ మెనూని శుభ్రంగా పెట్టుకోవాలనుకునేవారు రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి.. HKEY_CLASSES_ROOT\DesktopBackground\Shell\Gadgets అనే విభాగంలోకి వెళ్లి command అనే సబ్‌ఫోల్డర్‌ని డిలీట్ చేస్తే సరిపోతుంది. అయితే ఇది ప్రొటెక్టెడ్ ఫోల్డర్ కావడం వల్ల కొద్దిగా తతంగం ఉంటుంది. command అనే ఫోల్డర్‌పై రైట్‌క్లిక్ చేసి Permissions అనే ఆప్షన్‌ని ఎంచుకుని ఆ వెంటనే




వచ్చే బాక్స్‌లో Advanced అనే బటన్‌ని క్లిక్ చేసి Advanced Security Settings అని వచ్చే బాక్స్‌లో Owner అనే విభాగంలో మీ యూజర్‌నేమ్‌ని ఓనర్‌గా సెట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఆ command ఫోల్డర్‌ని తొలగించొచ్చు.

## క్రాష్ అయిన సమయంలో రీస్టార్ట్ అవకుండా

RAMలో సమస్య ఉన్నా లేక ఆపరేటింగ్ సిస్టమ్, డివైజ్ డ్రైవర్లు క్రాష్ అయినా ఉన్న ఫళాన బ్లూస్క్రీన్ వచ్చి కంప్యూటర్ రీస్టార్ట్ అయిపోవడం మనకు తెలిసిందే! ఆపరేటింగ్ సిస్టమ్‌లోని ఫైళ్లకు మరింత నష్టం వాటిల్లకుండా ఇలా బ్లూస్క్రీన్ వచ్చినప్పుడు రీస్టార్ట్ చెయ్యబడేలా ఏర్పాటు చేయబడి ఉంటుంది. అయితే ఒకవేళ బ్లూస్క్రీన్ సమయంలోనూ రీస్టార్ట్ అవకుండా కేవలం ఆ స్క్రీన్ అలాగే కన్పిస్తూ ఉండాలంటే రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Control\CrashControl అనే విభాగంలో AutoReboot అనే ఆప్షన్‌కి 1 బదులు 0 అనే విలువను ఇవ్వండి.




## టీవీ ఛానెళ్లలో వాడే వీడియో సాఫ్ట్‌వేర్



మనం వివిధ తెలుగు, ఇంగ్లీషు టెలివిజన్ ఛానెళ్లలో గ్రాఫిక్స్‌ని చూస్తూ అవి ఎందులో తయారు చేస్తారా అశ్చర్యపోతుంటాం. పలు వీడియో క్లిప్‌లు మిక్స్ చేస్తూ Final Cut Pro (FCP) అనే Mac ప్రోగ్రామ్‌లో ఇవిచేస్తారు.

## Google Imagesలో సరికొత్త మార్పులు వచ్చేశాయి..

images.google.com అనే వెబ్‌సైట్‌లో మనకు కావలసిన ఫొటోల కోసం వెదుకుతూ ఉంటాం కదా! ఈ సైట్‌లో గతంలో ప్రతీ ఇమేజ్ థంబ్‌నెయిల్ క్రిందా ఆ ఇమేజ్ పొందుపరచబడిన సైట్ వివరాలు అక్కడికక్కడే కన్పించేవి. ఇప్పుడు ఫొటోలు వెదికినప్పుడు ఫలితాలు కేవలం థంబ్‌నెయిల్స్‌గానే కన్పిస్తూ వాటిపై మౌస్ పెడితే ఇతర వివరాలు వస్తున్నాయి.

**Printer Spooler అనే ఫోల్డర్ కరప్ట్ అయితే మనం ప్రింట్ చేసే డాక్యుమెంట్లు జంక్ క్యారెక్టర్లతో ప్రింట్ అవుతుంటాయి.**

## WinRARలో ఇటీవలి ఫైళ్ల వివరాలు తొలగించడం

మీరు కంప్రెస్డ్ ఫైళ్లు ఓపెన్ చెయ్యడానికి WinRAR ప్రోగ్రామ్‌ని వాడుతుంటే దాని File మెనూలో ఇంతకుముందు మనం ఓపెన్ చేసిన పలు కంప్రెస్డ్ ఫైళ్ల వివరాలు చూపించబడుతూ ఉంటాయి. ఆ వివరాలను తొలగించదలుచుకుంటే రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లో HKEY_CURRENT_USER\Software\WinRAR\ArcHistory అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు 1, 2, 3, 4 వంటి పేర్లతో కన్పించే ప్రతి ఎంట్రీని సెలెక్ట్ చేసుకుని డిలీట్ చేయవలసి ఉంటుంది.




## Real Player ఇన్‌స్టాల్ అయిన తేదీని తెలుసుకోవడం

RM, RA వంటి ఫార్మేట్లకు చెందిన ఫైళ్లని ప్లే చేసుకోవడానికి Real Player ప్రోగ్రామ్ మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకుంటూ ఉంటాం కదా! అయితే వాస్తవానికి ఏ ప్రోగ్రామ్‌ని ఏ తేదీన ఇన్‌స్టాల్ చేశామన్నది పెద్దగా అవసరం లేదు కాబట్టి గుర్తు పెట్టుకోం. ఒకవేళ ఏ కారణం చేతైనా రియల్ ప్లేయర్‌ని ఏ తేదీన ఇన్‌స్టాల్ చేశామన్నది తెలుసుకోవలసి వస్తే రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లో HKEY_CURRENT_USER\Software\RealNetworks\RealPlayer\12.0\Preferences\InstallDate అనే విభాగంలోకి వెళితే పై చిత్రంలోని విధంగా (040610 అంటే ఏప్రిల్, 6, 2010) రియల్ ప్లేయర్‌ని ఇన్‌స్టాల్ చేసిన తేదీ చూపించబడుతుంది.




## Yahoo Messenger ఆటో లాగిన్ అవకుండా

ఛాటింగ్ కోసం యాహూ మెసెంజర్ వాడేవారు లాగిన్ అయ్యే సమయంలో Sign in automatically అనే ఆప్షన్‌ని డిసేబుల్ చేసినప్పుడు ఎలాంటి ఫలితం కలుగుతుందో అదే ఫలితం రిజిస్ట్రీలో HKEY_CURRENT_USER\Software\Yahoo\Pager అనే విభాగంలో AutoLogin అనే ఆప్షన్‌ని 0గా సెట్ చేయడం ద్వారా పొందవచ్చు. అంటే మనం లాగిన్ సమయంలో టిక్ తీసేసినా పరోక్షంగా రిజిస్ట్రీలో మార్పు చేయబడుతుందన్నమాట. ◆




## Firefox 4 Beta 2 వాడి చూశారా?

ఇప్పటివరకూ Google Chrome, Safari వెబ్ బ్రౌజర్ల స్వరూపానికి మంత్రముగ్ధులు అయినవారు ఒక్కసారి ఫైర్‌ఫాక్స్ తాజాగా విడుదల చేసిన Firefox 4 Beta 2 వెర్షన్‌ని ప్రయత్నించి చూడండి. ఇప్పటివరకూ ఏ ఇతర బ్రౌజర్ కన్పించనంత ఆకర్షణీయంగా ఇది కన్పిస్తుంది. అంతేకాదు వేగంగానూ పనిచేస్తుంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే 2003వ సంవత్సరం నుండి మన 'కంప్యూటర్ ఎరా' మేగజైన్ చదువుతున్న **ధనరాజ్** అనే మిత్రుడు ఈ వెర్షన్ 4 రూపకల్పనలో కీలకభూమిక పోషించారు. వెబ్‌సైట్లని బ్రౌజ్ చేసేటప్పుడు చాలా రెస్పాన్సివ్‌గా ఉంటుంది ఈ బ్రౌజర్. అలాగే స్క్రిప్ట్ ఇంజిన్‌లో చేయబడిన మార్పుల వల్ల జావాస్క్రిప్ట్ వేగంగా రెండర్ చేయబడి వెబ్‌పేజీలు వేగంగా లోడ్ అవుతాయి. App Tab అనే సరికొత్త సదుపాయం ఒకటి తాజాగా పొందుపరచబడింది. ఇంకా ఫైనల్ వెర్షన్ విడుదల కావలసి ఉంది కాబట్టి ప్రస్తుతం మీరు ఏవైనా థర్డ్‌పార్టీ ఎక్స్‌టెన్షన్లు వాడుతుంటే వాటిలో కొన్ని ఈ Beta వెర్షన్‌లో పనిచేయవచ్చు కొన్ని పనిచేయకపోవచ్చు. www.mozilla.com/en-US/firefox/all-beta.html అనే లింక్ నుండి దీన్ని డౌన్‌లోడ్ చేయొచ్చు.




## Blu-Ray డ్రైవ్‌లు, డిస్కుల వివరాలు

డీవిడిని మెల్లగా పక్కన పెట్టేస్తూ blu-ray వచ్చేస్తోంది. ఒక్కో బ్లూ-రే డిస్క్‌లో 25GB, 50GB వరకూ డేటాని స్టోర్ చేయవచ్చు. బ్లూ-రే డిస్కులను ప్లే చెయ్యడానికి మన వద్ద రూ. 10,000 ధర పలికే బ్లూ-రే డ్రైవ్ ఉండాలి. అలాగే బ్లూ-రే రైటర్ కావాలంటే రూ. 30 వేలు వెచ్చించక తప్పదు. ఒక్కో ఖాళీ బ్లూ-రే డిస్క్ 300-500 ఉంటుంది.




**అసలు SATA పోర్టులే లేని పాత IDE పోర్టులతో కూడిన మదర్‌బోర్డుని వాడేవారు అన్ని డ్రైవులనూ IDEవే కొనుగోలు చేయాలి.**

# PC HARDWARE

SERIAL

## మదర్‌బోర్డ్ చిప్‌సెట్‌లోనే వీడియోతో..

1990వ సంవత్సరానికి ముందు ఎక్కువగా డిస్‌ప్లే కార్డ్ ప్రత్యేకంగా మదర్ బోర్డ్‌పై సోల్డర్ చెయ్యబడి ఉండేది. 1990వ సంవత్సరం నుండి మదర్‌బోర్డ్‌లోనే ఓ చిన్న చిప్ రూపంలో onboard వీడియోని పొందుపరిచే ప్రయత్నం మొదలైంది. అప్పటినుండి ఇప్పటివరకూ అధికశాతం మనం వాడే అన్ని రకాల మదర్‌బోర్డ్‌లలో నూ వీడియో చిప్ మదర్‌బోర్డ్ పైనే పొందుపరచబడి ఉంటూ ప్రక్క చిత్రంలోని విధంగా డిస్‌ప్లే కేబుల్‌ని మోనిటర్‌కి కనెక్ట్ చేసుకోవడానికి వీలుగా display port అమర్చబడి లభిస్తోంది. ఇలా ఆన్ బోర్డ్‌పైనే వీడియో చిప్‌ని పొందుపరచబడి ఉన్న కంప్యూటర్లలో వీడియో దృశ్యాలను ప్రాసెస్ చెయ్యడానికి కావలసిన మెమరీని మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న మెయిన్ మెమరీలో కొంత భాగం shared memoryగా వాడుకోబడుతుంది. ఇలా ప్రధానమైన RAM మెమరీ మాడ్యూళ్ల నుండి వీడియో దృశ్యాల ప్రాసెసింగ్ కోసం కొంత భాగం ప్రత్యేకంగా వాడబడేటప్పుడు మెయిన్ మెమరీ తక్కువ ఉన్నట్లు మనకు చూపించబడుతుంటుంది. Control Panel>System ఆప్షన్ ద్వారా System Properties డైలాగ్‌బాక్స్‌లోకి వెళ్లినప్పుడు అందులో తమ వద్ద ఉండాల్సిన దానికన్నా తక్కువ మెమరీ చూపిస్తోందని చాలామంది వాపోతుంటారు. దీనికి కారణం







ఇదే! మనం ఇంతకుముందు చూసిన చిత్రంలో 512MB ఉండాల్సిన మెమరీ కాస్తా 504 MBగా కన్పిస్తోంది చూడండి. మిగతా 8MB షేర్డ్ మెమరీ క్రింద డిస్‌ప్లే కార్డ్ కోసం వినియోగించుకోబడుతూ ఉంటుందన్నమాట. ప్రతీ సిస్టమ్ లోనూ కేవలం 8MB మాత్రమే వినియోగించుకోబడాలన్నది లేదు, అందుబాటులో ఉన్న RAM ఎక్కువగా ఉంటే, మనం సెట్ చేసుకున్న రిజల్యూషన్, రిఫ్రెష్‌రేట్ వంటివి ఎక్కువగా ఉంటే షేర్డ్ మెమరీ మరింత ఎక్కువ వినియోగించుకోబడే అవకాశమూ ఉంది. ఇలా మెయిన్ సిస్టమ్ మెమరీ నుండి వీడియో ప్రాసెసింగ్‌కి అవసరం అయిన మెమరీని వినియోగించుకునే విధానాన్ని Unified Memory Architecture (UMA) అని కూడా పిలుస్తారు.

1996, 1997వ సంవత్సరాల్లో Silicon Integrated Systems (SiS) అనే సంస్థ SiS5510, SiS5596 అనే డెస్క్‌టాప్, లాప్‌టాప్ చిప్‌సెట్‌లతో ఆన్‌బోర్డ్ వీడియో విషయంలో బాగా పాపులర్ అయింది. 1997లోనే Cyrix సెమీకండక్టర్ అనే సంస్థ (ప్రస్తుతం ఇది VIA టెక్నాలజీల చేతిలో ఉంది) Media GX పేరుతో అటు గ్రాఫిక్స్‌ని, ఇటు చిప్‌సెట్ సదుపాయాలను పిసికి కంపాటబుల్ అయ్యే CPUలో పొందుపరిచి విడుదల చేసింది. ఆ తర్వాతి కాలంలో నేషనల్ సెమీకండక్టర్ మరియు AMD సంస్థలు రెండూ కలిసి MediaGXకి మరిన్ని మెరుగులు దిద్ది Geode GX సిరీస్‌ని విడుదల చేశాయి.



ఈ క్రమంలో ఇంటెల్ సంస్థ సెలెరాన్, పెంటియమ్ III ప్రాసెసర్ల కోసం తయారు చేసిన 810 chipset మదర్‌బోర్డ్‌లతో పాటు ఆన్‌బోర్డ్ గ్రాఫిక్స్‌ని 1999వ సంవత్సరంలో పొందుపరచడం మొదలుపెట్టింది. అప్పటి నుండి ఇంటెల్ హవా కొనసాగడం మొదలైంది. ఇంటెల్ అటు డెస్క్‌టాప్, ఇటు లాప్‌టాప్‌లలోని పలు మోడళ్లకు తగ్గట్లు ఆన్‌బోర్డ్ డిస్‌ప్లే చిప్‌లను రూపొందించి తాను తయారు చేసే మదర్‌బోర్డ్‌లలో పొందుపరచడం మొదలెట్టింది. అయితే గ్రాఫిక్స్ పేరు వింటే ఎక్కువమందికి NVidia, ATI కంపెనీలే గుర్తుకు వస్తాయి. అయితే ఈ రెండు కంపెనీలూ హై ఎండ్ డిస్క్రీట్ గ్రాఫిక్ చిప్‌ల

---

## సూర్యోదయ, సూర్యాస్తమయాలు కావాలా?

ఏరోజుకారోజు సూర్యోదయ, సూర్యాస్తమయాలు సరిగ్గా ఏ సమయంలో సంభవిస్తాయన్నది తెలుసుకోవడానికి www.google.com సెర్చ్ ఇంజిన్‌లో ఓ చిట్కా ఉంది. ఆ సైట్‌లోని Search బాక్స్‌లో మీరు ఉంటున్న నగరం పేరు టైప్ చేసి ఒక స్పేస్ ఇచ్చి sunrise అని టైప్‌చేస్తే ప్రస్తుతం టైమ్ నుండి తర్వాత ఎంతసేపటికిసూర్యోదయం సంభవిస్తుందో సూచిస్తుందిది. అలాగే సూర్యాస్తమయం కావాలంటే చివర్న sunset అని టైప్‌చేస్తే సరిపోతుంది, ఆ వివరాలూ వస్తాయి.




## గూగుల్‌లో అనుమానాస్పద లాగిన్ హెచ్చరిక లభిస్తోంది..

గూగుల్ సంస్థ తన Gmail, Orkut వంటి అన్ని సర్వీసులను వాడుకునే యూజర్లకు వారి అకౌంట్లని రక్షించుకోవడానికి మరింత రక్షణ కల్పిస్తూ ఓ కొత్త సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం మీ అకౌంట్‌లోకి వేరే దేశానికి చెందిన IP అడ్రస్ నుండి ఎవరైనా లాగిన్ అవడానికి ప్రయత్నిస్తే ఈసారి మనం లాగిన్‌అయినప్పుడు ఆ మేరకు ఓ వార్నింగ్ చూపించబడుతుంది.

నెట్‌వర్క్‌లోని ఇంటర్నల్ పిసిలకు ప్రైవేట్ అడ్రస్‌ని ఇవ్వడం ద్వారా ఫైర్‌వాల్ మాదిరిగా రక్షించే సర్వీస్ Network Address Translation.

తయారీలోనే ఎక్కువ పేరు పొందాయి. తక్కువ ఖర్చుతో కూడిన కంప్యూటర్ల కోసం ఇంటెల్ సంస్థకు చెందిన ఆన్‌బోర్డ్ గ్రాఫిక్ చిప్‌లనే ఎక్కువ వాడుతున్నారు. ఇకపోతే ఇంటెల్‌తో పాటు AMD/ATI, NVidia, SiS, VIA/S3 అనే ఇతర సంస్థలూ ఆన్‌బోర్డ్ గ్రాఫిక్స్‌తో కూడిన మదర్‌బోర్డ్‌లను తయారు



చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో మనకు అందుబాటులో ఉన్న ఆధునాతన మదర్‌బోర్డ్‌లలో ప్రక్క చిత్రంలోని విధంగా DVI లేదా HDMI లేదా Disp lay Port అనే హై క్వాలిటీ గ్రాఫిక్ సదుపాయాలు పొందు పరచబడి ఉంటున్నాయి. మన వద్ద DVI, HDMI వంటి మానిటర్లు ఉంటే గనుక ఆ డిస్‌ప్లే పోర్ట్‌ల నుండి కేబుల్‌ని మోనిటర్‌కి కనెక్ట్ చేసుకుని హైక్వాలిటీ వీడియో దృశ్యాలను మన కంప్యూటర్ మోనిటర్‌పై పొందవచ్చు. అయితే సాధారణ మదర్‌బోర్డ్‌లతో పోలిస్తే ఇలా DVI, HDMI పోర్ట్‌లతో కూడిన మదర్‌బోర్డ్‌ల ధర కొద్దిగా ఎక్కువగా ఉంటుంది.

## వీడియో అడాప్టర్‌లో ఉండే వివిధ భాగాలు

మన కంప్యూటర్లో పొందుపరచబడి ఉండే వీడియో డిస్‌ప్లే అడాప్టర్‌లో ప్రధానంగా Video BIOS, Video Processor (దీన్నే video accelerator అని కూడా పిలుస్తారు), వీడియో మెమరీ, డిజిటల్ నుండి అనలాగ్ కన్వర్టర్, బస్ కన్వర్టర్, వీడియో



డ్రైవర్ వంటి వివిధ భాగాలుంటాయి. ప్రక్క చిత్రంలోని విధంగా కన్పించే హై ఎండ్ గ్రాఫిక్‌కార్డ్‌లలో గ్రాఫిక్‌కార్డ్‌లోని ప్రాసెసర్, మెమరీ వంటి భాగాలను చల్లబరచడానికి ఫ్యాన్ అమర్చబడి ఉంటుంది. ఇప్పుడు మనకు లభిస్తున్న అన్ని వీడియో అడాప్టర్లలోనూ 3D acceleration సదుపాయం కల్పించబడి ఉంటోంది. వీడియో అడాప్టర్‌లోని వివిధ భాగాల గురించి క్లుప్తంగా చూద్దాం.

## Video BIOS అంటే..

మన కంప్యూటర్లో NVIDIA, ATI వంటి 3D గ్రాఫిక్స్ కార్డ్‌లను ఏదైనా PCI, PCI Express స్లాట్లపై అమర్చుకుని వాడుతున్నట్లయితే మన కంప్యూటర్‌ని ఆన్ చేసిన వెంటనే ప్రక్క చిత్రంలోని విధంగా మొట్టమొదట క్షణకాలంలో గ్రాఫిక్స్ కార్డ్ వివరాలు చూపించబడి మాయమవుతాయి. అందులో Version అనే




ప్రదేశం వద్ద కన్పించేదే మన గ్రాఫిక్స్ కార్డ్‌లో చిన్న చిప్ రూపంలో అమర్చబడి ఉండే Video BIOS చిప్‌లోని firmware యొక్క వెర్షన్ నెంబర్ అన్నమాట. అంటే మన కంప్యూటర్లో ఎలాగైతే మదర్‌బోర్డ్‌కి సంబంధించి BIOS ఉంటుందో అలాగే గ్రాఫిక్స్ కార్డ్‌కి సంబంధించి కూడా ఓ BIOS ఆ గ్రాఫిక్ కార్డ్‌పై అమర్చబడి ఉంటుందన్నమాట. మనం కంప్యూటర్‌ని ఆన్ చేసిన వెంటనే POST (Power On Self Test), బూట్ సీక్వెన్స్ వంటి వివరాలు స్క్రీన్‌పై ప్రదర్శించబడడానికి ఈ Video BIOS అవసరమౌతుంది.

మన కంప్యూటర్లోని BIOSని లేటెస్ట్ firmwareకి అప్‌గ్రేడ్ చేసుకోవడం ఎలాగో నాలుగైదు సంచికల క్రితం వివరంగా చెప్పుకున్నాం కదా! ఇదే మాదిరిగా మన కంప్యూటర్లో 3D గ్రాఫిక్స్‌కార్డ్‌ని వాడుతున్నట్లయితే Video BIOSకి సంబంధించిన వెర్షన్ కూడా ప్రస్తుతం ఉన్న దానికన్నా తాజాది ఏదైనా అందుబాటులో ఉంటే దాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. సహజంగా వీడియో BIOSలో EEPROM (ఎలక్ట్రికల్లీ ఎరేజబుల్ ప్రోగ్రామబుల్ రీడ్-ఓన్లీ మెమరీ) అనే కోవకు చెందిన చిప్ పొందుపరచబడి ఉండడం వల్ల BIOS యొక్క తాజా వెర్షన్ ఏదైనా లభిస్తే ఎలాంటి శ్రమా లేకుండా చాలా సులభంగా కొత్త వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం. ◆

## కంప్యూటర్ ఖాళీగా ఉన్నప్పుడు పలు పనులు

సహజంగా Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనం ఎంచుకున్న పవర్ ప్లాన్‌ని అనుసరించి కొద్దిసేపు కంప్యూటర్ idleగా ఉంటే మోనిటర్




ఆఫ్ చేయబడడం, ఇంకాస్త ఎక్కువసేపు పిసి ఖాళీగా ఉంటే హార్డ్‌డిస్క్‌లకు పవర్ నిలిపివేయబడడం జరుగుతూ ఉంటుంది. System Silencer అనే ప్రోగ్రామ్ మనకు మరిన్ని సదుపాయాలను కల్పిస్తుంది. ఈ ప్రోగ్రామ్ సాయంతో కంప్యూటర్ idleగా ఉన్నప్పుడు సౌండ్‌ని mute, unmute చేసుకోవచ్చు, ఆటోమేటిక్‌గా desktop చూపించబడేలా చేయొచ్చు. సిస్టమ్‌ని లాక్ చేయవచ్చు, లేదా మనం పేర్కొన్న ఏదైనా ప్రాసెస్‌ని kill చేసేలా ఈ ప్రోగ్రామ్‌లో కాన్ఫిగర్ చేసుకోవచ్చు. అంతే కాదు, అవసరం అనుకుంటే సిస్టమ్ idleగా ఉన్నప్పుడు మనకు నచ్చిన ప్రోగ్రామ్ రన్ చేయబడేలా కూడా సెట్ చేసుకోవచ్చు. http://tinyurl.com/2adv3vo అనే లింక్ నుండి ఈ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడి చూడవచ్చు.

## BSNL నుండి Games On Demand సర్వీస్

BSNL సంస్థ తన బ్రాడ్‌బాండ్ వినియోగదారుల కోసం Games On Demand అనే సర్వీస్‌ని అందిస్తోంది. చక్కని గ్రాఫిక్స్‌తో కూడిన దాదాపు 300లకు పైగా గేమ్‌లను ఈ సర్వీస్‌లో రిజిష్టర్ చేసుకోవడం ద్వారా ఆడుకోవచ్చు. ఈ గేమ్‌లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అయ్యే bandwidth మీరు ఎంచుకున్న ప్లాన్‌లో లెక్కించబడదు కాబట్టి నచ్చిన గేమ్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ఆడుకోవచ్చు. GBల కొద్దీ పరిమాణం ఉన్న పెద్ద గేమ్‌లూ ఉన్నాయి. **http://bsnl1.indiagames.com/**




**Mozilla సంస్థకు చెందిన Firefox వంటి అన్ని బ్రౌజర్లకు లభించే addonలు .xpi అనే ఎక్స్‌టెన్షన్ నేమ్‌ని కలిగి ఉంటాయి.**

# NEW PRODUCTS

## హై ఎండ్ అవసరాలకు HP Pavilion P65010y

బ్రాండెడ్ పిసిలను ఇష్టపడే వారి కోసం, అదీ వీడియో ఎడిటింగ్, గేమింగ్ వంటి హై-ఎండ్ అవసరాలు ఉన్న వారి కోసం HP సంస్థ Pavilion p6510y అనే మోడల్ సిస్టమ్‌ని రూపొందించింది. AMD Athlon II 630 మోడల్‌తో 2.8GHz క్లాక్ స్పీడ్ కలిగిన ప్రాసెసర్ కలిగిన ఈ సిస్టమ్‌లో 4000 MHz డేటాబస్ స్పీడ్ ఉన్న మదర్‌బోర్డ్ పొందుపరచబడి ఉంటుంది. 4GB మేర DDR3 SDRAM అమర్చబడి ఉంటుంది. గరిష్టంగా 16GB వరకూ అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఆపరేటింగ్ సిస్టమ్ ఇతర ముఖ్యమైన డేటా ఫైళ్లని స్టోర్ చేసుకోవడానికి 750GB కెపాసిటీ ఉన్న హార్డ్‌డిస్క్, గరిష్టంగా 40x స్పీడ్‌లో సిడి రైటింగ్, 16xస్పీడ్‌లో డివిడి రైటింగ్ చేసుకోగలిగేలా డివిడి రైటర్, ATI Mobility Radeon HD 4200 కోవకు చెందిన గ్రాఫిక్స్ కార్డ్, ఇంటిగ్రేటెడ్ సౌండ్ కార్డ్, LAN కార్డ్, మొత్తం 8 USB 2.0 పోర్టులూ, FireWire పోర్ట్, వై-ఫై సదుపాయం కలిగిన ఈ డెస్క్‌టాప్ సిస్టమ్‌లో పాటు Windows 7 Home Premium ఆపరేటింగ్ సిస్టమ్ అందించబడుతోంది. అయితే ఈ సిస్టమ్‌లో పాటు మానిటర్ లభించదు. మన అవసరాలకు తగ్గట్టు విడిగా మానిటర్‌ని కొనుక్కోవాలి. దీని ధర రూ. 25,000 వరకూ పలుకుతోంది.



## Nvidia GeForce GTX 295 గ్రాఫిక్స్ కార్డ్



మంచి గ్రాఫిక్స్ పనితీరుని ఆశించేవారి కోసం Nvidia సంస్థ రూపొందించిన 3D గ్రాఫిక్స్ కార్డ్ ఇది. రెండు చిప్‌లతో కూడిన ఈ సింగిల్ త్రీడీ గ్రాఫిక్స్ కార్డ్‌ని మార్కెట్లో ప్రస్తుతం లభిస్తున్న అత్యంత వేగవంతమైన గ్రాఫిక్స్ కార్డ్‌గా పరిగణించవచ్చు. సీరియస్ గేమర్లని దృష్టిలో ఉంచుకుని దీన్ని రూపొందించారు. వీలైనంత తక్కువ పవర్ వినియోగించుకునే విధంగా దీన్ని తీర్చిదిద్దినప్పటికీ శక్తివంతమైన గ్రాఫిక్ కార్డ్ కావడం వల్ల దీన్ని కొనుగోలు చేసి వాడదలుచుకుంటే మీ SMPS నుండి తగిన మొత్తంలో విద్యుత్ సరఫరా చేయబడుతుందో లేదో పరిశీలించడమూ అవసరం. 576 core clock speedతో, 1792 MB వీడియో మెమరీతో Nvidia PhysX-Ready, Lumenex Engine, Nvidia CUDA టెక్నాలజీ, Quad SLI, GigaTread, PureVideo HD, GeForce 3D Stereo వంటి పలు టెక్నాలజీలను ఈ గ్రాఫిక్స్ కార్డ్ కలిగి ఉంటుంది. 2048x1536 రిజల్యూషన్‌లో వీడియో కేప్చర్ చేసుకోవచ్చు. అలాగే 2560x1600 స్క్రీన్ రిజల్యూషన్‌ని ఇది అందిస్తుంది. DVI, HDMI పోర్టులను అందిస్తూ Direct X 10, Open GL 2.1లను ఇది సపోర్ట్ చేస్తుంది.

## Toshiba Satellite A665-S6070 నోట్‌బుక్

శక్తివంతమైన ప్రాసెసర్‌తో దాదాపు డెస్క్‌టాప్ కంప్యూటర్‌కి ప్రత్యామ్నాయంగా ఎక్కువ హార్డ్‌డిస్క్ స్టోరేజ్ ఉన్న నోట్‌బుక్ మోడల్ ఇది. 16 అంగుళాల డిస్‌ప్లేతో పలక కలర్‌లో లభించే ఈ నోట్‌బుక్ కంప్యూటర్లో ఇంటెల్ సంస్థకు చెందిన శక్తివంతమైన i7 720QM ప్రాసెసర్ పొందుపరచబడి ఉంది. ఇది 1.6 GHz క్లాక్ స్పీడ్‌ని కలిగి ఉంటుంది. ఇకపోతే DDR3 కోవకు చెందిన 4GB మెమరీ అమర్చబడి ఉంటుంది. గరిష్టంగా 8GB వరకూ మెమరీని అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. 640GB SATA హార్డ్‌డిస్క్, డివిడి రైటర్, TFT active matrix మానిటర్ ఉన్న ఈ నెట్‌బుక్‌లో గరిష్టంగా 1366x768 పిక్సెళ్ల స్క్రీన్ రిజల్యూషన్ లభిస్తుంది. NVidia GeForce 310M మోడల్ గ్రాఫిక్స్ ప్రాసెసర్ ఉంటుంది. ఇది ప్రత్యేకంగా 512MB వీడియో మెమరీని కలిగి ఉంటుంది. అలాగే నోట్‌బుక్‌లో ప్రత్యేకమైన సౌండ్‌కార్డ్ అమర్చబడి ఉంటుంది. USB 2.0 కోవకు చెందిన 4 పోర్టులు, LAN పోర్ట్, HDMI పోర్ట్, WLAN సదుపాయం, వెబ్‌కెమెరా, మెమరీకార్డ్ రీడర్ మొదలైన సదుపాయాలతో Windows 7 Home Premiumతో ఈ నోట్‌బుక్ లభిస్తోంది. ●



## Youtubeలో ఇక 15 నిముషాలు..

వీడియో షేరింగ్ వెబ్‌సైట్‌గా పాపులర్ అయిన youtube.comలో ఇప్పటి వరకూ ఒక్కొకటి గరిష్టంగా 10 నిముషాల నిడివి గల క్లిప్‌లే అప్‌లోడ్ చేయడానికి వీలుపడేది. ప్రస్తుతం ఈ పరిమితిని 15 నిముషాలకు పెంచారు.




## Apple Mac కంప్యూటర్ల కోసం ఉచిత ఏంటీవైరస్‌లు

గ్రాఫిక్స్, పబ్లిషింగ్ రంగాల్లో ఎక్కువగా ఏపిల్ Mac OSX ఆపరేటింగ్ సిస్టమ్ వాడబడుతూ ఉంటుంది. అందులోనూ వైరస్‌ల బెడద ఉంటూనే ఉంటుంది. ఆయా సిస్టమ్‌ల కోసం http://www.iantivirus.com/ సైట్‌లో iAntivirus అనే ఉచిత ఏంటీవైరస్ సాఫ్ట్‌వేరూ, http://www.clamxav.com సైట్‌లో CalmXav అనే ఏంటీవైరసూ లభిస్తోంది.

.NET ఆధారంగా డెవలప్ చేయబడిన అప్లికేషన్లు మన పిసిలో రన్ అవాలంటే .Net Framework లేటెస్ట్ వెర్షన్ ఇన్‌స్టాల్ ఉండాలి.

100% JOB Assistance

# Complete Production Level Training in

**Film-Video Editing**
**Avid and FCP**
**Adv. Multimedia**
**MAYA,**
**Digital film Making**
**Visual Effects**
**Graphic Designing**



Mutimedia, Animation, Visual Effects లో HD Camera Shooting, Serial-Film Editng, Cinema Graphics ( Visual Effects ), Animation..Real Projects పై పూర్తి స్థాయి ట్రైనింగ్ ఇవ్వబడును.

Contact for: Add-Film Making for TV and Film with Live Shoot or Animated Commercial Adds, Concept Adds, Documentaries...





PRODUCTION · EXPERIENCE · TRAINING · 10 YEARS

Dream MEDIA

డ్రీమ్ మీడియా

#224, 2nd Floor , Jawaharnagar, RTC 'X' Roads
**Hyderabad,Mob. 9963 143 482, 96402 34243**
e-mail : dreammedia1998@gmail.com

Please visit and Register at: **www.dreammediavfx.com**
**www.dreammediavfx.blogspot.com**

# SMALL THINGS

## కంప్యూటర్‌ని నిర్ధిష్ట సమయంలో షట్‌డౌన్ చేయాలా?

ప్రతీ రోజూ లేదా, వారం ఒక నిర్ధిష్టమైన సమయంలో కంప్యూటర్‌ని షట్‌డౌన్, రీస్టార్ట్, లాగాఫ్ చేయాలా? లేదా CPU Idleగా ఉన్నప్పుడు గానీ, కొంత సమయం పేర్కొని అది కౌంట్‌డౌన్ చేయబడ్డాక గానీ పిసిని Shutdown, restart, Log off, Lock, Sleep, Hibernateలలో ఏది చేయాలన్నా http://tinyurl.com/26sjnht అనే లింక్‌లో లభించే Airytec Switch Off అనే ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న కంప్యూటర్‌ని తగిన పోర్ట్ నెంబర్‌ని కాన్ఫిగర్ చేయడం ద్వారా నెట్‌వర్క్‌లో ఉన్న వేరే పిసి ద్వారా కూడా షట్‌డౌన్ చేయవచ్చు.




## Bing సెర్చ్ ఇంజిన్‌లో మెరుగైన ఫలితాల కోసం..

గూగిల్‌కి పోటీగా మైక్రోసాఫ్ట్ అందిస్తున్న www.bing.com అనే సెర్చ్ ఇంజిన్‌లో కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా మనం కోరుకున్న ఫలితాలను పొందవచ్చు. వాటిలో కొన్నింటి గురించి చూద్దాం.

**contains ఆపరేటర్:** మనకు కావలసిన ఫైల్ టైప్‌కి చెందిన ఫైళ్లు మాత్రమే లభించే వెబ్‌పేజీలను వెదికి పట్టుకోవాలంటే contains అనే ఆపరేటర్ ఉపయోగపడుతుంది. ఉదా.కు.. telugu అనే పేరుతో mp4 ఫైల్ లింకుని కలిగి ఉన్న వెబ్‌పేజీలను వెదకాలంటే.. **"telugu" contains:mp4** అనే కీవర్డ్‌ని Bing సెర్చ్ బాక్స్‌లో టైప్ చేయవలసి ఉంటుంది.




**near ఆపరేటర్:** ఒక పదానికి సమీపంలో మనం కోరుకునే మరో పదం వస్తేనే సెర్చ్ ఫలితాల్లో చూపించబడేలా near అనే ఆపరేటర్ ఉపయోగపడుతుంది. ఉదా.కు.. telugu అనే పదానికి ముందూ లేదా తర్వాత ఐదు పదాల లోపు nallamothu sridhar అనే పదమూ వచ్చిన ఫలితాలను మాత్రమే చూపించాలంటే పై చిత్రంలో విధంగా కీవర్డ్‌ని టైప్ చేయాలి.




## మీ పాస్‌వర్డ్‌ని ఎంత సమయంలో క్రాక్ చేయొచ్చు?

వర్డ్, PDF, ఎక్సెల్ స్ప్రెడ్‌షీట్లు వంటి వాటికి పాస్‌వర్డ్‌ని సెట్ చేసుకుని మర్చి




## ట్విట్టర్‌లో స్పామ్‌ని రిపోర్ట్ చేయడం ఇలా..

మీరు www.twitter.com సర్వీస్‌ని వాడుతూ ఉన్నట్లయితే ఇటీవలికాలంలో పలు స్పామ్‌బోట్ల నుండి స్పామ్ ట్వీట్లు వస్తున్న విషయం గమనించే ఉంటారు. అలా ఏదైనా ఐడి నుండి స్పామ్ వస్తే ఆ ఐడి వద్ద మౌస్‌ని పెట్టి ప్రక్క చిత్రంలోని విధంగా డ్రాప్‌డౌన్ లిస్ట్‌లో Report Spam అనే ఆప్షన్‌ని క్లిక్ చేయడం ద్వారా ఆ ఐడి నుండి ఇక స్పామ్ రాకుండా చూడవచ్చు.




## పలు ఫోటోల ఆధారంగా ఫోటో కాలేజ్‌లను చేయడం

మన కంప్యూటర్లో భద్రపరచబడి ఉన్న వందలాది ఫోటోల ఆధారంగా ఆకర్షణీయమైన photo collageలను తయారు చేసుకోవడానికి www.zhornsoftware.co.uk/cas/index.html అనే లింకులో లభించే CAS అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇందులోని ఆప్షన్లను మనకు నచ్చినట్లు సెట్ చేసుకోవచ్చు.

Win 7 వంటి తాజా ఆపరేటింగ్ సిస్టమ్‌ల లోడర్లు, క్రాకల పేరుతో నెట్‌లో చలామణి అయ్యే టూల్స్ చాలా ప్రమాదకరమైనవి.

పోయినట్లయితే Passware Kit వంటి సాఫ్ట్‌వేర్ల ద్వారా వాటి పాస్‌వర్డ్‌లను రికవర్ చెయ్యడానికి ప్రయత్నిస్తుంటాం కదా! ఏదైనా పాస్‌వర్డ్ రికవరీ ప్రోగ్రామ్ మనం మర్చిపోయిన పాస్‌వర్డ్‌ని గుర్తించడానికి డిక్షనరీ, brute-force వంటి పలు పద్ధతులు వాడుతుంది. డిక్షనరీ పద్ధతిలో కామన్‌గా వాడుకలో ఉన్న పేర్లలో ఏవైనా match అవుతాయేమో చూస్తుంది. డిక్షనరీ పద్ధతి వల్ల ఫలితం లేకపోతే.. పాస్‌వర్డ్ నిడివి ఆధారంగా ప్రతీ అక్షరాన్నీ, ప్రతీ అక్షరపు కాంబినేషన్‌తోనూ పోల్చి వెరిఫై చేస్తూ brute-force పద్ధతిని అవలంబిస్తుంది. ఇలా బ్రూట్ ఫోర్స్ పద్ధతికే వెళ్లవలసి వస్తే ప్రస్తుతం మనం ఎక్కువగా వాడుతున్న పాస్‌వర్డ్ ఈ పద్ధతిలో క్రాక్ చెయ్యబడడానికి ఎంత సమయం పడుతుందన్నది http://howsecureismypassword.net/ అనే వెబ్‌సైట్‌లో మన పాస్‌వర్డ్‌ని టైప్ చేయడం ద్వారా అంచనాకు రావచ్చు.

## ఆఫీస్‌లోని .xlsx ఫార్మేట్ రహస్యం..

మైక్రోసాఫ్ట్ ఆఫీస్ 2007, 2010 వెర్షన్లలోని ఎక్సెల్ ప్రోగ్రామ్‌లో .xlsx అనే కొత్త ఫైల్ ఫార్మేట్ ప్రవేశపెట్టబడిందని తెలిసిందే! డీఫాల్ట్‌గా మనం సేవ్ చేసే స్ప్రెడ్‌షీట్లు అన్నీ ఈ ఫార్మేట్‌లోకే సేవ్ అవుతుంటాయి. ఇంతకీ ఈ ఫార్మేట్ గురించి చాలామందికి తెలియని రహస్యం ఏమిటంటే ఇది ఓ కంప్రెస్డ్ ఫైల్ ఫార్మేట్.




పలు ఫైళ్లు కలిసి ఈ ఫైల్‌లో కంప్రెస్ చేయబడి నిక్షిప్తం అయి ఉంటాయి. దీన్ని టెస్ట్ చెయ్యాలంటే ఓ ప్రయోగం చేయండి. మీ దగ్గర ఏదైనా excel స్ప్రెడ్‌షీట్‌ని xlsx ఫార్మేట్‌లో సేవ్ చేయండి. ఇప్పుడు కమాండ్ ప్రాంప్ట్ వద్దకు వెళ్లి ఆ ఫైల్‌ని పై చిత్రంలోని విధంగా ren కమాండ్ సాయంతో .xlsxని కాస్తా .zipగా రీనేమ్ చేయండి. ఉదా.కు.. **ren book1.xlsx book1.zip** మాదిరిగా కమాండ్ ఎంటర్ చేయాలి. ఇప్పుడు ఆ జిప్ ఫైల్‌ని WinZip లేదా WinRARతో ఓపెన్ చేస్తే పై చిత్రంలోని విధంగా పలు ఫోల్డర్లు ఆ కంప్రెస్డ్ ఫైల్‌లో సేవ్ చెయ్యబడి ఉన్నట్లు అర్థమవుతుంది. అందులో worksheets ఫోల్డర్‌లో sheet1.xml, sheet2.xml వంటి పేర్లతో వర్క్‌షీట్లు విడివిడిగా సేవ్ చేయబడి ఉంటాయి. వాటివరకూ ఆ కంప్రెస్డ్ ఫైల్ నుండి వెలికి తీసుకుని వాటిని తిరిగి xml ఎక్స్‌టెన్షన్ నేమ్ నుండి .xlsx ఎక్స్‌టెన్షన్ నేమ్‌కి మారిస్తే ఆ వర్క్‌షీట్లు విడివిడిగా ఎంచక్కా ఓపెన్ అయిపోతాయి.

## ఫైళ్లని ఆటోమేటిక్‌గా సేవ్ చేసుకునే మార్గం




MS Word, Excel వంటి అప్లికేషన్లలో మనం పనిచేస్తున్న ఫైళ్లు కొద్ది నిముషాలకోసారి వాటంతట అవే auto-save చేయబడేలా ఏర్పాటు చేయబడి ఉంటుంది. ఎడోబ్ పేజ్‌మేకర్ వంటి అనేక ఇతర అప్లికేషన్లలో ఈ ఏర్పాటు ఉండదు. పొరబాటున మనం ఫైల్‌ని సేవ్ చేయకుండా క్లోజ్ చేసే చాలా నష్టపోవలసి వస్తుంది. ఈ అసౌకర్యాన్ని తొలగించేదే http://tinyurl.com/34lwkpp అనే వెబ్‌సైట్‌లో లభించే AutoSaver అనే చిన్న ప్రోగ్రామ్. దీన్ని రన్ చేస్తే ప్రస్తుతం మనం ఏ అప్లికేషన్‌లో పనిచేస్తున్నా అందులో ప్రస్తుతం ఓపెన్ చేయబడి ఉన్న డాక్యుమెంట్‌ని మనం కోరుకున్న టైమ్‌కి ఆటో సేవ్ చేస్తుంటుంది.

## ఒక ఫైల్ గురించి అదనపు వివరాలకు..

విండోస్‌లో మనం ఏదైనా ఫైల్‌పై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి properties అనే ఆప్షన్‌ని ఎంచుకున్నప్పుడు ఆ ఫైల్‌కి సంబంధించిన కొద్దిపాటి సమా




చారం మాత్రమే మనకు లభిస్తుంటుంది. ఫైళ్ల గురించి మరింత సమాచారం కావాలంటే http://computerera.co.in/magazine/efd.exe అనే లింకు నుండి Extended File Details అనే పోర్టబుల్ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఆ ప్రోగ్రామ్‌లో browse బటన్ ద్వారా మనకు కావలసిన ఫైల్‌ని ఎంచుకోవడం గానీ లేదా, ఏ ఫైల్ వివరాలు చూడాలనుకుంటున్నామో దాన్ని ఈ ప్రోగ్రామ్‌లోకి డ్రాగ్ చేసినా ఆ ఫైల్ గురించి వివరణ, కాపీరైట్, కంపెనీ పేరు, భాషా, ఫైల్ ప్రాపర్టీలు వంటి అన్ని వివరాలూ చూపించబడతాయి.

## జీమెయిల్‌లో ఫిషింగ్ లింకులను గుర్తించేలా..

జీమెయిల్ యూజర్లు తమ inboxకి వచ్చే వివిధ మెయిల్స్‌లో ఏవైనా ఫిషింగ్ వెబ్‌సైట్ల లింకులు ఉంటే వాటిని గుర్తించి మనల్ని హెచ్చరించే విధంగా Google Labsలో Authentication icon for verified senders అనే ఓ ఆప్షన్ పొందుపరచబడింది. ఈ సెట్టింగ్‌ని Enable చేసినట్లయితే ఇకపై ఎప్పుడైనా PayPal, eBay సైట్లకు సంబంధించి మన inboxకి ఏవైనా ఫిషింగ్ లింకులు పంపించబడినట్లయితే వెంటనే మనం వాటి బారిన పడకుండా ఈ సదుపాయం మనల్ని హెచ్చరిస్తుంది. మిగతా సైట్లకూ దీనిలో స్థానం రానుంది.




Your Uninstaller అనే ప్రోగ్రామ్ సాయంతో ఎలాంటి ఆనవాళ్లు మిగలకుండా పిసిలో నుండి సాఫ్ట్‌వేర్లని తొలగించుకోవచ్చు.

# PC Troubleshooting



## Win 7 SP1 Beta తొలగించడం ఇలా..

మైక్రోసాఫ్ట్ Windows 7 ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క సర్వీస్ ప్యాక్ Beta వెర్షన్ ఇప్పటికే ఇన్‌స్టాల్ చేసుకుని ఉన్నవారు, దాన్ని ఇన్‌స్టాల్ చేశాక మన కంప్యూటర్లో ఏవైనా డివైజ్ డ్రైవర్ల పరంగానూ, లేదా సాఫ్ట్‌వేర్ల పరంగానూ ఇబ్బందులు తలెత్తుతూ ఉంటే దాన్ని తొలగించుకోవడం మంచిది. Control Panelలో Programs and Features అనే విభాగంలో Uninstall a prog




ram అనే ఆప్షన్‌ని క్లిక్ చేసినప్పుడు 1వ చిత్రంలోని విధంగా ఎడమచేతి వైపు View installed updates అనే ఆప్షన్‌ని క్లిక్‌చేసి ఆ వెంటనే వచ్చే జాబితాలో Service Pack for Microsoft Windows (KB976932) అనే అంశాన్ని ఎంచుకుని Uninstall అనే బటన్‌ని క్లిక్ చేయండి. కమాండ్ ప్రాంప్ట్ నుండి Win 7 SP1 Betaని తొలగించవచ్చు. Start మెనూలో Search programs and files అనే బాక్స్‌లో cmd అని టైప్‌చేసి, కమాండ్ ప్రాంప్ట్‌పై రైట్‌క్లిక్ చేసి, Run as Administrator అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి, కమాండ్ ప్రాంప్ట్ రాగానే.. wusa.exe /uninstall /kb:976932 అనే కమాండ్ వాడితే సరిపోతుంది.

## McAfee బదులు వేరేది ఇన్‌స్టాల్ అవకపోతుంటే

ఏంటీవైరస్/ఇంటర్నెట్ సెక్యూరిటీ సూట్‌లతో ఉన్న పెద్ద ఇబ్బంది ఏమిటంటే ఒక కంపెనీకి చెందినది పూర్తిగా uninstall అయితే గానీ మరో కంపెనీకి చెందిన ఏంటీవైరస్ ఇన్‌స్టలేషన్ జరగదు. ప్రస్తుతం తమ కంప్యూటర్లలో McAfee Internet Security Suite/ Antivirus వంటి సాఫ్ట్‌వేర్లని వాడుతున్న




వారు వాటిని తొలగించి Norton, Kaspersky, Panda వంటి ఇతర ప్రొడక్ట్‌లను వాడాలంటే ముందుగా http://download.mcafee.com/products/licensed/cust_support_patches/MCPR.exe అనే సైట్ నుండి McAfee Cleanup అనే టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేస్తే అది మీ పిసిలో ఉన్న McAfee ప్రొడక్ట్‌ని ఆనవాళ్లు లేకుండా రిమూవ్ చేస్తుంది. ఆ తర్వాత వేరేవి వేసుకోవచ్చు.

## బూటింగ్ ఎందుకు స్లో అవుతోందో గుర్తించడం

విండోస్‌ని క్రొత్తగా ఇన్‌స్టాల్ చేసినప్పుడు కంప్యూటర్ బూట్ అయినంత వేగంగా రకరకాల సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఉండదు. దీనికి కారణం మనం వాడే ప్రోగ్రాముల్లో అధికభాగం ఏదో రూపంలో startupలో లోడ్ అయ్యేలా కూర్చుండిపోతాయి. ఈ నేపధ్యంలో అసలు మన కంప్యూటర్ అంత స్లోగా బూట్ అవడానికి ఏయే ప్రోగ్రాములు ఎంతెంత సమయం




తీసుకుంటున్నాయో గుర్తించి అవసరం లేని వాటిని డిసేబుల్ చేసుకోవడానికి వీలు కల్పించే ఓ ఉచిత సాఫ్ట్‌వేర్ లభిస్తోంది. **http://www.soluto.com/** అనే లింక్ నుండి దీన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత ఒకసారి పిసిని రీస్టార్ట్ చేయమంటుంది. రీస్టార్ట్ చేశాక పై చిత్రంలోని విధంగా ఏంటీవైరస్ వంటి పలు అప్లికేషన్లు స్టార్టప్‌లో ఎంత సమయం తీసుకుంటున్నదీ వివరంగా చూపిస్తూ అవసరం లేని వాటిని డిసేబుల్ చేసుకునేలా, లేదా కొన్నింటిని బూటింగ్ పూర్తయ్యాక ఆలస్యంగా స్టార్టయ్యేలా సెట్టింగ్ చేసుకోవచ్చు.

## iPhone ఫైల్ సిస్టమ్‌ని పిసిలో ఓపెన్ చేయడం

ఏపిల్ iPhoneని నేరుగా పిసికి కనెక్ట్ చేసినప్పుడు My Computerలో దాని మెమరీకార్డ్ ఓ ప్రత్యేకమైన డ్రైవ్‌గా కన్పించినప్పటికీ కేవలం ఫోన్‌లో ఫొటోలు స్టోర్ చేయబడిన ఫోల్డర్లు మాత్రమే మనకు కన్పిస్తాయి. ఫోన్‌లోని ఇతర ఫోల్డర్లనీ ఇలా నేరుగా కన్పించవు. అన్ని ఫోల్డర్లూ కన్పించేలా ఏర్పాటు చేసుకోవడానికి http://iphonefolders.com/ అనే లింక్‌లో iPhone Folders అనే చిన్న ఎక్స్‌టెన్షన్ డౌన్‌లోడ్ చేసుకుని మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకుంటే సరిపోతుంది. ఈ ప్రోగ్రామ్ మనం పిసికి కనెక్ట్ చేసిన iPhone, iPod Touch వంటి డివైజ్‌లలోని మెమరీ మొత్తాన్నీ ఓ ప్రత్యేకమైన డ్రైవ్‌గా My Computerలో చూపిస్తూ అందులోని అన్ని ఫోల్డర్లనీ యాక్సెస్ చేస్తుంది.

## వేగంగా పనిచేసే సమర్థవంతమైన PDF టూల్

అడోబ్ రీడర్ కన్నా వేగంగా పనిచేసే Foxit Reader, Sumatra PDF వంటి టూల్స్ గురించి మనం గతంలో 'కంప్యూటర్ ఎరా'లో చెప్పుకున్నాం. వాటితో పోల్చినా వేగంగా పనిచేసే మరో PDF ఫైల్లని రీడ్ చేసే ప్రోగ్రామే SlimPDF. దీన్ని http://tinyurl.com/2a3przl అనే లింక్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేవలం 1.43 MB ఫైల్ సైజ్ ఉంటుంది ప్రోగ్రామ్!

**TaskBlaze అనే ప్రోగ్రామ్ సాయంతో మనం ఒక్కో పనిపై ఎంత సమయం వెచ్చించామన్నది వివరంగా నమోదు చేసుకోవచ్చు.**

## ప్రమాదకరమైన వెబ్‌సైట్ల బారిన పడకుండా..

మన బలహీనతలను ఆసరాగా చేసుకుని అశ్లీల, అనధికారిక సమాచారంతో కూడిన వెబ్‌సైట్లలో స్క్రిప్టుల రూపంలో వైరస్‌లూ, ట్రోజాన్లూ పొంచి ఉంటుంటాయి. తెలిసీ తెలియక మనంఅయా వెబ్‌సైట్లని ఓపెన్ చేసిన వెంటనే మన సిస్టమ్‌లోకి అవి ప్రవేశిస్తూ ఉంటాయి. ఇలాంటి ప్రమాదాలను అడ్డుకోవడానికి Open DNS, Google DNS వంటి సర్వీసులు ఉపకరిస్తాయని గతంలో మన 'కంప్యూటర్ ఎరా'లో వివరించడం జరిగింది. అదే కోవలో తాజాగా Clear Cloud అనే సంస్థ ఉచిత DNS సర్వీస్‌ని అందిస్తోంది. ఇలాంటి DNS సర్వీసులు ఎలా పని చేస్తాయన్నది క్లుప్తంగా చెప్పాలంటే, మనం ఒక వెబ్‌సైట్‌ని ఓపెన్ చేయమని బ్రౌజర్‌లో అడ్రస్‌ని టైప్‌చేసిన వెంటనే ఆ వెబ్‌సైట్ యొక్క IP అడ్రస్ తెలియజేయమని మన ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ వారి వద్ద ఉండే DNS సర్వర్‌కి అభ్యర్థన పంపించబడుతుంది. మన కోరిక మేరకు అది ఆ సైట్ యొక్క IP అడ్రస్‌ని పంపిస్తుంది, దాని ఆధారంగా ఆ సైట్‌ని మన బ్రౌజర్ ఓపెన్ చేస్తుంది.




ఇలా మన ISP యొక్క DNS సర్వర్‌పై ఆధారపడకుండా Open DNS, Clear Cloud వంటి సర్వీసులని ఉపయోగించడం వల్ల అవి మనం కోరిన వెబ్‌సైట పేరుని పరిశీలించి ఆ సైట్లలో ప్రమాదకరమైన సమాచారం ఉందేమో తమ దగ్గర ఉండే డేటాబేస్ ఆధారంగా పరీక్షించి సురక్షితమైన వెబ్‌సైట్లు అయితేనే మన పిసిలోని బ్రౌజర్‌కి మనం కోరిన సైట్ యొక్క IP అడ్రస్‌ని పంపిస్తాయి. ఇక అసలు విషయానికి వస్తే ఈ కొత్త Clear Cloud DNS సర్వీస్‌ని మీరూ వాడాలంటే మీ కంప్యూటర్లో Control Panel>Network Connectionsలోకి వెళ్లి మీరు వాడుతున్న Local Area Connectionపై రైట్‌క్లిక్ చేసి Propertiesని క్లిక్ చేయండి. వెంటనే 1వ చిత్రంలోని విధంగా వచ్చే బాక్స్‌లో Internet Protocol TCP/IP 4 అనే అంశంపై రైట్‌క్లిక్ చేసి Properties కొట్టి ఆ వెంటనే వచ్చే మరో బాక్స్‌లో Use the following DNS క్రింద..

**74.118.212.1** మరియు **74.118.212.2** అనే అడ్రస్‌లను ఇవ్వడమే! ఇక సురక్షితంగా ఉంటారు.

## Win 7లో Search మిస్ అయిందా?

**W**indows 7 ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగిస్తున్న వారు Start బటన్‌ని క్లిక్ చేసిన వెంటనే ప్రత్యక్షమయ్యే Search programs and files అనే ఆప్షన్ ఏ కారణం చేతైనా మిస్ అయితే దాన్ని సులభంగా తెప్పించుకోవచ్చు. Win+R కీలను ప్రెస్‌చేస్తే వచ్చే Run డైలాగ్‌బాక్స్‌లో services.msc అనే అడ్రస్‌ని టైప్‌చేయండి. ఆ వెంటనే వచ్చే డైలాగ్‌బాక్స్‌లో Windows Search అనే సర్వీస్‌ని వెదికి పట్టుకుని మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Restart అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది. అప్పటికీ ఆ ఆప్షన్ రాకపోతే ఒకసారి Control Panel>Programs and Features విభాగంలో Turn Windows features on or off అనే ఆప్షన్‌ని క్లిక్‌చేసి వెంటనే వచ్చే బాక్స్‌లో Windows Search ఎదురుగా టిక్ పెట్టి కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తే ఆ బాక్స్ వస్తుంది.




## రెండు కంప్యూటర్లని క్షుణ్ణంగా పోల్చి చూడడం

**మీ** దగ్గర ఒకే ప్రాసెసర్, మదర్‌బోర్డ్, ఒకే మొత్తంలో మెమరీ, హార్డ్‌డిస్క్, ఒకే ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్న రెండు కంప్యూటర్లు ఉండి ఒక దానిలో భేషుగ్గా రన్ అవుతున్న ప్రోగ్రాములు రెండవ కంప్యూటర్లో సక్రమంగా రన్ అవకపోతుంటే ఆ రెండు కంప్యూటర్లలోనూ అసలు ఏయే సెట్టింగ్స్ భిన్నంగా ఉన్నాయో పోల్చి చూడడానికి ENVy



అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. www.zorinsoft.com/ అనే వెబ్‌సైట్ నుండి ఈ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని మొదటి కంప్యూటర్లో రన్‌చేశాక అది అందించే ఫలితాలను XML డేటా ఫైల్ రూపంలోకి export చేసుకుని వాటిని కాపీ చేసుకుని రెండవ కంప్యూటర్లో ఇదే ENVy ప్రోగ్రామ్‌లోకి ఈ ఫలితాలను ఇంపోర్ట్ చేసుకుంటే సరిపోతుంది. ఆ రెండు కంప్యూటర్లకూ మధ్య Access Control List (ACL) ఎంట్రీలు, డెస్క్‌టాప్ సెట్టింగ్స్, డివైజ్‌లు, డ్రైవర్లు, ఎన్విరాన్‌మెంట్ వేరియబుల్స్, హార్డ్‌వేర్, సర్వీసులు, ఇన్‌స్టాల్ చేయబడిన సాఫ్ట్‌వేర్లు వంటి వాటిలో ఏయే అంశాలు భిన్నంగా ఉన్నాయో ఈ ప్రోగ్రామ్ మనకు స్పష్టంగా చూపిస్తుంది.

## Win 98/Meలలో Win XPవి రన్ అవాలా?

**2**004లో Windows XP విడుదల అవకముందు మనందరం వాడిన Win 98, Me ఆపరేటింగ్ సిస్టమ్‌లలో 99% తాజా అప్లికేషన్లు ఇన్‌స్టాల్ అవవు. ఇప్పటికీ కొంతమంది వివిధ అవసరాల రీత్యా పాత కంప్యూటర్లలో ఆ పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లను వాడుతూ ఉంటారు. అలాంటి వారు Windows XPపై రన్ అయ్యే అన్ని ప్రోగ్రాములనూ ఆ పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లలోనూ ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవడానికి ఓ మార్గముంది. http://sourceforge.net/projects/kernelex/ అనే వెబ్‌సైట్‌లో లభించే **KernelEx** అనే ప్యాచ్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా చాలావరకూ అన్ని కొత్త సాఫ్ట్‌వేర్లనూ పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లలోనూ వాడుకోవచ్చు. Adobe Flash 10, Firefox 3, Google Picasa 3, Office Office 3, Java Runtime Enviornment వంటివన్నీ దీంతో రన్ అవుతున్నాయి.

మన నెట్‌వర్క్‌లోని సెక్యూరిటీ లోపాలను గుర్తించడానికి www.xfocus.org సైట్‌లో లభించే X-Scan అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది.

సెల్‌ఫోన్ రిపేరింగ్ శిక్షణలో రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థ

# సిద్ధు టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్

Regd. by Govt. of A.P.

మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ & కంప్యూటర్ హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్

T.M.C ఎదురుగా చందన బ్రదర్స్ ప్రక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

సెల్: 9848451972, 9000000981 e-mail: www.siddutech.com



19/9/99 సంవత్సరంలో సాంకేతిక వృత్తి విద్యాబోధనలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన డైరెక్టర్ శ్రీ సిద్దు గారు



సెల్‌ఫోన్ హార్డ్‌వేర్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న శ్రీ సిద్దు గారు



సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ క్లాసులు నిర్వహిస్తున్న ఇన్‌స్ట్రక్టర్

SSC, Inter, Degree Pass / Fail అయిన నిరుద్యోగులకు శుభవార్త!

స్వయం ఉపాధితో నెలకు రూ. 30,000 లకు పైగా సంపాదించండి

# సెల్‌ఫోన్ రిపేరింగ్‌లో అత్యుత్తమ శిక్షణ

(బేసిక్ ఎలక్ట్రానిక్స్, GSM మొబైల్ ఫోన్స్, CDMA మొబైల్ ఫోన్స్, కలర్ డిస్‌ప్లే మొబైల్ ఫోన్స్, కెమెరా మొబైల్ ఫోన్స్)

**100% JOB ASSISTANCE** | **21 Years Experience**

## మా సంస్థ ప్రత్యేకతలు

- ఫ్రీ కోర్స్ మెటీరియల్ మొబైల్ ఫోన్ సీక్రెట్ కోడ్స్, సర్క్యూట్ డయాగ్రామ్స్, 25,000 లోగోస్, 25,000 రింగ్‌టోన్స్, ఫ్లాషింగ్ & అన్‌లాకింగ్ సాఫ్ట్‌వేర్ ఉచితంగా ఇవ్వబడును
- వృత్తికే అంకితమైన సుశిక్షితులైన ఇన్‌స్ట్రక్టర్‌లు మరియు అనుభవజ్ఞులైన సర్వీసు ఇంజనీర్లచే మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఆధునిక బోధనోపకరణములను ఉపయోగించి థియరీ మరియు ప్రాక్టికల్స్‌లో ఉత్తమ శిక్షణ ఇవ్వబడును.
- సాధారణ పరిజ్ఞానం గల విద్యార్థికి కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక ప్రాక్టికల్స్ నిర్వహణ
- తెలుగులో బోధన మా ప్రత్యేకత
- హాస్టల్ వసతి కలదు.
- అర్హత గల విద్యార్థులకు జాబ్ గ్యారంటీ
- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రాయితీ




Nokia 6600

ఉచిత డెమో క్లాసులు కలవు

**Batch Timings** 9.00-11.00 am. ; 11.00-1.00pm. ; 1.00-3.00pm. ; 3.00-5.00pm. ; 5.00-7.00pm. ; 7.00-9.00pm.

# Adobe PHOTOSHOP

SERIAL

## పాత్‌ల కన్వర్షన్, సేవ్ చేయడం

ఫొటోషాప్‌లో పాత్‌లు, సెలెక్షన్లు ఒకదాని నుండి మరొక దానికి మారడానికి రెండు కమాండ్లు లభిస్తున్నాయి. ఆ రెండు కమాండ్లూ Paths పాలెట్‌లోనే లభిస్తుంటాయి. ఏదైనా పాత్‌ని సెలెక్ట్ చేసుకుని ఈ క్రింది చిత్రంలోని విధంగా Make Selection అనే కమాండ్‌ని ఉపయోగించినట్లయితే వెంటనే







స్క్రీన్‌పై Make Selection పేరిట ఒక డైలాగ్‌బాక్స్ వస్తుంది. అందులో ఆ సెలెక్షన్‌కి ఫెదర్ అప్లై చెయ్యాలా, ఎన్ని పిక్సెళ్ల మొత్తంలో ఫెదర్ అప్లై చేయాలి, అలాగే సెలెక్షన్ అంచులు ఎగుడుదిగుడుగా ఉండకుండా సక్రమంగా ఉండేలా Anti-Alias ఎఫెక్ట్‌ని అప్లై చేయాలా, ఈ పాత్ కొత్త సెలెక్షన్ మాదిరిగా పరిగణించబడాలా లేదా, ఇప్పటికే ఉన్న సెలెక్షన్‌లో భాగంగా ఉంచబడాలా, లేకపోతే ఇప్పటికే ఉన్న సెలెక్షన్ నుండి Subtract చేయాలా వంటి సెట్టింగులను మన అవసరాన్ని బట్టి ఎంపిక చేసుకోవచ్చు.

## సెలెక్షన్‌గా మార్చుకునే ఇతర పద్ధతులు

కేవలం పైన చెప్పుకున్న పద్ధతి మాత్రమే కాకుండా ఒక పాత్‌ని సెలెక్షన్ ఔట్‌లైన్‌గా మార్చడానికి ఫొటోషాప్ పలు ఇతర పద్ధతులను కూడా అందిస్తోంది. వాటి గురించి కూడా క్లుప్తంగా చూద్దాం.

- పాత్, షేప్, సెలెక్షన్ టూల్ ఏక్టివ్‌గా ఉన్నప్పుడు కీబోర్డ్‌పై ఉండే Ctrl+Enter షార్ట్‌కట్‌ని ఉపయోగించడం ద్వారా ఒక పాత్‌ని సెలెక్షన్‌గా మార్చుకోవచ్చు.

- ఒకవేళ పైన చెప్పుకున్నట్లు path, shape, selection వంటి టూల్స్ ఏవీ ఏక్టివ్‌గా లేనప్పుడు Paths పాలెట్‌లో ప్రక్క చిత్రంలోని విధంగా ఆ పాత్ పేరు కనిపిస్తుంది కదా! కీబోర్డ్‌పై ఉండే Ctrl కీని ప్రెస్ చేసి పట్టుకుని ఆ పేరుపై క్లిక్ చేస్తే ఆ పాత్ కాస్తా సెలెక్షన్ ఔట్‌లైన్‌గా మార్చబడుతుంది. అలాగే ఇప్పటికే ఉన్న సెలెక్షన్‌కి కొత్తగా pathని జతచెయ్యదలుచుకుంటే Ctrl+Shift+Enter అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని గానీ, లేదా కీబోర్డ్‌పై ఉండే Ctrl+Shift కీలను ప్రెస్ చేసి పట్టుకుని గానీ మౌస్‌తో క్లిక్ చేయవలసి ఉంటుంది. ఇదే మాదిరిగా Alt+Enterని ప్రెస్ చేయడం ద్వారా లేదా Ctrl+Alt+Clickలను ప్రెస్ చేయడం ద్వారా కొత్తగా పాత్‌ని add చేయవచ్చు, లేదా అవసరాన్ని బట్టి subtract చేయనూవచ్చు. ఈ అదనపు సదుపాయాలు విభిన్న సందర్భాల్లో మనకు ఉపయుక్తంగా ఉంటాయి.






## సెలెక్షన్‌ని పాత్‌గా మార్చే విధానం

పైన మనం చెప్పుకున్నది ఒక ఎత్తయితే ఒక ఇమేజ్‌లో ఏదైనా భాగాన్ని ఇప్పటికే మనం సెలెక్షన్ టూల్ సాయంతో సెలెక్ట్ చేసుకుని ఉన్నట్లయితే ఆ సెలెక్షన్‌ని ఏకంగా pathగా మార్చుకునే వెసులుబాటు కూడా ఫొటోషాప్‌లో లభిస్తోంది. Paths పాలెట్‌లో లభించే Make Work Path అనే కమాండ్‌ని ఉపయోగించి ఇమేజ్‌లో ప్రస్తుతం సెలెక్ట్ చెయ్యబడి ఉన్న భాగాన్ని కాస్తా పాత్‌గా మార్చుకోవడానికి వీలు కలుగుతుంది. ఈ కమాండ్‌ని సెలెక్ట్ చేసుకున్న

---

### విండోస్‌లో ఒకేసారి నాలుగు డెస్క్‌టాప్‌లకు

లినక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌లలో మాదిరిగా విండోస్‌లోనూ ఒక్కో డెస్క్‌టాప్‌పై కొన్ని రకాల ఐకాన్లతో కూడిన నాలుగు వేర్వేరు డెస్క్‌టాప్‌లను పొందడానికి www.moo0.com/software/MultiDesktop/ అనే లింక్‌లోని Moo0 Multi Desktop అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. కావలసిన నెంబర్‌ని ప్రెస్ చేయడం ద్వారా కోరుకున్న డెస్క్‌టాప్‌లోకి వెళ్లవచ్చు.



### రికార్డెడ్ ప్రోగ్రాముల నుండి అడ్వర్టైజ్‌మెంట్లు తీసేయడం

మీరు TV Tuner Card ద్వారా ఏదైనా టెలివిజన్ ప్రోగ్రామ్‌ని రికార్డ్ చేసుకున్నట్లయితే, అవి MPEG ఫార్మేట్‌లో ఉన్నట్లయితే Win 7, Vistaలలో ఆయా వీడియోల్లోని అడ్వర్టైజ్‌మెంట్లని aspect ratioలో వచ్చిన మార్పులు, బ్లాక్ ఫ్రేమ్‌లు వంటి అంశాల ఆధారంగా గుర్తించి తొలగించడానికి www.lifextender.com సైట్‌లోని టూల్ పనికొస్తుంది.

**మీరు కొత్తగా కంప్యూటర్ కొనబోతుంటే SMPS సామర్థ్యం వీలైనంత ఎక్కువ ఉండేలా జాగ్రత్త తీసుకోండి.**

వెంటనే మనకు స్క్రీన్‌పై ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో Tolerance అనే ఒకే ఒక సెట్టింగ్ ఉంటుంది. ఇతర సందర్భాల్లో మనకు కన్పించే ఇతర tolerance ఆప్షన్లకు విభిన్నంగా ఈ ఆప్షన్‌లోని టాలరెన్స్ 1/10 pixel మేరకు ఉంటుంది. అలాగే ఇది ఇమేజ్‌లోని కలర్స్, బ్రైట్‌నెస్ విలువలను ఏ మాత్రం ప్రభావితం చెయ్యదు. ఒక రకంగా చెప్పుకోవాలంటే freeform pen, magnetic pen టూల్స్‌ని వాడేటప్పుడు Curve Fit ఆప్షన్ ఎలా పనిచేస్తుందో అదే విధంగా ఈ టాలరెన్స్ కూడా పనిచేస్తుంది. అంటే మనం పాత్‌గా మార్చబోతున్న సెలెక్షన్ ఔట్‌లైన్‌లోని ఒంపుల యొక్క సెన్సిటివిటీ ఎలా ఉండాలి అన్నది ఈ సెట్టింగ్ ద్వారా మనం నిర్ణయించుకోవాలన్నమాట. ఇక్కడ వీలైనంత తక్కువ toleranceని ఇవ్వడం మంచిది. మనకు గరిష్టంగా లభించే అతి తక్కువ విలువైన 0.5 pixels టాలరెన్స్‌ని సెట్ చేయడం ద్వారా సెలెక్షన్ ఏ విధంగా కన్పిస్తోందో దాదాపు అదే మాదిరి పాత్‌ని పొందే అవకాశముంది. అదే గరిష్ట విలువ అయిన 102 pixels టాలరెన్స్‌ని సెట్ చేసినట్లయితే ఫొటోషాప్ ఆ పాత్‌ని round చేసి, పాత్‌లో తక్కువ పాయింట్లని సృష్టిస్తుంది.







## బాక్స్ రాకుండా నేరుగా పాత్‌గా..




ఇమేజ్‌లో ప్రస్తుతపు సెలెక్షన్‌ని పాత్‌గా మార్చడానికి ఉపక్రమించేటప్పుడు ప్రతిసారీ పై చిత్రంలోని విధంగా Make Work Path అని డైలాగ్‌బాక్స్ రాకుండా, ప్రస్తుతం సెట్ చేయబడి ఉన్న డీఫాల్ట్ టాలరెన్స్ విలువతో నేరుగా సెలెక్షన్ కాస్తా పాత్‌గా మార్చదలుచుకుంటే paths పాలెట్ డైలాగ్‌బాక్స్‌లో కన్పించే Make work path from selection అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే సరిపోతుంది. చీటికీ మాటికీ ఇమేజ్‌లోని సెలెక్షన్లని పాత్‌గా మార్చాల్సిన అవసరం ఏర్పడినప్పుడు ఈ ఆప్షన్ మనకు అనువుగా ఉంటుంది.

## ఇమేజ్‌తో సహా పాత్‌ని సేవ్ చేయడం

మీరు చాలా కష్టపడి ఒక ఇమేజ్‌లో పాత్‌లను క్రియేట్ చేసుకున్నారనుకుందాం. ఇమేజ్‌ని క్లోజ్ చేసిన వెంటనే ఆ పాత్‌లూ చెరిగిపోకుండా pathలను సేవ్ చేసుకునే సౌలభ్యం మనకు ఫొటోషాప్‌లో లభిస్తోంది. అదెలాగంటే ముందుగా paths పాలెట్‌లో మనం ఏ పాత్‌నైతే సేవ్ చేయాలనుకుంటున్నామో ఆ పాత్‌ని సెలెక్ట్ చేసుకుని ఆ ప్రక్కనే కన్పించే >> గుర్తులను ప్రెస్ చేయడం ద్వారా వచ్చే పాపప్ మెనూలో Save Path అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే ఆ పాత్‌ని ఏ పేరుతో సేవ్ చేయమంటారంటూ ప్రక్క చిత్రంలోని విధంగా ఓ డైలాగ్‌బాక్స్ వస్తుంది. అందులో పాత్ యొక్క పేరుని టైప్ చేసి OK కొట్టిన తర్వాత ఆ ఇమేజ్‌ని సేవ్ చేసుకుంటే ఇమేజ్‌తో పాటే పాత్ కూడా సేవ్ అవుతుంది. మళ్లీ కలుద్దాం. ●




## వర్డ్‌లో ఇతర భాషల్లోకి అనువాద సదుపాయం

మైక్రోసాఫ్ట్ Word ప్రోగ్రామ్‌ని ఎక్కువగా ఉపయోగించే వారికి అందులో వివిధ అంతర్జాతీయ భాషల్లోకి సమాచారాన్ని అనువాదం చేసే సదుపాయం పొందుపరచబడి ఉందని తెలిసే ఉంటుంది. ఇప్పటికీ దీని గురించి తెలియని వారు వర్డ్




డాక్యుమెంట్‌లో మనం అనువాదం చెయ్యదలుచుకున్న textని ఎంచుకుని Review మెనూలోని Translate>Translate Selected Text అనే ఆప్షన్‌ని ఎంచుకుంటే పై చిత్రంలోని విధంగా స్క్రీన్‌కి కుడివైపున ఆప్షన్లు వస్తాయి. అందులో ఏ భాష నుండి ఏ భాషకు అనువాదం చేయాలన్నది ఎంచుకుంటే ఆ క్రిందనే అది అనువదించబడుతుంది.

## ఏపిల్ ఫోన్లలో భారతీయ టెలివిజన్ ఛానెళ్ల కోసం

ఆన్‌లైన్ ద్వారా టెలివిజన్ ప్రసారాలను వీక్షించడానికి వీలు కల్పిస్తున్న www.yupptv.com అనే వెబ్‌సైట్ Apple iPhone వినియోగదారుల కోసం ఓ ప్రత్యేకమైన అప్లికేషన్‌ని రూపొందించింది. ఈ అప్లికేషన్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా ప్రస్తుతం తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషలకు చెందిన వివిధ ఛానెళ్లని ఫోన్‌లోని ఇంటర్నెట్ కనెక్షన్ ద్వారా నేరుగా లైవ్ స్ట్రీమింగ్ సాయంతో ఫోన్‌లో వీక్షించే సదుపాయం కలుగుతోంది. త్వరలో ఈ అప్లికేషన్ ఇతర మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లకూ అభివృద్ధిపరచబడే అవకాశముంది. http://itunes.apple.com/in/app/yupptv/id338528211?mt=8 అనే వెబ్‌సైట్ నుండి ఈ ప్రోగ్రామ్‌ని మీవద్ద ఉన్న ఏపిల్ iPhoneలోకి డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవచ్చు. ఇది పూర్తిగా ఉచితంగా లభిస్తుంటుంది.

'కంప్యూటర్ ఎరా' ఇటీవలనే చూశారా.. 1996లో యావత్ తెలుగు చరిత్రలోనే మొట్టమొదటిసారి కంప్యూటర్ సాహిత్యాన్ని ప్రారంభించిన శ్రీ నల్లమోతు శ్రీధర్ సంపాదకత్వంలో 2001 నుండి విడుదల అవుతున్న 'కంప్యూటర్ ఎరా'ని ప్రతీ నెలా తెప్పించుకోవాలంటే 040-27673494 అనే నెంబర్‌లో సర్క్యులేషన్ ఆఫీస్ వారిని సంప్రదించండి. పాత సంచికల వివరాలూ ఆ నెంబర్‌లో తెలియజేస్తారు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ కొత్త కొత్త పదాలెన్నో వాడుకలోకి వస్తున్నాయి. వినడానికి, వాడడానికీ ఒక్కో పదం చిన్నదే అయినా అది ఎంతో నిగూఢమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. సాంకేతిక పదాలపై పట్టులేకపోతే టెక్నాలజీ అంతుపట్టనిదిగానే మిగిలిపోతుంది. అనుభవం పెరిగేకొద్దీ, విస్తృతంగా కంప్యూటర్లని వాడుతూపోయే కొద్దీ ఎన్నో కొత్త పదాలు మన ఎరుకకు వస్తుంటాయి. ఈ నేపథ్యంలో కంప్యూటర్లని ఉపయోగించే ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే సాంకేతిక పదజాలంపై ఓ ప్రత్యేక వ్యాసాన్ని అందించాలన్న ఉద్దేశంతో దీన్ని అందించడం జరుగుతోంది. కొత్త టెక్నాలజీల ఆవిర్భావంతో గతించిపోయిన పదాలను స్పృశించడంతోపాటు సరికొత్త టెక్నాలజీలకు చెందిన పదజాలంపై కూడా క్లుప్తమైన వివరణ ఈ ప్రత్యేకవ్యాసంలో పొందుపరచబడింది. ఆంగ్ల అక్షరక్రమంలోని అన్ని అక్షరాల్లోని ముఖ్యమైన పదాల గురించి క్లుప్తంగానైనా పరిచయం చేయాలని పూనుకోవడం వల్ల ఇప్పటివరకూ 'కంప్యూటర్ ఎరా' ప్రచురించిన ప్రత్యేక వ్యాసాలకు భిన్నంగా ఇది ఇరవై పేజీల వరకూ అందించవలసి వస్తోంది. సెప్టెంబర్ 2010 సంచిక నుండి మళ్లీ యథాప్రకారం ప్రత్యేకవ్యాసం పది పేజీలుగానే ఉంటుంది.



# టెక్ టర్మ్స్

# A

**A: ఎ**

$3\frac{1}{2}$" ఫ్లాపీ డిస్క్‌ను సూచించేందుకు 'ఎ' అక్షరాన్ని వాడతారు.

✡ B, B:



**A: ఎ డ్రైవ్**

$3\frac{1}{2}$" ఫ్లాపీ డిస్క్‌ను చదివేందుకు వాడే ఫ్లాపీ డిస్క్ డ్రైవ్ (Floppy disk drive) ను A: తో సూచిస్తారు. ':' (కోలన్) గుర్తు డ్రైవ్‌కు చిహ్నం.

✡ B, B:

**A4 letter: ఏ ఫోర్ లెటర్**




పేపర్ సైజును తెలిపే ఒక ప్రమాణం ఇది మామూలుగా మనం వాడే అరఠావు పేపర్‌ను 'ఏ ఫోర్ లెటర్' అంటారు. వాడుకలో సింపుల్‌గా 'ఏ ఫోర్' అంటారు. దీని పొడవు 29.7 సెంటీ మీటర్లు, వెడల్పు 21 సెంటీమీటర్లు. (నంబర్ తగ్గే కొద్దీ సైజు ఎక్కువని తెలుసుకోవాలి. A5 కంటే A4 పెద్దది.)

✡ A3, A0

**Accessories: యాక్సెసరీస్**

కంప్యూటర్‌లో ముఖ్య భాగమైన సి.పి.యు (Central Processing Unit-CPU) కాకుండా- మిగిలిన అదనపు పరికరాలన్నిటినీ 'యాక్సెసరీస్' అనీ 'పెరి ఫెరల్స్' (Peripherals) అనీ అనవచ్చు. అయితే మానిటర్ (Monitor), కీబోర్డ్ (Keyboard), మౌస్ (Mouse) లాంటివి కంప్యూటర్‌లో అంతర్భాగాలుగానే లెక్కకు వస్తున్నాయి కాబట్టి, అవి అదనపు పరికరాల్లా లెక్కకు రావనే అభిప్రాయమూ ఉంది.



# B

**Back up: బ్యాక్ అప్**

కంప్యూటర్లో వివిధ ప్రోగ్రాముల్ని ఇన్‌స్టాల్ (install) చేయడం వల్ల కొంత హార్డ్‌డిస్క్ మెమొరీ ఖర్చవుతుంది. అయితే ఆ ప్రోగ్రాముల సాయంతో ఫైల్స్ రూపొందిస్తే మరింతగా మెమొరీ తరిగిపోతుంది. ప్రోగ్రాముల్ని తరచు తీసివేస్తుండడం మంచిదికాదు. కానీ ఫైళ్లను మాత్రం వేరేగా కాపీచేసి పెట్టుకుంటే హార్డ్‌డిస్క్ మెమొరీ కలిసొస్తుంది. అదిగాక ఒకవేళ ఏదైనా సమస్యవచ్చి హార్డ్‌డిస్క్‌లోవి ఫైల్స్ పోయే ప్రమాదం ఉందికాబట్టి, వేరే కాపీలు సిద్ధంగా ఉంచుకోవడం అత్యవసరం. వివిధ ప్రయోజనాలున్న ఈ ప్రక్రియనే 'బ్యాక్ అప్' అంటారు. కంప్యూటర్ నిర్వహణలో సహకరించే యుటిలిటీస్ (Utilities) లో కూడా ఒకటి. 'బ్యాక్ అప్ యుటిలిటీ' అనీ అంటారు.

✡ Archival Back up, Incremental Backup

**Biological Feedback Device: బయోలాజికల్ ఫీడ్‌బ్యాక్ డివైస్**

మనిషి, శరీరావయవాల కదలికల్ని ఇన్‌పుట్ (input) సమాచారంగా తీసుకోగలిగే పరికరాన్ని 'బయోలాజికల్ ఫీడ్‌బ్యాక్ డివైజ్' అంటారు. కంటి కదలికల్నీ, శరీరం కదలికల్నీ, మెదడు తరంగాల్నీ కంప్యూటర్‌కి అర్థమయ్యే రూపంలోకి అనువదించే పరికరం ఇది.



ఉదా: బాడీ సూట్ (Body Suit), డేటా గ్లోవ్ (Date Glove).

✡ Virtual Reality, Robotics

**Built-in Compression: బిల్ట్-ఇన్ కంప్రెషన్**

మోడెమ్ (Modem) సమాచారాన్ని ఫోన్‌లైన్ ద్వారా పంపుతుంది. అయితే 600 బిపిఎస్ (bps) కంటె వేగంగా సమాచారాన్ని పంపాల్సి వచ్చినప్పుడు దాన్ని కుదించి, చిన్న చిన్న పాకెట్లుగా చేసి పంపుతుంది. ఇందుకోసం మోడెమ్‌లో ఓ కంప్రెషన్ ప్రోగ్రాం సిద్ధంగా ఉంటుంది. ఈ సౌకర్యాన్నే 'బిల్ట్- ఇన్ కంప్రెషన్' అంటారు.



**Black & White Laser:** బ్లాక్ అండ్ వైట్ లేజర్



ప్రింటర్లలో ఇదో నాణ్యమైన రకం. బ్లాక్ అండ్ వైట్‌లో మంచి నాణ్యతగల అక్షరాల్నీ, చిత్రాల్నీ ముద్రించాల్సి వచ్చినపుడు ఈరకం ప్రింటర్లను వాడాలి. ఇవి లేజర్ కిరణాల సాయంతో పనిచేస్తాయి. ఇంక్‌జెట్ ప్రింటర్ (Inkjet printer) లకంటే వీటి రేటు ఎక్కువే. అయితే కలర్ లేజర్ ప్రింటర్ (Colour laser printer) లతో పోలిస్తే ఇవి చాలా చవక అని చెప్పాల్సి వస్తుంది.

# C

**Card Reader:** కార్డ్ రీడర్

ఫ్లాష్ మెమొరీకార్డ్ (Flash Memory Card) ల్లోని సమాచారాన్ని చదివి కంప్యూటర్‌కు అందించే పరికరం- కార్డ్ రీడర్.

Wand

**CDROM Lens Cleaner:** సీడీరామ్ లెన్స్ క్లీనర్

సీడీ రామ్‌ల్ని చదివే డ్రైవ్‌లో ధూళికణాలు వగైరా పేరు కోవడంవల్ల సమాచారాన్ని చదవడంలో సమస్యలు రావచ్చు. సీడీలో విషయాల్ని చదివేది లేజర్‌కిరణంకాబట్టి, ఇక్కడ సమస్య సున్నితమైనది. సమాచార మార్గాన్ని శుభ్రంచేసి, లేజర్ పనిని సులువు చేస్తూ సీడీడ్రైవ్‌ను శుభ్రపరచేదే లెన్స్‌క్లీనర్. టేప్ రికార్డర్లలో హెడ్‌క్లీనింగ్ క్యాసెట్‌లా- ప్రత్యేకమైన 'క్లీనర్ సీడీ రామ్'లూ ఉంటాయి.



**Central Processing Unit:** సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్



కంప్యూటర్‌లో అతి ముఖ్యమైన విభాగం- సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్. దీన్ని సాధారణంగా 'సీపీయు' అంటారు. ఇన్‌పుట్ పరికరాలద్వారా మనం ఇచ్చిన డేటా ప్రాసెస్ అయ్యేది ఇక్కడే! మెదడులో- సమాచారాన్ని గుర్తుంచుకునేదీ, విశ్లేషించేదీ- అనే రెండు రకాల విభాగాలున్నట్టే కంప్యూటర్‌లోనూ ఉంటాయి. విషయాన్ని దాచి ఉంచేది హార్డ్‌డిస్క్ అయితే, దాన్ని విశ్లేషించేది సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్. అసలు కంప్యూటర్ అంటే మానిటర్ కీబోర్డ్ కాదు. నిజానికి ఆ పదంద్వారా మనం సూచించేది సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌నే!

Arithmatic Logic Unit, Control Unit


**ASP.NET / VB.NET & SQL**



**TRAINING HIGHLIGHTS**

- Trainee Vacancies in ASP / VB.Net and SQL Server for Training in Live Projects.
- Training under the supervision of experienced Project Leaders and Faculty.
- Training program consisting theory and practicals.
- Assured Jobs for successful candidates.
- MCA, B.Tech & Degree Holders Eligible for Training Program.

HOSTEL FACILITY AVAILABLE AT EXTRA COST

FOR FULL DETAILS CONTACT IMMEDIATELY

DISCOUNTS OFFERED FOR MERIT STUDENTS

**APEX WEB SERVICES AND ONLINE EDUCATION PVT. LTD.**

P.No.766, Defence Colony, Sainikpuri (P.O)., Secunderabad - 500 094.

Ph: 040-2711 1721, 27100926., Mobile: 93969 10169, e-mail: apexsuresh@gmail.com

**Cell Address: సెల్ ఎడ్రస్**

స్ప్రెడ్‌షీట్ (Spreadsheet)ప్రోగ్రాములో నిలువు వరసల పేర్లు అక్షరాలుగానూ (A,B,C,D.... ఇలా), అడ్డువరసల పేర్లు అంకెలు గానూ (1,2,3,4.... ఇలా) ఉంటాయి. ఈ రెండింటి కలయిక ఆధారంగా ఏ సెల్ ఎక్కడుందో చెప్పవచ్చు. సెల్ పేరే సెల్ ఎడ్రస్‌ను సూచిస్తుంది. ఉదాహరణకి సెల్ పేరు A8 అయితే- అది A అనే నిలువు వరస (కాలమ్)లో 8వ అడ్డువరస (రో) లో ఉన్న సెల్ అని అర్థం అన్నమాట!




**Chat: చాట్**

చాట్ అంటే మామూలుగా పిచ్చాపాటీ కబుర్లు అని అర్థం. అయితే ఈ మామూలు అర్థంతోబాటు, ఇంటర్‌నెట్ వచ్చాక- కంప్యూటర్ నెట్‌వర్క్ ద్వారా ఇతర ప్రాంతాల వారితో సంభాషించడాన్ని చాట్ అనడం పరిపాటి అయింది. నిజానికి ఈ చాట్‌ని పూర్తిగా చెప్పాలంటే 'ఇంటర్‌నెట్ రిలే చాట్' అనాల్సి ఉంటుంది.

Voice Chat, Video Chat.



**Chip: చిప్**

సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లో ఉండే మైక్రోప్రాసెసర్ చిప్, కంప్యూటర్ సామర్థ్యాని కంతటికీ మూలకారణం. సిలి కాన్‌తో తయారయ్యే ఈ ప్రాసెసర్ చిప్‌నే సింపుల్‌గా 'చిప్' అనీ పిలుస్తారు.



**CIM: సిఐఎమ్**

Computer Integrated Manufacturing

**Coding: కోడింగ్**

సమాచారాన్ని బైనరీ డిజిట్స్ (సున్నా ఒకట్లు) లోకి మార్చే విధానాన్ని 'కోడింగ్' అంటారు.

**Coding Scheme: కోడింగ్ స్కీమ్**



సమాచారాన్ని బైనరీ డిజిట్స్ (సున్నా ఒకట్లు) లోకి మార్చే పద్ధతుల్లో రకాల్ని 'కోడింగ్ స్కీము'లంటారు. వీటిలో ముఖ్యమైనవి అస్కీ (ASCII), ఎబిసిడిక్ (EBCDIC), యునికోడ్ (Unicode).

**Coding System: కోడింగ్ సిస్టమ్**

Coding Scheme

**Commandline Interface: కమాండ్‌లైన్ ఇంటర్‌ఫేస్**

కమాండ్స్‌ను టైప్ చేయడం ద్వారా కంప్యూటర్‌ను ఆదేశించే ఒకరకం ఇంటర్‌ఫేస్ (Interface) ను 'కమాండ్‌లైన్ ఇంటర్‌ఫేస్' అంటారు. అయితే ఇది అంత ఆకర్షణీయంగా ఉండదు. దీనికి ఉదాహరణ డాస్ (DOS) ఆపరేటింగ్ సిస్టమ్.

Graphical user interface




**Computer Aided Designing: కంప్యూటర్ ఎయిడెడ్ డిజైనింగ్**

కంప్యూటర్ సాయంతో వివిధ యంత్రవిభాగాల నిర్మాణాల ఆకృతుల్ని రూపొందించవచ్చు. ఇంజనీర్లకూ, ఆర్కిటెక్ట్‌లకూ ఉపయోగపడే సౌకర్యం ఇది! దీన్నే షార్ట్‌కట్లో 'క్యాడ్' (CAD) అంటారు. ఆటో క్యాడ్ (Auto CAD) లాంటి సాఫ్ట్‌వేర్లు ఈ సౌకర్యాన్ని అందించేవే!



**Computer Aided Manufacturing:**

# D

**Desktop: డెస్క్‌టాప్**

హార్డ్ డిస్క్ (సాధారణంగా 'సి') లోని 'విండోస్' ఫోల్డర్లో ఉండే అంతర్గతమైన ఫోల్డర్ 'డెస్క్‌టాప్'! దీంట్లో ఉన్న ఫైల్స్ ఫోల్డర్లు మానిటర్ మీద నేరుగా కనిపిస్తాయి.



### Data base file: డేటాబేస్ ఫైల్

విశ్లేషణకు తగిన విధంగా ఏర్పడి ఉండే సమాచారం 'డేటా బేస్'. వీటిని రూపొందించే సాఫ్ట్‌వేర్లు ఉన్నాయి. వాటిద్వారా రూపొందించే డేటాబేస్‌ల్ని డేటాబేస్ ఫైల్స్‌గా వ్యవహరిస్తారు. ఎమ్ఎస్-యాక్సెస్, ఫాక్స్‌ప్రో లాంటి ప్రోగ్రాములతో డేటాబేస్ ఫైల్స్‌ను రూపొందించవచ్చు.



### Defragging: డిఫ్రాగింగ్



దీన్నే డిఫ్రాగ్మెంటేషన్ (Defragmentation) అని అంటారు. హార్డ్ డిస్క్‌లో ఒక ఫైల్- ఒకచోటే ఉండాలని లేదు. ముక్కలుగా అనేకచోట్ల ఉండ వచ్చు. అలా కాకుం డా సంబంధిత ఫైల్స్ ను ఒక చోటికి చేర్చడం కోసం హార్డ్‌డిస్క్ లోని మొత్తం ఫైళ్లను ఓ క్రమపద్ధతిలో అమరుస్తారు. ఇదే డిఫ్రాగింగ్. ఇందువల్ల డిస్క్ స్పేస్ కలిసొస్తుంది. పనిలో వేగమూ పెరుగుతుంది. అలమారులో చిందరవందరగా పడిఉన్న పుస్తకాల్ని దస్త్రాలుగా ఒక్కలో పెట్టడం లాంటిదే డిఫ్రాగ్మెంటేషన్!

### Dialog Box: డయొలాగ్ బాక్స్




గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్ కలిగిన ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో (ఉదా: విండోస్) సాఫ్ట్‌వేర్‌తో పనిచేసేటప్పుడు- యూజర్ నుంచి కమాండ్‌ను కోరుతూ సమాచారం కలిగిన విండోలు తరచు ప్రత్యక్షమవుతుంటాయి. వీటినే 'డయొలాగ్ బాక్స్‌లం'టారు. సాధారణంగా ఈ డయొలాగ్ బాక్స్‌లు OK, Cancel, Yes, No లాంటి బటన్స్‌ను కలిగి ఉంటాయి.

### Digital Video Editor: డిజిటల్ వీడియో ఎడిటర్



మల్టీమీడియా రంగంలో మంచి డిమాండ్ ఉన్న ఉద్యోగం ఇది. డిజిటల్ రూపంలోని వీడియోల్ని కలపడం, ఎడిట్ చేయడం, సౌండ్స్ జతచేయడం, ఎఫెక్ట్స్ ఇవ్వడం లాంటివి ఈ పనిలో భాగాలు. వీటికి నైపుణ్యం, సృజనాత్మకత అవసరం.




# E

### EBCDIC: ఎబిసిడిక్




అక్షరాల్నీ అంకెల్నీ సింబల్స్‌నీ అన్నిటినీ బైనరీ పద్ధతిలో (సున్నా ఒకట్లలో) చెప్పేందుకు వాడే కోడ్ స్కీముల్లో ఇదీ ఒకటి. ఉదాహరణకి దీంట్లో A అక్షరాన్ని 1100 0001 గా సూచిస్తారు.

ASCII, Unicode

### Edutainment: ఎడ్యుటైన్‌మెంట్

ఎడ్యుకేషన్ (విద్య) ఎంటర్‌టైన్‌మెంట్ (వినోదం) అనే రెండింటినీ కలిపి ఇప్పుడు 'ఎడ్యుటైన్‌మెంట్' అనే కొత్త కాన్సెప్ట్‌ను రూపొందించారు. పిల్లల్ని ఊదరగొట్టడం కాకుండా వినోదం కలిగిస్తూ చదువునేర్పడం-కంప్యూటర్ల ద్వారా సాధ్యమవుతోంది. ముఖ్యంగా మల్టీమీడియా (Multimedia) విభాగం ఎడ్యుటైన్‌మెంట్‌కి ఊపిరి పోస్తోంది. ఆటలూ విద్యా కలగలిపిన ఎడ్యుటైన్‌మెంట్ సీడీలు నిత్యం ఎన్నో రూపొందుతున్నాయి.




### Electronic Mail: ఎలక్ట్రానిక్ మెయిల్

దీన్నే సర్వసాధారణంగా 'ఇ-మెయిల్' (E-mail) అంటారు. కంప్యూటర్ నెట్‌వర్క్‌ల ద్వారా ఒకరికొకరు ఉత్తరాల్నీ ఫైల్స్‌నూ క్షణాల్లో పంపుకోగలిగే అవకాశాన్ని ఇ-మెయిల్ అనవచ్చు. అయితే ఇప్పుడు ఇ-మెయిల్ అనగానే ఇంటర్‌నెట్ (Internet) ద్వారా వినియోగించుకోగలిగే ఇ-మెయిలే అని అర్థం చెప్పుకోవాలి. ఇ-మెయిల్ వచ్చాక మామూలు పోస్టల్ మెయిల్‌ని నత్తనడకగా- 'స్నెయిల్ మెయిల్'గా పిలుస్తున్నారు అమెరికన్లు.




### E -mail client: ఇ-మెయిల్ క్లయింట్

ఇ-మెయిల్ అందుకునేందుకూ పంపేందుకూ ఉపయోగపడే 'సాఫ్ట్‌వేర్' ఇ-మెయిల్ క్లయింట్ అంటారు. ఔట్‌లుక్ ఎక్స్‌ప్రెస్, యుడోరా (ప్రొ) నెట్‌స్కేప్ మెయిల్-లాంటివన్నీ ఇ-మెయిల్ క్లయింట్సే! సాధారణంగా ఇ-మెయిల్ క్లయింట్స్‌లో ఎడ్రస్‌బుక్, మెయిల్‌ను వడపోసే ఫిల్టర్లు వగైరా సౌకర్యాలు అదనంగా ఉంటాయి.



# F

### Fancy Mice: ఫ్యాన్సీ మైస్



మామూలుగా ఉండే ఆకారాలతో కాకుండా పిల్లలకోసం, పెద్దలకోసం వింత వింత ఆకృతుల్లో వెరైటీ సౌకర్యాలతో ఆకర్షణీయంగా రూపొందే మౌస్‌ల్ని 'ఫ్యాన్సీ మైస్' అంటారు. (మౌస్‌కి బహువచనం మైస్)

### Favourites folder: ఫేవరేట్స్ ఫోల్డర్



ఇంటర్‌నెట్ (Internet)ను చూసేందుకు ఉపయోగపడే బ్రౌజర్ (ఇంటర్ నెట్ ఎక్స్‌ప్లోరర్)లో మనకు నచ్చిన వెబ్‌సైట్ల జాబితాను ఒక ఫోల్డర్లో దాచుకునే వీలుంది. ఆ ఫోల్డర్‌నే ఫేవరేట్స్ ఫోల్డర్ అంటాం. మన ఫేవరేట్ వెబ్‌సైట్లు చూడాలంటే వాటి వెబ్ ఎడ్రస్సులు టైప్ చేయాల్సిన పనిలేదు. దాచిన జాబితాలో సైట్ మీద క్లిక్ చేస్తేచాలు. (మరో బ్రౌజర్ అయిన నెట్ స్కేప్ నావిగేటర్ (Netscape Navigator) లో ఫేవరేట్స్ ఫోల్డర్ అనేక 'బుక్ మార్క్స్' పేరుతో దర్శన మిస్తుంది.

**Fiber-Optic Cable: ఫైబర్ ఆప్టిక్ కేబుల్**



గాజులాంటి పదార్థంతో తయారై, ఎంతో సామర్థ్యంతో అతి సున్నితమైన కాంతి బేధాల్ని కూడా గ్రహించి ఎంతో ఎక్కువ డేటాను మోసుకుపోగల ఒక రకం నెట్‌వర్క్ కేబుల్ - ఫైబర్- ఆప్టిక్ కేబుల్.

Twisted-pair, Coaxial Cable

# G

**Gif Animation: జిఫ్ యానిమేషన్**

కొన్ని చిత్రాల్ని కలిపి అవి వరసగా మారుతుండేలా చూపే 'యానిమేషన్' ఇది. ఈ యానిమేషన్లు జిఫ్ (gif) అనే ఎక్స్‌టెన్షన్‌ను కలిగి ఉంటాయి. కదలని మామూలు జిఫ్‌లకు gif అనే ఎక్స్‌టెన్షనే ఉంటుంది. కానీ యానిమేటెడ్ జిఫ్‌లకీ, మామూలు జిఫ్‌లకీ తేడా ఉంది.




**Graphical Browser: గ్రాఫికల్ బ్రౌజర్**

ఇంటర్‌నెట్‌ను చూసేందుకు ఉపయోగపడే బ్రౌజర్ సాఫ్ట్‌వేర్లలో పాతతరంవి. (ఉదా: Lynx) గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉండేవి కావు. అవి కేవలం టెక్స్ట్‌ను మాత్రమే చూపగలిగేవి. బొమ్మల్నీ, అక్షరాల్నీ అన్నిటినీ చూపగల నేటితరం బ్రౌజర్లను గ్రాఫికల్ బ్రౌజర్లంటారు.




**Graphic Designer: గ్రాఫిక్ డిజైనర్**

మల్టీమీడియా విభాగానికి చెందిన ఉద్యోగం ఇది. గొప్ప గొప్ప గ్రాఫిక్ చిత్రాలు రూపొందించగలవారికి కంప్యూటర్ రంగంలో ఎంతో డిమాండ్ ఉంది.

# H

**Handheld Scanner: హాండ్‌హెల్డ్ స్కానర్**



చిన్నచిన్న బొమ్మల్నీ కొద్దిపాటి అక్షరాల్నీ స్కాన్ చేయడానికి వాడే చిన్నస్థాయి స్కానర్ ఇది. దీన్ని చేత్తో పట్టుకుని బొమ్మమీద కదిలిస్తూ స్కాన్ చేస్తారు.

**Half Duplex Transmission: హాఫ్ డూప్లెక్స్ ట్రాన్స్‌మిషన్**

నెట్‌వర్క్‌ల్లో కంప్యూటర్నించి కంప్యూటర్‌కి సమాచారం పంపించేటప్పుడు ఆ సమాచార వినియోగ విధానాల్లో కొన్ని రకాలుంటాయి. వాటిలో ఒకటి- హాఫ్ డూప్లెక్స్ ట్రాన్స్‌మిషన్. ఇందులో అటున్న కంప్యూటర్, ఇటున్న కంప్యూటర్ - రెండూ సమాచారాన్ని పంపగలవు. అందుకోగలవు. కానీ ఒకే సమయంలో రెండు పనుల్నీ చేయలేవు. 'వాకీటాకీ'లో-చెప్పాల్సింది చెప్పి, 'ఓవర్'




అన్నాక అవతలివాళ్లు చెప్పడం ప్రారంభిస్తారు. అలాంటిదిది.

Simplex Transmission, Full Duplex Transmission.

**Hibernation: హైబర్నేషన్**

విండోస్ మిలినియం ఎడిషన్ (Windows Me) ఆపరేటింగ్ సిస్టమ్‌లో కొత్తగా ఏర్పడ్డ సౌకర్యం ఇది. కంప్యూటర్‌ని షట్ డౌన్ చేసేటప్పుడు 'హైబర్నేట్' స్థితిలో ఉంచితే, తెరచి ఉన్న ఫైళ్లన్నిటినీ కంప్యూటరే సేవ్ చేస్తుంది. అంతేకాదు, ప్రోగ్రాముల్ని క్లోజ్ చేసి కంప్యూటర్‌ని ఆఫ్ చేస్తుంది. తిరిగి కంప్యూటర్‌ని ఆన్ చేసినప్పుడు-ఆఫ్ చేసినప్పుడు తెరమీద ఏ స్థితి ఉందో-దాదాపు అదే స్థితి ప్రత్యక్షమవుతుంది.



**Hacker: హ్యాకర్**

కంప్యూటర్‌ని పూర్తిస్థాయిలో ఉపయోగించి, నెట్‌వర్క్‌ల్లో ఎవరూ చొరబడలేని స్థానాల్లోకి చొరబడి, సమాచారాన్ని గ్రహించే సామర్థ్యం ఉన్న వ్యక్తిని 'హ్యాకర్' అంటారు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ల్లోనూ నెట్‌వర్క్‌ల్లోనూ ఉండే లోపాల్ని గ్రహించడానికి హ్యాకర్ల చర్యలే కారణమవుతుంటాయి. నిజానికి హ్యాకర్ అన్నది మంచి అర్థంలో వాడాల్సిన పదమే అయినా, ఇతరుల సమాచారంలోకి చొరబడే అలవాటువల్ల కంప్యూటర్ నేరస్తుల్ని కూడా 'హ్యాకర్'లనడం ఇటీవల పరిపాటి అయింది.

**Hierarchical Network: హైయరార్కికల్ నెట్‌వర్క్**

పెద్ద కంప్యూటర్లకు చిన్న కంప్యూటర్లనూ, వాటికి మరింత చిన్నస్థాయి కంప్యూటర్లనూ అనుసంధానించే నెట్‌వర్క్‌ని 'హైయరార్కికల్ నెట్‌వర్క్' అంటారు. ఉదాహరణకి మెయిన్ ఫ్రేమ్ కంప్యూటర్‌కి దానికంటే చిన్న స్థాయిదైన మినీ కంప్యూటర్లనూ, వాటికి అంతకంటే చిన్నవైన మైక్రో కంప్యూటర్లనూ అనుసంధానించడం అన్నమాట.




Bus Network

# I

**Infrared Technology: ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ**



మామూలు కాంతికి అవతల- వేరే తరంగ దైర్ఘ్యాల్ని కలిగి ఉండే కిరణాలు పరారుణ కిరణాలు! ఈ ఇన్‌ఫ్రారెడ్ కిరణాల సాయంతో సమాచారాన్ని పంపే పద్ధతిని 'ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ' అంటారు. రిమోట్ కంట్రోల్ ద్వారా టీవీని అదుపుచేసే సాంకేతిక పద్ధతి ఇదే!

**Icon: ఐకన్**

గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్ (GUI - గుయీ) కలిగిన విండోస్-95, విండోస్-98, విండోస్ 2000 లాంటి ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో ఫైల్, ఫోల్డర్, లేదా ప్రోగ్రామ్‌ని సూచించే చిన్న చిన్న బొమ్మలు కంప్యూటర్ తెరమీద కనిపిస్తుంటాయి. వీటినే 'ఐకన్స్' అంటారు. ఈ ఐకన్స్ కూడా ప్రత్యేకమైన ఫైల్స్. ఇవి .ICO అనే ఫైల్ ఎక్స్‌టెన్షన్‌ను కలిగి ఉంటాయి.




**Interactive Multimedia: ఇంటరాక్టివ్ మల్టీమీడియా**

ఇంటర్‌నెట్‌లోనూ మల్టీమీడియా కాంపాక్ట్‌డిస్కుల్లోనూ- వివిధ లింకుల మీద క్లిక్ చేసినప్పుడు సంబంధిత ఫైల్ ఓపెన్ అవుతుంది. ఈ ఫైల్ టెక్స్ట్ కావచ్చు, చిత్రం కావచ్చు, వీడియో కావచ్చు. యూజర్ తన ఇష్టాన్నిబట్టి ఎంపిక చేసుకునే సౌకర్యం (ఇంటరాక్టివిటీ) కలిగిన వివిధ రకాల ఈ సమాచార సముదాయ విభాగాన్ని 'ఇంటరాక్టివ్ మల్టీమీడియా' అంటాం.

**Illustrator: ఇల్లస్ట్రేటర్**

కంప్యూటర్ సాయంతో చిత్రాలు, గ్రాఫులు గీసేందుకు ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌ను 'ఇల్లస్ట్రేటర్' అంటారు. గీతల్ని ఎలా కావాలంటే అలా వంపులు తిప్పే అవకాశం ఉండే 'వెక్టార్ గ్రాఫిక్స్' కారణంగా ఈ




సాఫ్ట్‌వేర్లతో సులువుగా మంచి బొమ్మలు గీయవచ్చు. ఎడోబ్ ఇల్లస్ట్రేటర్, కోరల్ డ్రా, మాక్రో మీడియా, ఫ్రీహ్యాండ్ లాంటివి ఈ రకం సాఫ్ట్‌వేర్లే.

**Interactive CD: ఇంటరాక్టివ్ సీడీ**

కావలసిన సమాచారాన్ని క్లిక్ చేయడం ద్వారా ఎంపిక చేసుకుని చూసే విధంగా 'ఇంటరాక్టివిటీ' కలిగి రూపొందిన కాంపాక్ట్‌డిస్క్‌ల్ని 'ఇంటరాక్టివ్‌సీడీ'లంటారు. ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్న మల్టీమీడియా సీడీలన్నీ ఇంటరాక్టివ్ సీడీలే! వీటిలో వివిధ లింకుల




మీద క్లిక్‌చేసి టెక్స్ట్, చిత్రాలు, వీడియో- ఇలా వివిధ రూపాల్లోని సమాచారాన్ని పొందవచ్చు. ఖరీదైన ఎన్‌సైక్లోపీడియా సీడీలు అన్నీ ఇంటరాక్టివ్‌గానే ఉంటున్నాయిప్పుడు.

# J

**JAVA: జావా**




ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ (OOP) కు చెందిన ఓ ప్రసిద్ధ ప్రోగ్రా మింగ్ భాష 'జావా'. సన్‌మైక్రోసిస్టమ్స్ వాళ్లు దీన్ని తయారు చేశారు. ఇది సి++ (సిప్లస్‌ప్లస్)ను పోలి ఉంటుంది. ఇది అనేకరకాల కంప్యూటర్ల మీద పని చేయగల భాష. వెబ్‌బ్రౌజర్‌తో బాటు లభించే జావా ఇంటర్‌ప్రిటర్ సాయంతో చిన్న చిన్న జావా ప్రోగ్రాములు పనిచేస్తాయి. ఇంటర్‌నెట్ వినియోగంలో జావాప్రోగ్రాములకు ఎంతో కీలకస్థానం ఉంది.

**జాయింట్ ఫొటోగ్రాఫిక్ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్**



దీన్నే షార్ట్‌కట్లో 'జెపెగ్' అంటారు. గ్రాఫిక్ (చిత్రాల) ఫైల్ రకాలలో ఇది ఓ ముఖ్యమైన రకం. ఎన్నో రంగుల్ని చూప గల సంక్షిప్తమైన ఫార్మాట్ ఇది. ఫైల్ మెమొరీ కూడా తక్కువ అవుతుంది. అందువల్ల ఇంటర్ నెట్లో వాడే అధికభాగం నాణ్యత గల చిత్రాలన్నీ ఈ ఫార్మాట్‌లోనే ఉంటాయి. దీన్ని షార్ట్‌కట్లో జెపిఇజి (JPEG) అని కాక 'జెపెగ్' అని పలుకుతారు.

**Juke box: జ్యూక్‌బాక్స్**

అనేక సీడీ (CD)ల్ని వరసగా ప్లే చేయగలిగే పరికరాన్ని 'జ్యూక్‌బాక్స్' అంటారు. వివిధ సీడీల్లోంచి పాటల్ని ఏర్చి కూర్చి ప్లే లిస్టు (playlist)లుగా అమర్చి వాడుకోగలిగే వీలుకల్పించే సాఫ్ట్‌వేర్‌ని కూడా 'జ్యూక్‌బాక్స్ సాఫ్ట్‌వేర్' అంటారు.




**Joy Pad: జోయ్ ప్యాడ్**



కంప్యూటర్‌లో గేమ్స్ ఆడేటప్పుడు బొమ్మలు తెరమీద కదలాడేందుకు తగిన కమాండ్లు ఇవ్వడానికి రెండు మూడు బటన్స్ ఉండే మౌస్ ఏంతమాత్రం సరిపోదు. అందుకే అనేక బటన్స్ కలిగి ఉండే జోయ్‌ప్యాడ్స్‌ను వాడతారు. ఇవి రకరకాల రంగులతో ఆకర్షణీయంగా ఉంటాయి. కొన్ని జోయ్ ప్యాడ్‌లలో చేత్తోపట్టుకుని కదిపే వీలుండే 'జోయ్‌స్టిక్' (Joy Stick) కూడా కలిసి ఉంటుంది. టీవీ గేముల్లో వాడే గేమ్‌ప్యాడ్లాంటివే జోయ్‌ప్యాడ్‌లు కూడా!

**JPG: జెపిజి - జెపెగ్**

గ్రాఫిక్ చిత్రాల ప్రముఖ ఫార్మాట్ జెపెగ్(jpeg)నే జెపిజి (jpg)గా రాస్తారు. ఫైల్ ఎటువంటిదో సూచించే చివరి (ఎక్స్‌టెన్షన్) అక్షరాలు మూడు మాత్రమే కాబట్టి jpegలో ఇని తొలగించి jpg రాస్తారు.

Joint Photographic Experts Group

# K

**Key Board: కీ బోర్డ్**

కంప్యూటర్‌కు ఇన్‌పుట్‌నందించే ముఖ్యపరికరం కీ బోర్డ్. దీంట్లో ఎన్నెన్నో రకాలు, అదనపు సౌకర్యాలు కలిగినవీ ఉన్నాయి.



**Kilo Byte: కిలోబైట్**

దీన్నే షార్ట్‌కట్లో కెబి(KB) అనీ, సింపుల్‌గా(K) అనీ అంటారు. 1024 బైట్ల సమాచారం ఒక కిలోబైట్ అవుతుంది. సాధారణంగా చిన్నస్థాయి నుంచి ఓ మాదిరి టెక్స్ట్‌ఫైల్స్, జెపెగ్, జిఫ్‌లాంటి ఫార్మాట్లున్న చిత్రాలు, చిన్నస్థాయి జిఫ్‌యానిమేషన్ల ఫైల్ మెమొరీ- కొన్ని వందల కిలోబైట్లకు మించదు.




**Knowledge Management System: నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్**

వివిధ ఉద్యోగులచేత వివిధరకాలవిజ్ఞానాన్ని సేకరింప జేస్తూ, దాన్ని అందరికీ అందుబాటులో ఉంచే సమాచార వ్యవస్థని 'నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' అంటారు.

**Knowledge Work System: నాలెడ్జ్ సిస్టమ్**

దీన్నే ఎక్స్‌పర్ట్ సిస్టమ్ (Expert System) అనీ అంటారు. ఒక ప్రత్యేకరంగంలో వివిధరకాల సమాచారాన్ని కలిగి ఉండి, దాన్ని విశ్లేషించే సామర్థ్యం కలిగి ఉండి, ఓ అనుభవజ్ఞుడిలా సలహాలివ్వగలిగే ఉన్నత స్థాయి సాఫ్ట్‌వేర్‌ని 'నాలెడ్జ్‌వర్క్ సిస్టమ్' అంటారు. 'ఆయిల్ స్పిల్ ఎడ్వైజర్' లాంటి సాఫ్ట్‌వేర్‌లను దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

**Kbps: కెబిపిఎస్**

'కిలోబిట్స్ పర్ సెకండ్'నే షార్ట్‌కట్లో 'కెబిపిఎస్' అంటారు. సెకనుకు 1024 బైట్ల సమాచారం ప్రయాణం చేయగలిగే వేగం ఇది.

# L

**Laptop: ల్యాప్‌టాప్**

మొబైల్ కంప్యూటర్లలో హెచ్చుస్థాయి కంప్యూటర్ ఇది. ఒడిలో ఇమిడేంత ఉండడం వల్ల దీన్ని 'ల్యాప్‌టాప్ కంప్యూటర్' అనీ సింపుల్‌గా 'ల్యాప్‌టాప్' అనీ అంటారు. సి.పి.యు, మానిటర్, కీ బోర్డు అన్నీ కలిసి చిన్న సూట్‌కేస్‌లా ఒకచోట ఇమిడిపోయి, ఎక్కడికైనా తీసుకుపోగలిగే ఈ ల్యాప్‌టాప్‌లు 8 నుంచి 10 పౌండ్లు (కిలోల్లో దాదాపు మూడున్నర నుంచి నాలుగున్నర) బరువుంటాయి. బ్యాటరీతో పని చేస్తాయి.



**Layer: లేయర్**



కంప్యూటర్ నెట్‌వర్క్‌ల్లో వివిధ పనుల్ని 'ప్రొటోకాల్స్' అనే సమాచార వినియోగ విధానాలు నిర్వహిస్తాయి. సమాచార పద్ధతుల్ని బట్టి నెట్‌వర్క్‌ల్లో ఏర్పడే ఈ స్థాయీ భేదాల్ని 'లేయర్స్' అంటారు. ఒక్కో లేయర్‌లోని ఫంక్షన్లను కొన్ని ప్రత్యేకమైన ప్రొటోకాల్స్ నిర్వహిస్తాయి. నెట్‌వర్క్‌ల్లో ఉండే ఏడు రకాల లేయర్స్ ఇవీ: 1. ఫిజికల్ లేయర్ 2. డేటా లింక్ లేయర్ 3. నెట్‌వర్క్ లేయర్ 4. ట్రాన్స్‌పోర్ట్ లేయర్ 5. ప్రెజెంటేషన్ లేయర్ 6. అప్లికేషన్ లేయర్. ఉదాహరణకి ఫిజికల్ లేయర్ స్థాయిలో- ఫలానా రకం కేబుల్ ద్వారా సమాచారం ఎలాంటి సిగ్నల్స్ రూపంలో ప్రయాణించాలి అనేదాన్ని ప్రొటోకాల్స్ నిర్ణయిస్తాయి.

★ ఫొటోషాప్‌లాంటి ఇమేజ్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లలోనూ, 'ఫ్లాష్'లాంటి యానిమేషన్ సాఫ్ట్‌వేర్లలోనూ, పనిలో సౌలభ్యంకోసం అనేక చిత్రాల్నీ యానిమేషన్లనీ ఒకదానిపై ఒకటిగా అమర్చి ఉంచుతారు. పారల్లాంటి ఈ వరసల్నీ 'లేయర్స్' అనే అంటారు. లేయర్ల కారణంగా చిత్రాల్లో యానిమేషన్లలో ప్రతి విభాగం విడిగా ఉండడం వల్ల - దేంట్లోనైనా సులువుగా మార్పులు చేసుకోవచ్చు.

**లేయర్ మాస్క్**

'ఫొటోషాప్' లాంటి ఇమేజ్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లలో చిత్రాల్ని వివిధ లేయర్లలో ఉంచుతారు. ఒక చిత్రంలోని కొంత భాగాన్ని కనిపించ కుండా చేయడానికి దానికి ఆ భాగం వరకూ ముసుగు లాంటిది వేయవచ్చు. దీన్నే 'లేయర్ మాస్క్' అంటారు. ఈ మాస్క్ చిత్రంతో కలిసి ఉంటుంది. అవసరమైతే వాటిమధ్య లింక్‌ను తొలగించవచ్చు. బొమ్మను పూర్తిగా తుడిచివేయవలసిన అవసరం లేకుండానే కొంత భాగాన్ని అదృశ్యం చేయడానికి మాస్క్ ఉపయోగపడుతుంది.




Layer Lock

**Left Button: లెఫ్ట్ బటన్**




విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ కోసం వాడే 'మౌస్' (mouse) లో ఒకటికి మించి బటన్స్ ఉంటాయి. వాటిలో ఎడమ వైపుండే బటన్‌ను 'లెఫ్ట్ బటన్' అంటారు. అత్యధిక అవసరాలకి లెఫ్ట్ బటన్‌నే క్లిక్ చేస్తారు.

**Lay Out: లే అవుట్**

డెస్క్‌టాప్ పబ్లిషింగ్ (డీటీపీ)లో పేజీల్ని తయారుచేసే టప్పుడు. పేజ్ లేదా పుస్తకంలోఅక్షరాల్నీ బొమ్మల్నీ అందంగా ఉండేలా- ఓ క్రమ పద్ధతిలో అమర్చి ఉంచుతారు. ఈ విధమైన అమరికనే 'లే అవుట్' అంటారు.

DTP

**Legend: లెజెండ్**

గ్రాఫుల్లో బార్లనీ గీతల్నీ బొమ్మల్నీ రకరకాల రంగుల్లో చూపుతారు. వాటిలో ఏ రంగు ఏ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తుందో తెలిపే సూచిక/పట్టికనే లెజెండ్ అంటాం. 'ఎక్సెల్' లాంటి సాఫ్ట్‌వేర్లు- చార్ట్‌లు గీసేటప్పుడు ఆటోమేటిగ్గా లెజెండ్‌నూ అందిస్తాయి.




**List Server: లిస్ట్ సర్వర్**

దీనిని 'మెయిలింగ్ లిస్ట్' (Mailing List) అనీ అంటారు. ఇంటర్‌నెట్‌లో కొన్ని ప్రత్యేక విషయాలమీద ఆసక్తి కలిగిన వ్యక్తులు కొన్ని బృందాలుగా ఏర్పడి ఉంటారు. ఒక గ్రూప్‌లో ప్రతి ఒక్కరూ ఇ-మెయిల్ ద్వారా రాసిన విషయం, ఆ గ్రూపులోని ప్రతి ఒక్కరికీ చేరుతుంది. తద్వారా చర్చలూ, సందేహాలూ, ప్రశ్నలూ, జవాబులూ నడుస్తాయి. ఒక ఉత్తరాన్ని ఒకరికి కాకుండా, ఆ జాబితా (లిస్ట్)లోని అందరికీ అందజేసే (సర్వ్ చేసే) ఈ ప్రోగ్రామ్‌నే 'లిస్ట్ సర్వర్' అంటారు.

**Linux: లినక్స్**

ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో కొత్త తరానికి చెందినది లినక్స్. యునిక్స్ ఆధారంగా రూపొందిన ఈ ఆపరేటింగ్ సిస్టమ్ భవిష్యత్తులో విండోస్‌కు కూడా పోటీ కాగలదని కొందరు భావిస్తున్నారు. అయితే దీనికి ఇంకా అంతటి శక్తి చేకూరలేదు. అన్నిటికంటే ముఖ్యమైన విషయం- ఇది ఉచితంగా లభించేది కావడం.




# M

**Mac: మ్యాక్**



యాపిల్ మాకింతోష్ కంప్యూటర్‌ని షార్ట్‌కట్లో 'మ్యాక్' అంటారు. మ్యాక్ కంప్యూటర్లలో మ్యాకింతోష్ వాడే ఆపరేటింగ్ సిస్టమ్‌ని కూడా షార్ట్‌కట్లో 'మ్యాక్ ఓఎస్' అనీ, 'మ్యాక్' అనీ అనడం వాడుకలో ఉంది.

**Mac OS:**

యాపిల్ మ్యాకింతోష్ కంప్యూటర్లలో వాడే ఆపరేటింగ్ సిస్టమ్ 'మ్యాక్ ఓఎస్'. ఐబిఎమ్ కంప్యూటర్ల ప్రాథమిక ఆపరేటింగ్ సిస్టమ్ అయిన డాస్ (DOS) కీ Mac OS కీ మౌలికంగా భేదాలున్నాయి. అందుకే మ్యాక్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే సాఫ్ట్‌వేర్లు డాస్/విండోస్ ప్లాట్‌ఫాంలపైనా, డాస్/విండోస్ అప్లికేషన్లు మ్యాక్ ఓఎస్ తోనూ పనిచేయవు. బొమ్మలూ ఐకన్లూ ఉండే 'గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్' కలిగిన మొట్టమొదటి ఆపరేటింగ్ సిస్టమ్ మ్యాక్ ఓఎస్సే. నేర్చుకోవడానికి ఎంతో సులువైన ఓఎస్ అని దీనికి పేరు. విండోస్, ఓఎస్/2 లాంటి ఆపరేటింగ్ సిస్టమ్స్ అన్నీ మ్యాక్‌ను అనుకరించి రూపొందినవేనంటారు.



**Macromedia: మ్యాక్రోమీడియా**

ప్రపంచ ప్రసిద్ధ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో 'మ్యాక్రోమీడియా' ఒకటి. ప్రసిద్ధ యానిమేషన్ సాఫ్ట్‌వేర్ 'ఫ్లాష్', వెబ్ డిజైనింగ్ సాఫ్ట్‌వేర్ 'డ్రీమ్ వీవర్', సీడీ ఆథరింగ్ సాఫ్ట్‌వేర్ 'డైరెక్టర్'- మొదలైనవి మ్యాక్రోమీడియా సంస్థ ఉత్పత్తులే!

**Mail Merge: మెయిల్ మెర్జ్**

వర్డ్ ప్రాసెసర్ సాఫ్ట్‌వేర్లలో ఉండే ప్రత్యేక సదుపాయం 'మెయిల్ మెర్జ్' . సాధారణంగా ఆఫీసుల్లో ఒకే ఉత్తరాన్ని అనేకమందికి రాయాల్సి ఉంటుంది. అప్పుడు ఈ సదుపాయం ఉపయోగపడుతుంది. మెయిన్ డాక్యుమెంట్‌నూ, వివిధ ఎడ్రస్‌లున్న ఫైల్‌నూ అందజేస్తే- ఒక్కో డాక్యుమెంట్ కాపీని, దాంట్లోని ఒక్కో ఎడ్రస్‌తో కలిపి ప్రింట్ చేయగలగడం నేటి వర్డ్ ప్రాసెసర్ల ప్రత్యేకత. ఉత్తరాల్ని ఇలా చిరునామాల్తో కలుపుతుంది కాబట్టి ఈ సౌకర్యాన్ని 'మెయిల్ మెర్జ్' అంటారు.




**Male Port: మేల్ పోర్ట్**

కంప్యూటర్ పోర్టుల్లో (ప్లగ్ సాకెట్ల లాంటివివి) పిన్స్ బయటకు పొడుచుకు వచ్చిన పోర్ట్‌ను 'మేల్ పోర్ట్' అంటారు.



**Mask Variable: మాస్క్ వేరియబుల్**

కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో వేరియబుల్స్ బిట్స్ రూపంలో ఉంటాయి. వేరియబుల్ తన పనిని ఉన్నదున్నట్లు చేయకుండా, దానిలోని కొన్ని బిట్స్ మీద ప్రభావం చూపి, తద్వారా దాని పనిని కావలసినట్లు మార్చే, పరిమితం చేసే అవకాశం ఉంది. ఇలా కొన్ని బిట్స్ పనిని దారిమళ్లించే వేరియబుల్‌ని 'మాస్క్ వేరియబుల్' అంటారు. ఇది వేరియబుల్ పనిని కొంతవరకూ వడ బోస్తుందని చెప్పవచ్చు.




**Micro Fiche: మైక్రో ఫిషె**

కంప్యూటర్ ద్వారా పొందిన అవుట్ పుట్ సమాచారాన్ని సూక్ష్మరూపంలో భద్రపరిచే సూక్ష్మమైన ఫిల్మ్‌లాంటిది మైక్రోఫిషె. 4x6 అంగు ళాల పరిమాణంలో ఉండే ఈ ఫిల్మ్‌లమీద చిత్రాన్ని భద్రపరచి ఉంచుతారు. మైక్రోఫిషె/ మైక్రోఫిల్మ్‌ని వాడుకలో కామ్(COM కంప్యూటర్ అవుట్‌పుట్ మైక్రో ఫిషె/ఫిల్మ్) అంటారు. ఇవి సెకండరీ స్టోరేజ్ పరికరాలే అయినా అవుట్‌పుట్ పరికరాలుగానూ లెక్కకు వస్తాయి.



**Microsoft Network: మైక్రోసాఫ్ట్ నెట్‌వర్క్**

దీన్ని షార్ట్‌కట్లో 'ఎమ్ఎస్ఎన్' అంటారు. మైక్రోసాఫ్ట్ సంస్థ ఉత్పత్తులన్నిటికీ సంబంధించిన సమాచారానికి ఇది కేంద్రం. ఇంటర్‌నెట్లో సంబంధిత వెబ్‌సైట్ అడ్రస్‌తో లభిస్తుంది. (www.msn.com) ప్రపంచ ప్రసిద్ధ వెబ్-బేస్డ్ ఇ-మెయిల్ 'హాట్‌మెయిల్' కు కూడా ఎమ్ఎస్ఎన్ వెబ్‌సైట్ నుండి చేరవచ్చు. MSN నుంచి ప్రపంచంలోని వివిధ దేశాలవారితో అనేక ఆన్‌లైన్ గేమ్స్ ఆడే అవకాశమూ ఉంది.



# N

## Network Database: నెట్‌వర్క్ డేటాబేస్

డేటాబేస్‌ల అమరికల్లో ఒక రకం 'నెట్‌వర్క్ డేటాబేస్'. దీంట్లో ఒక విభాగానికి ఒకటికి మించి లింకులుండే అవకాశం ఉంది. అందువల్ల సమాచార విశ్లేషణ అనేక మార్గాల్లో సాధ్యమవుతుంది.




## Network Operating System: నెట్‌వర్క్ ఆపరేటింగ్ సిస్టమ్

నెట్‌వర్కింగ్ అవసరాలకోసం ప్రత్యేకమైన కెర్నల్ (Kernel) తో రూపొందే బలమైన ఆపరేటింగ్ సిస్టమ్‌ను 'నెట్‌వర్కింగ్ ఆపరేటింగ్ సిస్టమ్' అని, షార్ట్‌కట్లో ఎన్ఒఎస్ (NOS) అని అంటారు. నావెల్ నెట్‌వేర్, విండోస్ NT, విండోస్ XP ప్రొఫెషనల్, యునిక్స్, లినక్స్ లాంటివి నెట్‌వర్కింగ్ ఆపరేటింగ్ సిస్టమ్స్.




## Neural Circuit: న్యూరల్ సర్క్యూట్

మెదడులోని నరాల అమరికను అనుకరిస్తూ రూపొందించిన మైక్రోప్రాసెసర్ చిప్ సర్క్యూట్‌ను 'న్యూరల్ సర్క్యూట్' అంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ రంగాల్లో వీటికెంతో ప్రాముఖ్యం ఉంది.

AI, Robotics



## Note Pad: నోట్‌ప్యాడ్




సాధారణస్థాయి టెక్స్ట్ ఫైల్ అవసరాలకోసం విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో బాటు లభించే చిన్న ప్రోగ్రామ్ 'నోట్‌ప్యాడ్'. దీంట్లో .txt ఎక్స్‌టెన్షన్ కలిగిన ఫైళ్ళను ఓపెన్ చేయవచ్చు. హెచ్‌టిఎమ్‌ఎల్ (Hypertext Mark up Language) ట్యాగ్స్ టైప్ చూసి వెబ్‌పేజీల్ని రూపొందించవచ్చు. అయితే విండోస్ నోట్‌ప్యాడ్‌లో సదుపాయాలు చాలా తక్కువ అని చెప్పి తీరాలి. 'నోట్ ట్యాబ్ లైట్' (Note Tab Light) లాంటి ఫ్రీవేర్లు ఎన్నెన్నో అదనపు సౌకర్యాలు కలిగిన నోట్‌ప్యాడ్స్‌గా ఎంతో ప్రాచుర్యం పొందుతున్నా యిప్పుడు.

## Netscape Navigator: నెట్‌స్కేప్ నావిగేటర్

ఇంటర్‌నెట్‌ను చూసేందుకు ఉపయోగపడే ప్రపంచ ప్రఖ్యాతమైన బ్రౌజర్ సాఫ్ట్‌వేర్లలో ఒకటి 'నెట్‌స్కేప్ నావిగేటర్'. మొదట్లో ఇది అమ్మకానికి లభించినప్పటికీ, దీనికి ప్రథమ పోటీదారు అయిన ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్ బ్రౌజర్ అందరికీ ఉచితంగా లభించడంతో, అవసరార్థం నెట్‌స్కేప్ సంస్థ ఈ బ్రౌజర్‌ను కూడా 'ఫ్రీవేర్'గా మలచి, ఉచితంగా అందిస్తోంది.




## Native Application: నేటివ్ అప్లికేషన్

కొన్ని ప్రత్యేకమైన ఫార్మాట్ కలిగిన ఫైల్స్, ప్రత్యేకించి ఒక ప్రోగ్రామ్ సాయంతో రూపొందుతాయి. ఆ ఫైల్‌కి సంబంధించి ఆ ప్రోగ్రామ్ 'నేటివ్ అప్లికేషన్' అవుతుంది. ఉదాహరణకి '.psd' అనే ఎక్స్‌టెన్షన్ కలిగిన (ఫోటోషాప్ డాక్యుమెంట్) ఫైల్స్, ఎడోబ్ ఫోటోషాప్ ప్రోగ్రామ్‌తో రూపొందుతాయి. కాబట్టి పిఎస్‌డి ఫైల్స్‌కు, ఫోటోషాప్ 'నేటివ్ అప్లికేషన్' అవుతుంది.

అలాగే ఓ ప్రత్యేకమైన ప్రాసెసర్, లేదా ప్రత్యేకమైన ఆపరేటింగ్ సిస్టమ్‌తో మాత్రమే పనిచేసే అప్లికేషన్ ప్రోగ్రామ్‌ను కూడా - ఆ ప్రాసెసర్/ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి 'నేటివ్ అప్లికేషన్'గా చెప్పవచ్చు.

Native File Format

## Network Computer: నెట్‌వర్క్ కంప్యూటర్

నెట్‌వర్క్‌కు కనెక్ట్ అయి ఉండి, చూడటానికి మామూలు పీసీలా పనిచేసినా, నిజానికి డ్రైవ్‌ల్లాంటివేవీ లేని కంప్యూటర్లుంటాయి. ఇవే 'నెట్‌వర్క్ కంప్యూటర్లు'. నెట్‌వర్క్‌కు అనుసంధానించి ఉండడంవల్ల ఇతర కంప్యూటర్లలోని ప్రోగ్రాముల్నీ, మెమొరీని ఉపయోగించుకొని ఇవి పనిచేస్తాయి. పరాన్నభుక్కుల్లాంటి ఈ కంప్యూటర్లకు అయ్యే ఖర్చు కూడా తక్కువే. కానీ ఇవి నెట్‌వర్క్‌లో భాగాలుగా ఉన్నప్పుడుతప్ప విడిగా పనిచేయలేవు.

# O

## Obscenity: అబ్‌సినిటీ

సాహిత్య, కళాపరమైన రూపాల్ని (బొమ్మలు, కథలు ఏవైనా) రూపొందించేటప్పుడూ అవి సాంఘిక సంస్కారాన్ని దాటి, అసభ్యతను కలిగి ఉంటే అది చట్టధికారం అవుతుంది. ఈ విధమైన అసభ్యతను 'అబ్‌సినిటీ'గా నిర్వచించి తగిన శిక్ష/జరిమానా విధించడం అమెరికన్ చట్టాల్లో ఉంది. అయితే ఇంటర్‌నెట్ ద్వారా ఆ దేశానికి అవతల విశృంఖలంగా విజృంభిస్తున్న అబ్‌సినిటీని ఈ చట్టాలు ఏమీ చేయలేకపోతున్నాయి. పైగా అమెరికన్ సాంఘిక సభ్యతకీ, మనదేశంలాంటి దేశాల సాంఘిక సభ్యతకీ హస్తిమశకాంతరం ఉంది. వారికి శృంగారం అనిపించింది మనకి ఘోరమైన అసభ్యతగా తోచవచ్చు. అందుకే అబ్‌సినిటీ విషయంలో అంతర్జాతీయంగా కాక, ఏ దేశానికాదేశం ప్రత్యేకంగా చట్టాలు రూపొందించుకోవాల్సి ఉంది.




## Off line Browser: ఆఫ్‌లైన్ బ్రౌజర్

కంప్యూటర్ ఆన్‌లైన్ ఉన్నప్పుడు - అంటే ఇంటర్‌నెట్‌తో కనెక్ట్ అయి ఉన్నప్పుడు, వెబ్‌పేజీల్ని సేవ్ చేసుకుని, తరవాత తీరిగ్గా ఆఫ్‌లైన్లో (అంటే ఇంటర్‌నెట్‌కు కనెక్ట్ అయిలేనప్పుడు) చూసుకునే సౌకర్యం కల్పిస్తున్నాయి కొన్ని బ్రౌజర్లు. వీటినే ఆఫ్‌లైన్ బ్రౌజర్లంటారు. వీటివల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయి. మామూలు బ్రౌజర్లలో కూడా ఈ ఆఫ్‌లైన్ బ్రౌజింగ్ సదుపాయం ఉన్నప్పటికీ అది పరిమితం. ఒక పేజీకి సంబంధించిన లింకుల్నేగాక, ఆ లింకులు క్లిక్‌చేస్తేవచ్చే పేజీల్ని, ఫైల్స్‌నూ, మళ్లీ ఆ పేజీల లింకుల్ని ఇలా రెండు మూడు 'డెప్త్'ల వరకూ సేవ్ చేసుకునే అవకాశం ఆఫ్‌లైన్ బ్రౌజర్లలో ఉంటుంది. **HT-Track** (హెచ్‌టిట్రాక్) లాంటివి ఆఫ్‌లైన్ బ్రౌజర్లు.




## Object-Oriented Programming: ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్




ప్రోగ్రాం అంతటినీ ఏక మొత్తమైన కోడ్‌గా రాసేయ వలసిన అవసరం లేకుండా మధ్యలో ఆబ్జెక్ట్ (**Object**)లనబడే చిన్న కోడ్ సమూహాల్ని వాడుకుంటూ ప్రోగ్రామ్‌ను రాయడాన్ని 'ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్' అంటారు. దీన్నే షార్ట్‌కట్లో ఊప్ (**Oop**) అని అంటారు. ఒక ఆబ్జెక్ట్‌కు సంబంధించిన ఇన్‌స్ట్రక్షన్లు, వేరియబుల్స్ అన్నీ ఆ ఆబ్జెక్ట్‌లోనే ఓ ప్యాక్‌గా ఉండడంవల్ల - ఈ పద్ధతిలో ప్రోగ్రామింగ్ సులువవుతుంది. ఒకే పేరును అనేక వేరియబుల్స్‌కు వాడడంలాంటివి ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్‌లోనే సాధ్యం. సిప్లస్‌ప్లస్ (**C++**) ఈ ఊప్ తరగతికి చెందిన ప్రసిద్ధ భాష.

# P

## Package: ప్యాకేజ్

ఒక ఆఫీస్‌కోసం, సంస్థకోసం అవసరమైన వర్డ్‌ప్రాసెసర్, స్ప్రెడ్‌షీట్‌లాంటి కొన్ని ప్రోగ్రాముల్ని కలిపి ఒక సమూహంగా రూపొందిస్తే దాన్ని 'ప్యాకేజ్' అంటారు. ఎమ్ఎస్ ఆఫీస్‌సూట్ లాంటివి ప్యాకేజ్‌లుగా లెక్కకు వస్తాయి. అయితే కొన్ని సంస్థలు ప్రత్యేకించి తమ అవసరాలకే సూటయ్యే సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల్ని ప్రోగ్రామర్ల చేత తయారు చేయించుకుంటూ ఉంటాయి.

## Page Maker: పేజ్‌మేకర్

ఎడోబ్ సంస్థకు చెందిన ప్రముఖ ప్రసిద్ధ పేజ్ లే అవుట్ సాఫ్ట్‌వేర్ పేజ్‌మేకర్. దీనికంటే Quark X press (క్వార్క్ ఎక్స్‌ప్రెస్), Corel Ventura (కోరల్ వెంచురా) లాంటి సాఫ్ట్‌వేర్లలో ఎన్నో అదనపు సౌకర్యాలూ, ఎంతో సౌలభ్యం ఉన్నప్పటికీ చాలామంది పేజ్‌మేకర్‌కే అలవాటుపడి ఉండడంవల్ల దీనికి ఎక్కువగా ప్రాముఖ్యం లభిస్తోంది.



## Parallel Transmission: పేరలెల్ ట్రాన్స్‌మిషన్

సమాచారాన్ని ఒకచోటినుంచి మరోచోటికి పంపేటప్పుడు, ఒక పద్ధతిలో - ఒకే సమాచారంలోని భాగాలు, ఒకే సమయంలో, వేరు




వేరు లైన్లలో ప్రయాణిస్తూ ఒకే వేగంతో వెళ్తాయి. దీన్నే 'పారలెల్ ట్రాన్స్‌మిషన్' అంటారు. ఈ పద్ధతిలో సమాచారాన్ని ఎక్కువ దూరం పంపలేం. కానీ ఎక్కువ సమాచారం పంపగలం. ప్రింటర్‌కు సమాచారం అందించేది ఈ పద్ధతిలోనే!

**PC Card: పీసీకార్డ్**



పోర్టబుల్ కంప్యూటర్లకు మెమొరీని, అదనపు స్టోరేజీని, ఇతర సౌకర్యాల్ని జతచేసేందుకు వాడే - క్రెడిట్‌కార్డ్ సైజులోని చిన్న పెరిఫెరల్ 'పీసీ కార్డ్'. మోడెమ్‌ల్ని, చిన్న చిన్న హార్డ్ డ్రైవ్‌ల్ని జతచేసేందుకూ, నెట్‌వర్కింగ్ అవసరాలకోసం కూడా - పోర్టబుల్ కంప్యూటర్లకు పీసీ కార్డ్‌ల్ని జతచేస్తారు. వీటిని 'పిసిఎమ్‌సిఐఎ (PCMCIA - Personal Computer Memory Card International Association) కార్డ్స్' అని పిలుస్తారు. వీటిని అమర్చేందుకు పోర్టబుల్ కంప్యూటర్లో ప్రత్యేకమైన ఖాళీ (స్లాట్) ఉంటుంది. దాన్ని 'పీసీ స్లాట్' (PC slot) అనీ, 'పీసీఎమ్‌సీఐఎ స్లాట్' (PCMCIA Slot) అనీ అంటారు.

# Q

**Quark X Press: క్వార్క్ ఎక్స్‌ప్రెస్**

'క్వార్క్' సంస్థకు చెందిన ప్రపంచ ప్రసిద్ధ పేజ్ డిజైనింగ్, లే-అవుట్ సాఫ్ట్‌వేర్ క్వార్క్ ఎక్స్‌ప్రెస్. ఎడోబ్ పేజ్‌మేకర్‌కు ఎక్కువ పేరు లభించినప్పటికీ క్వార్క్ ఎక్స్‌ప్రెస్ ఎంతో సౌకర్యవంతమైనది,




సులువైనది. (మీరు చదువుతున్న ఈ డిక్షనరీ కూడా క్వార్క్ ఎక్స్‌ప్రెస్ సాయంతో రూపొందిందే!) క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌ను ఎక్కువగా డెస్క్‌టాప్ పబ్లిషింగ్ అవసరాల కోసం మ్యాకింతోష్ కంప్యూటర్లలో వినియోగిస్తుంటారు. అయితే Quark X press for Windows పేరుతో పీసీల కోసం కూడా ఒక వెర్షన్ ఉంది. ఈ డాక్యుమెంట్లను ఎడోబ్ పేజ్‌మేకర్‌లోకి మార్చుకునే వీలు కల్పించే కన్వర్టర్లూ దాంతోబాటు లభిస్తాయి.

**Query Language: క్వెరీ లాంగ్వేజ్**




డేటాబేస్‌ల్నించి కావలసిన సమాచారాన్ని కోరేందుకు ప్రశ్న (క్వెరీ)ల్ని రూపొందించేందుకు ఉపయోగపడే కంప్యూటర్ భాషను 'క్వెరీ లాంగ్వేజ్' అంటారు. సీక్వెన్షియల్ క్వెరీ లాంగ్వేజ్ (Sequential Query Language — SQL (వాడుకలో దీన్ని 'సీక్వెల్' అంటారు) క్వెరీ లాంగ్వేజ్‌లకి ఓ ఉదాహరణ.

**Qwerty Key Board: క్వెర్టీ కీబోర్డ్**



ప్రపంచంలో ప్రాచుర్యం పొందిన కీబోర్డ్ 'క్వెర్టీ కీబోర్డ్'. మనం అందరం వాడే కీబోర్డ్స్ ఈ రకంవే! దీంట్లో పై వరసలో మొదటి అక్షరాలు Q, W, E, R, T, Y కావడంవల్ల వాటిని ఓ పదంగా కలిపి దీన్ని 'క్వెర్టీ కీబోర్డ్' అంటున్నారు. డ్వోరక్ (Dvorak), మాల్ట్రన్ (Maltron), ఎజ్‌టెక్ (Aztec) లాంటి ఇతర రకాల కీబోర్డుల్లో కొన్ని - క్వెర్టీ కంటే సౌకర్యవంతంగా ఉంటాయనే వాదన ఉన్నా - క్వెర్టీ అందరికీ అలవాటై పోయింది కాబట్టి ఇక దీన్ని మార్చే అవకాశం లేదు.

**Quake III: క్వేక్ త్రీ**

ప్రపంచ ప్రసిద్ధమైన మల్టీమీడియా గేమ్ 'క్వేక్' తాలూకు వెర్షన్ ఇది. క్వేక్ గేమ్‌లో గన్స్‌తో ఫైటింగులూ, హింసా పుష్కలంగా ఉంటాయి. అయితే త్రీడీ ప్రపంచం, రంగులు, సౌండ్ ఎఫెక్ట్‌లూ బాగుండి, ఆడుతున్న యూజర్ ఆటలో లీనమయ్యేలా, మంచి ఇంటరాక్టివిటీ కలిగి ఉంటుంది గేమ్. దీని డెమో వెర్షన్, మ్యాగజైన్ సీడీల్లో ఉచితంగా లభిస్తుంది.



# R

**Ray Tracing: రే ట్రేసింగ్**

త్రీడీ గ్రాఫిక్ సాఫ్ట్‌వేర్లలో అస్థిపంజరంలాంటి వైర్ మెష్ రూపంలోనూ అస్పష్టంగానూ ఉన్న బొమ్మల్ని నిజమైన వాటిలా పరిణామం చెందించే 'రెండరింగ్' (Rendering) ప్రక్రియ ఉంటుంది. బొమ్మలో సహజత్వం ఉట్టిపడే విధంగా - అంచుల మీద కాంతిపడ్డ ఎఫెక్ట్ వచ్చేటట్టు ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ విధమైన టెక్నిక్‌ను 'రే ట్రేసింగ్' అంటారు.



**Real time Process: రియల్‌టైమ్ ప్రాసెస్**



ఇన్‌పుట్‌గా ఇచ్చిన సమాచారాన్ని ఎప్పుడో ప్రాసెస్ చేసి తరవాత ఎప్పుడో అవుట్‌పుట్ ఇవ్వడం కాకుండా అప్పటికప్పుడే ప్రాసెస్ చేసి అందిస్తే- ఆ రకం ప్రాసెస్‌ని 'రియల్‌టైమ్ ప్రాసెస్' అంటారు. బ్యాంకులకు చెందిన ఏటీఎమ్ (ఆటోమేటిక్ టెల్లర్ మిషన్)లలో జరిగేది రియల్ టైమ్ ప్రాసెస్! దీన్నే ఆన్‌లైన్ ప్రాసెస్ (Online Process) అనీ అంటారు.

**Real Player: రియల్ ప్లేయర్**

ఆడియో, వీడియో ఫైల్స్‌ను వినేందుకూ, చూసేందుకూ ఉపయోగపడే ప్రపంచ ప్రసిద్ధ సాఫ్ట్‌వేర్ ఇది. రియల్ నెట్‌వర్క్స్‌కు చెందిన ఈ సాఫ్ట్‌వేర్ సాయంతో ఇంటర్‌నెట్‌లోని ఆడియో, వీడియో ఛానల్స్‌నూ, రేడియో స్టేషన్లనూ ఎంజాయ్ చేయవచ్చు.




**Recycle Bin: రీసైకిల్ బిన్**

కంప్యూటర్‌లో మనం డిలీట్ చేసిన సమాచారాన్ని దాచి ఉంచుకునే చెత్తబుట్ట లాంటిది 'రిసైకిల్ బిన్'. అయితే దీంట్లో వేయగానే సమాచారం డిలీట్ అయిపోదు. (అయితే అలా డిలీట్ అయ్యేలా కూడా కస్టమైజ్ చేసుకోవచ్చు.) షిఫ్ట్+డిలీట్ కీలు నొక్కి కూడా డిలీట్ చెయ్యవచ్చు. ఇందులో పడ్డ ఫైల్స్ ఓ క్రమంలో డిలీట్ అవుతాయి. అందువల్ల పొరబాటున డిలీట్ చేసిన ఫైల్ మళ్లీ కావాలంటే ఇబ్బంది కలగదు. బిన్ ఓపెన్‌చేసి, ఫైల్‌ను సెలక్ట్‌చేసి 'రిస్టోర్' క్లిక్ చేస్తే చాలు. రిసైకిల్ బిన్ ఐకన్ కంప్యూటర్ డెస్క్‌టాప్ మీద కనిపిస్తుంది.




**Register: రిజిస్టర్**

మైక్రోప్రాసెసర్‌లో సమాచారం నిల్వ ఉండే ప్రదేశాల్ని 'రిజిస్టర్'లని అంటారు. ప్రాసెసర్‌లోని కంట్రోల్ యూనిట్ - ప్రాసెసింగ్ నిర్వహణ బాధ్యతను వహిస్తుంది. అర్థమెటిక్ లాజిక్ యూనిట్ - అది చెప్పిన లెక్కలు చేస్తుంది. రిజిస్టర్లలో ఉన్న సమాచారంపై ఈ అర్థమెటిక్ ఆపరేషన్స్‌ను జరుపుతుంది. కంప్యూటర్లోని హార్డ్‌వేర్‌కు, సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సకల వివరాలు 'రిజిస్ట్రేషన్ కీ'ల రూపంలో భద్రపరచబడి ఉంటాయి.

'రిజిస్టర్' అంటే ఇంకా అర్థాలున్నాయి. ఇంటర్‌నెట్‌లో ఉచితంగా లభించే 'ఫ్రీవేర్', షేర్‌వేర్‌లనే సాఫ్ట్‌వేర్లు వాడుతున్నప్పుడు, మనం అవి వాడుతున్నట్లు వాటి తయారీ కంపెనీలకి తెలియజేయడాన్ని 'రిజిస్టర్' కావడం అంటారు. ఫ్రీ వేర్లనూ ఇలా రిజిస్టర్ చేసుకోవడం వల్ల వాటిలో రాబోయే కొత్త వెర్షన్ల వివరాలు, ఇతర సౌకర్యాలు మనకు అందుతాయి. షేర్‌వేర్‌ల విషయంలో - ఆ సాఫ్ట్‌వేర్ మనకు నచ్చి రిజిస్టర్ చేసుకుంటే కొంత 'ఫీ' చెల్లించాల్సి ఉంటుంది. దీన్నే 'రిజిస్ట్రేషన్ ఫీ' (Registration fee) అంటారు. ఈ రిజిస్టరింగ్ ప్రక్రియ సాధారణంగా ఇంటర్‌నెట్ ద్వారా జరుగుతుంది. వెబ్‌సైట్లో ఓ ఫార్మ్‌ను పూర్తిచేసి రిజిస్టర్ కావాలి. షేర్‌వేర్లను రిజిస్టర్ చేసుకోకుండా - చెప్పిన కాలపరిమితికి మించి వాడడం నేరం కూడా! అలాగే వెబ్‌సైట్ పేర్లను బుక్ చేసుకోవడాన్ని కూడా 'రిజిస్టర్' అన్న పదంతో సూచిస్తారు.



# S

**Sans Serif Font: శాన్స్ సెరిఫ్ ఫాంట్**

ఫినిషింగ్ స్ట్రోక్స్ లేకుండా ఉండే ఒక విధమైన టైప్ ఫేస్ (ఫాంట్) 'శాన్స్ సెరిఫ్ ఫాంట్'.




**Satellite: శాటిలైట్**



భూగోళం మీద సమాచార ప్రసార అవసరాల కోసం అంతరిక్షంలోని 'జియో సింక్రొనస్ ఆర్బిట్' అనే కక్ష్యలో (ఇది భూమికి దగ్గరగా ఉంటుంది) ప్రవేశపెట్టే కృత్రిమ ఉపగ్రహాన్ని 'శాటిలైట్' అంటారు.

**Scanner Software: స్కానర్ సాఫ్ట్‌వేర్**

స్కానర్ కొన్నప్పుడు దాంతోబాటు లభిస్తుంది 'స్కానర్ సాఫ్ట్‌వేర్'. స్కానర్ సాయంతో బొమ్మల్ని స్కాన్ చేసేందుకు ఉపయోగపడే ప్రోగ్రాం ఇది.




**Scanning: స్కానింగ్**

చిత్రాల్ని కంప్యూటర్‌లోకి ఎక్కించి వాటికి మార్పు చేర్పులు చేయాలంటే- ముందుగా వాటిని కంప్యూటర్‌కు అర్థమయే డిజిటల్ రూపంలోకి మార్చాలి. ఈ ప్రక్రియనే 'స్కానింగ్' అంటారు.

Resolution

**Search Engine - Cum Directory:**
**సెర్చ్ ఇంజిన్ - కమ్ - డైరక్టరీ**

ఇంటర్‌నెట్‌లో సమాచారాన్ని వెతికేందుకు ఉపయోగపడే కొన్ని సైట్లలో - కీ వర్డ్స్ ఇచ్చి అన్వేషించే సౌకర్యంతో బాటు - సబ్జెక్టులవారీగా సమాచారాన్ని విభజించి, డైరెక్టరీలూ సబ్ డైరెక్టరీలుగా లింకుల రూపంలో అందించే సౌకర్యం కూడా ఉన్న వెబ్‌సైట్లు ఉంటాయి. మరీ అవసరమైతే కీ వర్డ్స్ ఇవ్వవచ్చు. లేదంటే సంబంధిత సబ్జెక్టు తాలూకు లింకుల మీద, సబ్ లింకుల మీద క్లిక్ చేస్తూ కావలసిన సమాచారాన్ని చేయవచ్చు. ఉభయతారకమైన ఈ సైట్స్‌నే 'సెర్చ్ ఇంజిన్ - కమ్- డైరక్టరీ'లంటారు. ప్రపంచ ప్రసిద్ధ సెర్చ్ ఇంజిన్ సైట్లు చాలా వరకూ ఇలా రెండు విధాలుగానూ పనికొస్తాయి. www.yahoo.com, www.altavista.com వగైరాలన్నీ ఇలాంటివే!




**Sector: సెక్టర్**

డిస్కుల్లో ముఖ్యంగా హార్డ్‌డిస్కులో - సమాచారం వృత్తాల్లాంటి వలయాల (ట్రాక్)ల్లో ఉంటుంది. ఈ వలయాన్ని విభజిస్తే ఒక్కొక్కటీ పై - షేప్‌లో చిన్నా పెద్ద విభాగాలు ఏర్పడతాయి. వీటినే 'సెక్టర్' అంటారు. సెక్టర్లలో విభాగాలను 'క్లస్టర్స్' అంటారు. హార్డ్‌డిస్క్‌ను ఫార్మాట్ చేసినప్పుడు డిస్క్ పరిమాణాన్ని బట్టి సెక్టర్లూ, క్లస్టర్లూ ఏర్పడతాయి.




**Set - Top Box: సెట్ టాప్ బాక్స్**



టీవీ తెరనే కంప్యూటర్ తెరగా మార్చి, కేబుల్ కనెక్షన్ ద్వారా ఇంటర్‌నెట్ చూడగలిగే అవకాశం కల్పించే పరికరాన్ని 'సెట్ టాప్ బాక్స్' అంటారు. దాంట్లో చిన్న సెట్టి 'కీ బోర్డు లాంటి విభాగాలుంటాయి. అయితే ఈ పద్ధతి ద్వారా లభించే ఇంటర్‌నెట్ కనెక్షన్‌కు కొన్ని పరిమితులుంటాయి.

**Shared Printer: షేర్డ్ ప్రింటర్**

అనేక కంప్యూటర్లకు కనెక్ట్ అయి, నెట్‌వర్క్ ద్వారా ఉమ్మడిగా వాడే ప్రింటర్‌ను 'షేర్డ్ ప్రింటర్' అంటారు. వివిధ కంప్యూటర్ల నుంచి వచ్చిన ఇన్‌పుట్‌ను గుర్తు పెట్టుకుని ఒక దాని తరవాత ఒకటిగా అవుట్‌పుట్‌లను అందిస్తుందిది. సాధారణంగా లేజర్ ప్రింటర్లనే షేర్డ్ ప్రింటర్లుగా వాడతారు.

# T

**Tab: ట్యాబ్**

సమాచారం నిల్వ ఉండే గళ్లనూ, లేదా బ్లాక్‌లనూ ట్యాబ్ లంటారు. సాఫ్ట్‌వేర్ విండోల్లో, వెబ్ పేజీల్లో వివిధరకాల ట్యాబ్స్ ఉంటాయి. సమాచారాన్ని నింపేందుకు, కమాండ్స్‌ను ఎంపిక చేసుకునేందుకూ ట్యాబ్స్ ఉపయోగపడతాయి. విండోల్ని మినిమైజ్ చేసినప్పుడు అవి చిన్న బాక్స్‌ల రూపంలోకి మారి టాస్క్‌బార్ మీదికి చేరతాయి. వీటిని 'ట్యాబ్స్' అనవచ్చు.

**Tab: ట్యాబ్ కీ**

కీ బోర్డులో ఉండే స్పెషల్ పర్పస్ కీలలో 'ట్యాబ్' కీ కూడా ఒకటి. టేబుల్స్ వేయడానికీ, కర్సర్ ఒక బ్లాక్‌నుంచి మరో బ్లాక్‌కు నేరుగా వెళ్లడానికీ ట్యాబ్ కీ ఉపయోగపడుతుంది.

**Table: టేబుల్**

కొన్ని అడ్డువరసలూ నిలువు వరసలూ కలిసిన రూపాన్ని 'టేబుల్' అంటాం. వెబ్‌సైట్ల నిర్మాణంలో 'టేబుల్స్'తో ఎక్కువగా పని పడుతుంది. పాతతరం బ్రౌజర్లు టేబుల్స్‌ను చూపలేవు. ఇక మామూలుగా డాక్యుమెంట్లలో టేబుల్స్ నిర్మించేందుకు 'ఎడోబ్ టేబుల్' లాంటి సాఫ్ట్‌వేర్లున్నాయి.




**Tag: ట్యాగ్**

హైపర్‌టెక్స్ట్ మార్కప్ లాంగ్వేజ్ (HTML- హెచ్‌టిఎంఎల్) లో ఒక ఎలిమెంట్ వెబ్‌పేజ్‌లో ఏ విధంగా కనిపించాలో సూచించేందుకు- ఆ ఎలిమెంట్‌కు ముందూ వెనకా వాడేపదాల్ని 'ట్యాగ్స్' అంటారు. ఇవి < > మధ్య ఉంటాయి. ఉదాహరణకి ఒక వాక్యం ముందు **< H1 >** అనే ట్యాగ్‌నూ చివర్లో </H1> అనే ట్యాగ్‌నూ ఉంచితే- ఆ వాక్యం వెబ్ పేజీలో పెద్ద సైజులో హెడింగ్‌లా కనిపిస్తుంది.

```
<SCRIPT language=JavaScript1.2 src="fi
fptype="dynamicanimation">
</SCRIPT>

<META content="Microsoft FrontPage 4.0
<BODY bgColor=#000000 onload=dynAnimat
<TABLE height=1768 cellSpacing=0 cellP
  <TBODY>
  <TR>
    <TD width="52%" height=125>
      <P align=center><A href="http://
      height=119 src="Welcome To Color
```

**Text Field: టెక్స్ట్ ఫీల్డ్**

డేటాబేస్‌ల్లో టెక్స్ట్‌ను మాత్రమే ఉంచడానికి వీలయ్యే ఫీల్డ్‌ను 'టెక్స్ట్ ఫీల్డ్' అంటారు.

**Text File: టెక్స్ట్ ఫైల్**

అక్షరాలూ, అంకెలూ, సింబల్స్- అన్నిటినీ కలిపి 'క్యారెక్టర్స్' అంటారు. వీటిని కలిగి ఉండే ఫైల్‌ని 'టెక్స్ట్ ఫైల్' అంటారు.

**Text Mail: టెక్స్ట్ మెయిల్**

బొమ్మల్నీ వీడియోల్నీ కాకుండా కేవలం టెక్స్ట్ మేటర్‌ని మాత్రమే పంపే మెయిల్‌ను 'టెక్స్ట్ మెయిల్' అంటారు.

**Text Matter: టెక్స్ట్ మేటర్**

అక్షరాలు, అంకెలు, సింబల్స్- అన్నిటినీ కలిపి 'కారెక్టర్స్' అంటారు. ఈ కారెక్టర్లను కలిగిన సమాచారాన్ని 'టెక్స్ట్ మేటర్' అంటారు.

**Time Bomb: టైమ్ బాంబ్**

కంప్యూటర్ వైరస్‌ల్లో ఇదీ ఒకటి. ఇది కంప్యూటర్లోకి వచ్చీ రాగనే సమాచారాన్ని పాడుచేయడం కాకుండా, ఆ వైరస్, తన ప్రోగ్రామ్‌లో నిర్దేశించిన సమయానికి యాక్టివేట్ అయి, చెడు చేస్తుంది. ఉదాహరణకి: 'మైకేలాంజిలో' అనే వైరస్ టైమ్ బాంబ్ వైరసే.

**Tool Bar: టూల్ బార్**



Photoshop టూల్‌బార్



సాఫ్ట్‌వేర్లలో ముఖ్యమైన పనులు చేసే టూల్స్ అన్నిటినీ ఓ బార్ రూపంలోకి కుదించి సిద్ధంగా ఉంచుతారు. కర్సర్ ను ఈ టూల్స్‌మీద క్లిక్ చేయడం ద్వారా దాని పనితీరును మార్చి, రకరకాలుగా ఉపయోగించవచ్చు. పెద్ద సాఫ్ట్‌వేర్లలో అనేక టూల్‌బార్స్ ఉంటాయి.

**Tools: టూల్స్**

ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ రూపకల్పనలో ఉపయోగపడే సాఫ్ట్‌వేర్లను 'టూల్స్' అనవచ్చు. అలాగే- సాఫ్ట్‌వేర్‌లో వివిధ పనుల్ని చేసేందుకు ఉపయోగపడే సౌకర్యాల్ని కూడా 'టూల్స్' అంటారు.

QuarkExpress టూల్‌బార్

**Tower Type Cabinet: టవర్ టైప్ క్యాబినెట్**

కంప్యూటర్ సిస్టమ్ యూనిట్ మొత్తాన్ని కలిగి పై ఆకృతిని 'క్యాబినెట్' అంటాం. నిలువుగా ఉండే క్యాబినెట్‌ను 'టవర్ టైప్ క్యాబినెట్' అంటారు.

# U

**Ubiquitious Computing: యుబిక్విషస్ కంప్యూటింగ్**

భవిష్యత్తులో కంప్యూటర్లు విపరీతంగా పెరిగి, ప్రతి పనిలోనూ ఉపయోగపడతాయని భావిస్తున్నారు. అయితే అవి ఇప్పటిలా డెస్క్‌టాప్‌లమీద అడ్డుతగులుతూ ఉండవనీ, అధికశాతం కంప్యూటర్లు చిన్నవిగా - కనిపించకుండా ఉంటూనే తమపనితాము చేసుకుపోయేలా ఏర్పాట్లు జరుగుతాయనీ ఊహిస్తున్నారు. భవిష్యత్తులో జరుగుతుందని ఊహిస్తున్న ఈ కంప్యూటింగ్‌ను 'యుబిక్విషస్ కంప్యూటింగ్' అంటారు.

**Ubuntu Linux : ఉబుంటు లినక్స్**

"Linux for Human Beings" అనే పేరుతో వచ్చిన ఉబుంటు లినక్స్ అభిమానుల్ని ఎంతగానో అలరించింది. విండోస్-హార్డ్‌డిస్కుల్ని లినక్స్‌లోంచే నేరుగా యాక్సెస్ చేయగలిగే సౌకర్యం, సులభంగా అర్థమయ్యే ఇంటర్‌ఫేస్, సులువుగా ఇన్‌స్టాల్ చేసే వీలు - ఇలాంటి కారణాలెన్నో ఉబుంటును ప్రజలకు దగ్గర చేశాయి.

**Undo Function: అన్‌డూ ఫంక్షన్**

సాఫ్ట్‌వేర్లలో ఒకోసారి చిన్న పొరబాటు పనిచేస్తే తిరిగి వెనక స్టెప్‌కు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. దీన్నే 'అన్‌డూ ఫంక్షన్' అంటారు. సాధారణంగా దీనికి Ctrl + Z (కంట్రోల్ + జడ్) అనే కమాండ్ వాడతారు.

**Undo Level: అన్‌డూ లెవెల్**

సాఫ్ట్‌వేర్లలో - చేసిన పని నుంచి వెనక స్టెప్‌లకు వెళ్లే అవకాశాన్ని 'అన్‌డూ' అంటారు. కొన్ని సాఫ్ట్‌వేర్లలో అలా అనేక స్టెప్‌లు వెనక్కు వెళ్లే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం ఎన్ని స్టెప్‌ల వరకూ ఉంది? అనే స్థాయినే 'అన్‌డూ లెవెల్' అంటారు.

**Uninstall: అన్ ఇన్‌స్టాల్**



కంప్యూటర్లోంచి ఏదైనా ప్రోగ్రామును తీసేయాలంటే దాన్ని నేరుగా డిలీట్ చేసేయకూడదు. కంట్రోల్ పానెల్‌లోని Add/Remove Programs (యాడ్/రిమూవ్ ప్రోగ్రామ్స్) ఆప్షన్ ద్వారాగానీ, Unistall wizard (అన్ ఇన్‌స్టాల్ విజార్డ్) లాంటి ప్రత్యేకమైన ప్రోగ్రాం ద్వారాగానీ ఓ క్రమపద్ధతిలో తొలగించాలి. దీన్నే 'అన్ ఇన్‌స్టాల్' చేయడం అంటారు. ఇలా చేయకపోతే ఆ ప్రోగ్రాం తాలూకు అనేక చిన్న చిన్న ఫైల్స్ మనం గుర్తించని విధంగా కంప్యూటర్లోనే నిలవ ఉండిపోతాయి. అది కంప్యూటర్‌కు క్షేమకరం కాదు.

**Upgradation: అప్‌గ్రేడేషన్**

ప్రాసెసర్‌ని మార్చి, ర్యామ్‌నూ, హార్డ్‌డిస్క్ మెమొరీనీ పెంచి, కంప్యూటర్ స్థాయిని పెంచడాన్ని 'అప్‌గ్రేడింగ్' అంటారు. కంప్యూటర్ కొనేటప్పుడే ఈ అప్‌గ్రేడింగ్ అవకాశాలు ఏ మేరకు ఉన్నాయో చూసుకోవడం మంచిది.



**Upper Memory: అప్పర్ మెమొరీ**

కంప్యూటర్ ఉపయోగించుకునే స్థాయినిబట్టి - ర్యాండమ్ యాక్సెస్ మెమొరీ (ర్యామ్)కి అనేక పేర్లున్నాయి. వాటిలో 'అప్పర్ మెమొరీ' కూడా ఒకటి. 640 కిలోబైట్లనుంచి 1 మెగాబైట్ వరకూ 'అప్పర్ మెమొరీ' అని పిలుస్తారు. దీంట్లో హార్డ్‌వేర్‌కి సంబంధించిన సమాచారం ఉంటుంది. అయితే దీని వినియోగం తక్కువ.




Extended Memory, Expanded Memory

# V

**V.34: వి. థర్టీఫోర్**



టెలికమ్యూనికేషన్ స్టాండర్డ్స్‌ను నిర్ణయించే సంస్థ (ITU-International Tele communications union) మోడెమ్‌ల విషయంలో నిర్దేశించిన ఓ ప్రత్యేకమైన మోడెమ్ ప్రోటోకాల్ స్టాండర్డ్ 'వి-థర్టీఫోర్' ఈ ప్రోటోకాల్ ద్వారా మోడెమ్ సెకనుకు 28,000 బిట్స్ సమాచారాన్ని పంపగలదు. (ఈ వేగాన్ని 28.8 కెబిపిఎస్ అంటారు) ఈ ప్రోటోకాల్‌ను అభివృద్ధి చేయడం ద్వారా సెకనుకు 33,600 బిట్స్ సమాచారాన్ని పంపే వీలుంది. (ఈ వేగాన్ని 33.6 కెబిపిఎస్ అంటారు)

**Vacuum Tube: వ్యాక్యూమ్ ట్యూబ్**

పాతతరం కంప్యూటర్లలో ఎలక్ట్రాన్ల చలనాన్ని అదుపు చేసేందుకు వాడిన పరికరాలు 'వాక్యూమ్ ట్యూబ్'లు! తరాత కాలంలో వాటి స్థానాన్ని ట్రాన్సిస్టర్ (Transisitor) లు ఆక్రమించాయి.

**Version: వెర్షన్**




సాఫ్ట్‌వేర్ అభివృద్ధి పథంలో వివిధ స్థాయిల్లో దాని రూపాలు మారుతూ ఉంటాయి. వీటినే 'వెర్షన్' అంటారు. ముందు వచ్చిన వెర్షన్ కంటే తరువాత వచ్చే వెర్షన్‌లో ఎక్కువ సదుపాయాలుంటాయి. ఆపరేటింగ్ సిస్టమ్స్‌లోనూ, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్లలోనూ నిత్యం కొత్త వెర్షన్లు విడుదలవుతుంటాయి. ఓ సారి వాడి చూసేందుకు ట్రయల్ వెర్షన్లు వెలువడుతుంటాయి.

Betaversion, Shareware, Freeware

**Video Editor: వీడియో ఎడిటర్**



డిజిటల్ వీడియో ఫైల్స్‌ను ఎడిట్ చేయడానికి ఉపయోగపడే సాఫ్ట్‌వేర్‌ను 'వీడియో ఎడిటర్' అంటారు. (ఉదా. యులీడ్ వీడియో ఎడిటర్, ఎమ్‌జిఐ వీడియో వేవ్) వీడియో ఎడిటర్ల ద్వారా వీడియోల్లో వివిధ ఫ్రేముల్ని మార్చడం,వాటికి ఎఫెక్ట్స్‌ను జతచేయడం, సౌండ్స్‌ను కలపడం ఇలా ఎన్నెన్నో పనులు చేయవచ్చు. విండోస్ మిలీనియం ఎడిషన్ (విండోస్‌ఎమ్‌ఈ) ఆపరేటింగ్ సిస్టమ్‌తో బాటు లభించే 'విండోస్ మూవీమేకర్ కూడా వీడియో ఎడిటరే!

**Video Compact Disc: వీడియో కాంపాక్ట్ డిస్క్**

వీడియోల్ని డ్యాట్ (DAT) ఫార్మాట్లో భద్రపరచి ఉంచే కాంపాక్ట్‌డిస్క్‌ల్ని 'వీడియో కాంపాక్ట్ డిస్క్' అంటారు. వీటినే 'వీసీడీ' లంటుంటాం. మామూలు సినిమాలయితే రెండు వీసీడీల్లోనూ, కాస్త పెద్ద సినిమాలయితే మూడు సీడీల్లోనూ ఇముడుతాయి. వీసీడీల్ని ప్లే




చేయడానికి వీసీడీప్లేయర్ ఉంటుంది. అయితే సీడీ డ్రైవ్‌ను ఉపయోగించుకుని, విండోస్ మీడియా ప్లేయర్ లాంటి సాఫ్ట్‌వేర్ల సాయంతో వీసీడీల్ని కంప్యూటర్ ద్వారా కూడా చూడవచ్చు. అయితే అప్పుడు సాఫ్ట్‌వేర్ ద్వారా సీడీలోని mpegav అనే ఫోల్డర్‌లో ఉండే .dat ఫైల్స్‌ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.

# W

**Wallpaper: వాల్‌పేపర్**



విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో కంప్యూటర్ మానిటర్ అందంగా కనిపించడానికి వాడే బ్యాక్‌గ్రౌండ్ చిత్రాన్ని 'వాల్‌పేపర్' అంటారు. కంట్రోల్‌పానెల్‌లోని డిస్‌ప్లే ఆప్షన్ ద్వారా వాల్‌పేపర్‌ను మార్చుకోవడం ఒక పద్ధతి. ఏదైనా నచ్చిన చిత్రం మీద రైట్‌క్లిక్ చేసి set as wallpaper అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా ఆ బొమ్మను వాల్‌పేపర్‌గా ఉంచవచ్చు. వాల్‌పేపర్‌ను సెట్‌చేయడంలో మూడు ఆప్షన్స్ ఉన్నాయిTile అనే ఆప్షన్ సెలెక్ట్ చేసుకొంటే అదే చిత్రం పక్కపక్కనే కాపీలుగా ఏర్పడి మొత్తం తెరంతా నిండుతుంది. Centre అనే ఆప్షన్ అయితే చిత్రం మానిటర్ మధ్యలో నిలిచి ఉంటుంది. సైజ్‌మారదు. Fit to Screen ఆప్షన్ అయితే మానిటర్ సైజుకు తగినట్టు సాగి ఎడ్జస్ట్ అవుతుంది. వాల్‌పేపర్లను వరసగా ఆటోమేటిగ్గా మార్చే 'వాల్‌మాస్టర్' లాంటి సాఫ్ట్‌వేర్లు కూడా ఉన్నాయి.

**Web Browser: వెబ్‌బ్రౌజర్**



ఇంటర్‌నెట్‌ను చూడడానికి ఉపయోగపడే బ్రౌజింగ్ సాఫ్ట్‌వేర్‌ను 'వెబ్‌బ్రౌజర్' అంటారు. ఇంటర్‌నెట్‌లోని వెబ్‌పేజీల్నే గాక, గాఫర్‌సైట్స్, టెల్‌నెట్ లాంటి ఇతర సౌకర్యాల్నీ బ్రౌజర్‌ద్వారా పొందగలిగినప్పటికీ ప్రాధాన్యం వెబ్‌కే కాబట్టి'వెబ్ బ్రౌజర్స్' అనడం సమంజసమే అనవచ్చు. ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్, (Internet Explorer) నెట్‌స్కేప్ నావిగేటర్ (Netscape Navigator) లు ముఖ్యమైన ప్రమాణ వెబ్ బ్రౌజర్లు. ఇంకా మొజాయిక్, నెట్ కాస్టర్, నియోప్లానెట్, ర్యాపిడ్ బ్రౌజర్, ఒపెరా- లాంటి ఎన్నెన్నో వెబ్ బ్రౌజర్లు వాడకంలో ఉన్నాయి.

**Windows 98: విండోస్ నైన్టీ ఎయిట్**

విండోస్ 95 తరవాత ఆ వరసలో మైక్రోసాఫ్ట్ సంస్థ వెలువరించిన ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్ 98. ఇది ఇంటర్‌నెట్‌తో ఎక్కువగా ముడిపడి ఉండే లక్షణాల్ని సంతరించుకుంది. యాక్టివ్ డెస్క్‌టాప్,

టాస్క్ షెడ్యూలర్, డీవీడీ కంపాటిబిలిటీ లాంటి అనేక సౌకర్యాల్ని కలిగి ఉన్నా, విండోస్ 95 స్థాయిలో హిట్ కాలేకపోయిందిది. విండోస్ 98తో బాటు ఇంటర్‌నెట్‌ను బ్రౌజ్ చేసే 'ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్'ను ఉచితంగా ఇవ్వడం మాత్రం మంచి ఆదరణకు కారణమయింది. అయితే విండోస్ 98 మొదటి ఎడిషన్లో చిన్న చిన్న లోపాలు (బగ్స్) అనేకం ఉన్నాయి.



# X

**XML: ఎక్స్ఎమ్ఎల్**

వెబ్ పేజీల్ని రూపొందించే మార్కప్ లాంగ్వేజ్‌ల్లో కొత్తతరం భాష ఎక్స్ ఎమ్ ఎల్. స్థిరమైన పేర్లు కలిగిన ట్యాగ్స్ కాకుండా, సొంతపేర్లతో ట్యాగ్స్‌ను ఏర్పరచుకోవడం ఈ భాష ప్రత్యేకత. ఇటీవల కొన్ని డెస్క్‌టాప్ పబ్లిషింగ్ సాఫ్ట్‌వేర్లలో XML సౌకర్యాన్ని కూడా జత చేస్తున్నారు.




**X Box 360 : ఎక్స్ బాక్స్ త్రీ సిక్స్టీ**

సోనీ ప్లే స్టేషన్ 3తో పోటీపడేందుకు మైక్రోసాఫ్ట్ సంస్థ రూపొందించిన అత్యాధునిక గేమ్ కన్సోల్ X Box 360. ఖరీదైన ఈ గేమ్ కన్సోల్ పనితీరు అద్భుతంగా ఉన్నప్పటికీ కొత్తతరం హైడెఫినిషన్ డిస్క్, HD-DVD డ్రైవ్‌ను దీంతో బాటు ఇవ్వకపోవడం మైనస్ అయింది. (ఎందుకంటే సోనీ తన ప్లే స్టేషన్ 3తో బ్లూ-రే డ్రైవ్ ఇచ్చింది.) త్వరగా, బాగా వేడెక్కిపోవడం X Box 360 కున్న లోపాల్లో ముఖ్యమైనది.

**Xbase: ఎక్స్‌బేస్**

ఫాక్స్‌ప్రో, డి బేస్ లాంటి డేటాబేస్ ప్రోగ్రాములన్నిటికీ మూలాధారమైన ప్రోగ్రామింగ్ భాష 'ఎక్స్‌బేస్'.

# Y

**Year 2000 Problem: యియర్ టూ థౌజండ్ ప్రాబ్లెమ్**

గతంలో కంప్యూటర్లలో తేదీ విషయంలో సాఫ్ట్‌వేర్ శాస్త్రజ్ఞులు చేసిన చిన్న తప్పటడుగువల్ల సంభవించిందే 'యియర్ టూ థౌజండ్ ప్రాబ్లెమ్'. తేదీల్ని '21-11-1969' - ఇలా ఎనిమిది అంకెల్లో కాకుండా, మెమొరీ కలిసొస్తుందనే ఉద్దేశంతో '21-11-69' - ఇలా ఆరంకెల్లో సూచించారు.




దాంతో 2000వ సంవత్సరంలో మొదటి తేదీ (01-01-00)ని కంప్యూటర్లు 1900 సంవత్సరం మొదటితేదీగా గుర్తిస్తుండడంతో సమస్య వచ్చింది. ఎన్నో లెక్కలూ అకౌంట్లూ తారుమారైపోయే ప్రమాదం ఏర్పడింది. ఇది అంతర్జాతీయ సమస్యగామారింది. దాన్ని సాధించడానికీ, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్లలో ఫైల్స్‌లో మార్పులు చేయడానికీ ఎందరో అవసరమయ్యారు.

**Yellow Book: యెల్లోబుక్**

సమాచారాన్ని 'సీడీ - రామ్' ఫార్మాట్లో భద్రపరచడాన్ని 'ఎల్లో బుక్' అన్న పేరుతో సూచిస్తుంటారు. ఈ రకమైన సమాచార నిల్వ విధానాన్ని తొలిసారి ప్రదర్శించినప్పుడు ఆ సీడీ కవర్‌కు పసుపురంగు వాడారట. అందుకే ఈ పేరు స్థిరపడిపోయింది.




# Z

**Zapf Dingbats: జాఫ్ డింగ్‌బ్యాట్స్**

మామూలు అక్షరాలూ, అంకెలూ కాకుండా చేతులూ, బాణాలూ, వలయాలూ లాంటి చిన్న చిన్న ఉపయోగకరమైన బొమ్మల్ని కలిగి ఉండే ఫాంట్‌ను 'జాఫ్ డింగ్‌బ్యాట్స్' అంటారు. దీన్ని 1978లో హెర్మన్ జాఫ్ అనే జర్మన్ ఫాంట్ డిజైనర్ కనుగొన్నాడు.



**Zip Software: జిప్ సాఫ్ట్‌వేర్**

ఫైళ్ల ప్రోగ్రాముల్ని కుదించి, మెమొరీని ఆదాచేయడానికీ ఒక చోటినుంచి మరోచోటికి వాటిని సులువుగా తీసుకుపోవడానికి ఉపయోగపడే సాఫ్ట్‌వేర్‌ను 'జిప్ సాఫ్ట్‌వేర్' అంటారు. 'విన్ జిప్', 'పికె జిప్', 'నెట్ జిప్' లాంటివన్నీ జిప్‌సాఫ్ట్‌వేర్లే!

**Zoom In: జూమ్ ఇన్**

గ్రాఫిక్ సాఫ్ట్‌వేర్లలో డాక్యుమెంట్‌ను పెద్దదిచేసి చూడడాన్ని 'జూమ్ ఇన్' అంటారు. డాక్యుమెంట్‌లో ప్రత్యేకమైన ఓ ప్రదేశాన్ని కూడా జూమ్ ఇన్ చేయవచ్చు. ఇందుకోసం 'టూల్స్'లో భూతద్దంలాంటి పరికరం ప్లస్ గుర్తుతో ఉంటుంది. ఇటీవల మౌస్‌ల్లోని బటన్ సాయంతోకూడా 'జూమ్ ఇన్' సాధ్యమవుతోంది.




Scroll Mouse

# Microsoft Windows సీరియల్

## Address Bookలోని కాంటాక్ట్‌ల ప్రింటింగ్

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని Address Bookలో మనం స్టోర్ చేసుకున్న కాంటాక్ట్‌లను మన అవసరాన్ని బట్టి ప్రింట్ తీసుకోవచ్చు. దీనికిగాను File మెనూలో ఉండే Print అనే కమాండ్‌ని క్లిక్ చేసిన వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్ బాక్స్‌లో సరైన ప్రింటర్‌ని ఎంచుకుని Print Style వద్ద Memo అనే ఆ




ప్షన్‌ని ఎంచుకుంటే ప్రస్తుతం మనం సెలెక్ట్ చేసుకున్న కాంటాక్ట్‌కి సంబంధించి మొత్తం అడ్రస్‌బుక్ సమాచారం పేపర్‌పై ప్రింట్ అవుతుంది. అదే Business Card అనే ఆప్షన్‌ని గనుక ఎంచుకుంటే మన కామన్‌గా బయట చూసే విజిటింగ్ కార్డ్‌లలో మన పేరు, కంపెనీ పేరు, ఫోన్ నెంబర్, ఇ-మెయిల్ అడ్రస్ వంటివి ఎలా ఉంటాయో ఆ విధంగా Business Card అవసరాల వరకూ సరిపోయే సమాచారం మాత్రమే పేపర్‌పై ప్రింట్ అవుతుంది. అదే Phone List అనే ఆప్షన్‌ని ఎంచుకుంటే మనం ప్రస్తుతం సెలెక్ట్ చేసుకున్న కాంటాక్ట్‌కి సంబంధించి home, business, cellular, fax వంటి అన్ని కోవలకు చెందిన ఫోన్ నెంబర్లు మాత్రమే ప్రింట్ అవుతాయి.

## ఒక ఐడెంటిటీ నుండి మరొక దానికి మారడం

అడ్రస్‌బుక్‌లో ఒకేసారి పలు Identityలను క్రియేట్ చేసుకుని ఒక్కోదానిలో వేర్వేరుగా కాంటాక్ట్‌లను భద్రపరుచుకోవచ్చు. ఇలా ఒకటి కంటే ఎక్కువ identitiesని మనం ఈపాటికే క్రియేట్ చేసుకుని ఉన్నట్లయితే ఒక ఐడెంటిటీ నుండి మరొక దానికి మారడం కోసం File మెనూలో ఉండే Switch Identity అనే ఆప్షన్ ని వాడాల్సి ఉంటుంది. దాన్ని క్లిక్ చేసిన వెంటనే ప్రక్క చిత్రంలోని విధంగా బాక్స్ వస్తుంది. అందులో మనకు కావలసిన identityపై మౌస్‌తో డబుల్‌క్లిక్ చేస్తే సరిపోతుంది. ఒకవేళ కొత్తగా ఏదైనా ఐడెంటిటీని క్రియేట్ చేయాలనుకుంటే Manage Identities అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి వెంటనే వచ్చే బాక్స్‌లో New అనే బటన్‌ని క్లిక్‌చేసి ఆ కొత్త ఐడెంటిటీకి ఒక పేరుని టైప్ చేయాలి. ఇదే బాక్స్ ద్వారా ఇప్పటికే ఉన్న identityని సెలెక్ట్ చేసుకుని Remove చేయొచ్చు. ఇలా చేస్తే ఆ ఐడెంటిటీలో ఉన్న కాంటాక్ట్‌లన్నీ డిలీట్ అయిపోతాయి.







ఒకవేళ మనం పలు ఐడెంటిటీలను వాడుతున్నప్పుడు Address Bookని ఓపెన్ చేసిన వెంటనే ఏ ఐడెంటిటీని మెయిన్‌గా చూపించాలి అన్నది సెట్‌చేసుకోవడానికి Use this identity when starting a program అనే జాబితా వద్ద మనకు కావలసిన ఐడెంటిటీని సెలెక్ట్ చేసుకుంటే సరిపోతుంది.

### తాజా డ్రైవర్లని గుర్తించడానికి

వివిధ డివైజ్ డ్రైవర్లకు తాజా వెర్షన్లు ఏమైనా లభిస్తుంటే వాటిని గుర్తించి అప్‌డేట్ చేసుకోవడానికి www.ma-config.com అనే వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఈ సైట్‌లోకి వెళ్లిన వెంటనే Run the Detection అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి ఓ చిన్న ప్లగ్‌ఇన్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేశాక Start the Detectonని మళ్లీ క్లిక్ చేస్తే ఇప్పటికే మన కంప్యూటర్లో ఉన్న డ్రైవర్ల వెర్షన్‌ని గుర్తించి వాటికి అప్‌డేటెడ్ వెర్షన్లు లభిస్తే వాటిని ఇది మనకు సూచిస్తుంది.




### పిసి వేల్యూమ్‌ని కంట్రోల్ చేయడానికి కీబోర్డ్ షార్ట్‌కట్

హాయిగా పాటలు వింటూ పనిచేసుకుంటూ ఉండగా ఏదో ఫోన్ కాల్ వచ్చిందనుకోండి.. సౌండ్‌ని తగ్గించడానికి ఇతర పద్ధతుల్లో తంటాలు పడే బదులు http://www.boredomsoft.org/index.bs?page=VolControl అనే లింకులో లభించే VolControl అనే ప్రోగ్రామ్ ద్వారా సౌండ్ తగ్గించడానికీ, పెంచడానికీ ఓ కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించవచ్చు.

**NTFS పార్టిషన్‌లో MFT (Master File Table) అనే ప్రదేశంలో ఆ పార్టిషన్‌లోని అన్ని ఫైళ్లు, ఫోల్డర్ల సమాచారం ఉంటుంది.**

## ఇంటర్నెట్ డైరెక్టరీల్లో కాంటాక్ట్‌లు వెదకడం

Address Bookలో Edit మెనూలోని Find People అనే ఆప్షన్‌ని ఎంచుకున్న వెంటనే ఈ క్రింది చిత్రంలోని విధంగా ఓ బాక్స్ వస్తుంది. అందులో Look in: అనే ప్రదేశం వద్ద మనం కోరుకున్న కాంటాక్ట్ కోసం ఎక్కడ వెదకాలో ఎంచుకోవాలి. ప్రస్తుతం మన కంప్యూటర్లోనే ఉన్న అడ్రస్‌బుక్‌లోనే వెదకదలుచుకుంటే Address Book అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. అదే గత సంచికలో చెప్పుకున్నట్లు ఇంటర్నెట్‌లో UK, USA వంటి దేశాల్లోని ప్రజలకు సంబంధించి లభించే డైరెక్టరీ సర్వీసుల్లో మనకు కావలసిన కాంటాక్ట్ కోసం వెదకాలంటే VeriSign Internet Directory Service, WhoWhere Internet Directory Service, Bigfoot సర్వీస్ వంటి వివిధ డైరెక్టరీ సర్వీసుల్లో దేనిలో మనం మనకు కావలసిన కాంటాక్ట్ కోసం వెదకాలనుకుంటున్నామో దాన్ని ఎంచుకుని Name లేదా E-mail అనే బాక్సులలో మనకు ఏది తెలిస్తే దాని పేరుని టైప్‌చేసి Fine Now అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఆ డైరెక్టరీ సర్వీసులో మనం కోరుకున్న పేరుతో ఎన్ని కాంటాక్ట్‌లు లభించినా అవి వెదికి చూపించబడతాయి. కావలసిన కాంటాక్ట్‌పై మౌస్‌తో క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా ఆ కాంటాక్ట్‌కి సంబంధించిన వివరాలు చూపించబడతాయి.







## కొత్త డైరెక్టరీ సర్వీస్‌ని కలపడం

విండోస్‌లోని అడ్రస్‌బుక్‌కి ఈపాటికే ఉన్న డైరెక్టరీ సర్వీసులకు అదనంగా ఏవైనా కొత్త సర్వీసులను జతచేయదలుచుకుంటే Tools మెనూలో Accounts అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుని ఆ వెంటనే ప్రక్క చిత్రంలోని విధంగా లభించే డైలాగ్ బాక్స్‌లో Add అనే బటన్‌ని క్లిక్ చేయవలసి ఉంటుంది. ఆ వెంటనే LDAP సర్వర్ అడ్రస్‌ని టైప్ చేయమంటూ ఓ బాక్స్ వస్తుంది. అందులో మనం ఏ ఇంటర్నెట్ డైరెక్టరీ సర్వీస్‌ని జతచేయదలుచుకున్నామో దాని సర్వర్ అడ్రస్‌ని టైప్ చేయడమే! మళ్లీ వచ్చే సంచికలో కలుసుకుందాం.




## Samsung నుండి వై-ఫై డిజిటల్ కెమెరా

శాంసంగ్ సంస్థ ST80 పేరుతో ఓ శక్తివంతమైన డిజిటల్ కెమెరాని విడుదల చేయబోతోంది. 14.2 మెగాపిక్సెళ్ల రిజల్యూషన్‌తో, 3x ఆప్టికల్ జూమ్‌తో, 3 అంగుళాల WQVGA టచ్‌స్క్రీన్ డిస్‌ప్లేతో, 720p HD వీడియో రికార్డింగ్, Smart Auto, Smart Crop వంటి పలు సదుపాయాలు కలిగిన ఈ కెమెరాలో అన్నింటికన్నా ముఖ్యంగా Wi-Fi పొందుపరచబడి ఉంటోంది. ఈ వై-ఫై సదుపాయం ద్వారా మనం వివిధ సందర్భాల్లో తీసిన ఫొటోలను తీసినట్లు వెన్వెంటనే వివిధ ఫొటో షేరింగ్, వీడియో షేరింగ్ సైట్లకి అప్‌లోడ్ చేసి మిత్రులతో పంచుకోవచ్చు. అలాగే మన ఇంట్లో డిజిటల్ ఫ్రేమ్‌లు ఉంటే కెమెరాలో తీసిన ఫొటోలను నేరుగా ఫొటో ఫ్రేమ్‌లోకి క్షణాల్లో సెట్ చేసుకోనూవచ్చు.




## ఒకేసారి పలు స్కైప్ అకౌంట్లలోకి లాగిన్

వాయిస్, వీడియో ఛాటింగ్‌ల కోసం Skypeని ఉపయోగిస్తున్న వారు తాము వేర్వేరు స్కైప్ ఐడిలను ఉపయోగిస్తున్నట్లయితే ఒకేసారి ఆ ఐడిలన్నింటిలోకీ లాగిన్ అయ్యే అవకాశాన్ని http://tinyurl.com/24ooprx అనే వెబ్‌సైట్‌లో లభించే Calimero Skype Launcher అనే ప్రోగ్రామ్ కల్పిస్తోంది. ఇది పోర్టబుల్ ప్రోగ్రామ్ కావడం వల్ల ఇన్‌స్టలేషన్ అవసరం లేదు. పై సైట్ నుండి జిప్‌ఫైల్‌ని డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత అందులోని ఫోల్డర్‌నిలోకి వెళ్లి Launcher Managerలో పలు అకౌంట్లని కాన్ఫిగర్ చేసుకుని వాడవలసి ఉంటుంది.




మన కంప్యూటర్లోని సున్నితమైన హార్డ్‌వేర్ పరికరాలు నిరంతరం DC విద్యుత్‌పై తక్కువ ఓల్టేజీలలో పనిచేస్తుంటాయి.

# OSMANIA UNIVERSITY

**Prof. G. Ram Reddy Centre for Distance Education, Hyderabad - 500 007**

Website : www.oucde.ac.in ; E-mail : info_cde@osmania.ac.in.

Phone No: 040 - 27091605, 27098350, 27682275.

## APPROVED BY DISTANCE EDUCATION COUNCIL, NEW DELHI ADMISSION NOTIFICATION 2010 - 2011

Candidates from all over India will be admitted without age and area restriction and without any entrance test (Except for MBA, MCA & OUS) provided they fulfill the requisite conditions of eligibility to various courses as detailed below.

| COURSES | ELIGIBILITY |
|---|---|
| **I. P.G. COURSES** | |
| 1. M.B.A. (year - wise, 3 years) Master of Business Administration | Qualifying Marks in ICET - 2010. |
| 2. M.C.A. (year - wist, 3 years) Master of Computer Applications | Qualifying Marks in ICET-2010. |
| 3. M.A. (English / Hindi / Telugu / Sanskrit / Urdu) | Study of subject concerned at the U.G. level. |
| 4. M.A. (Vedic Astrology) | Any Graduate |
| 5. M.A. (Economics / Pol. Science / History) | Graduate with subject concerned at UG level. |
| 6. M.A. (Public Personnel Management/ (Philosophy/Sociology) | Any Graduate. |
| 7. M.A. (Psychology) | Graduate who studied psychology at UG / PG / Diploma level |
| 8. M.Com | Pass in B.Com. |
| 9. M.Sc., (Mathematics) | A pass in B.Sc., / B.E. / B.Tech. and studied Mathematics or a pass in PG Diploma in Maths. |
| 10. M.Sc., (Statistics) | Graduate studied Mathematics/Statistics at UG level. |
| **II. U.G. COURSES** | |
| 11. B.A. (Languages) - Telugu | Dip. in Oriental Language / Pre-Degree Course with English as one of the subjects OR 10+2 Equivalent. |
| 12. B.A. | Intermediate Pass or 10+2 or any equivalent Examination |
| 13. B.A. Mathematics & Statistics | Intermediate Pass or 10+2 or any equivalent examination and studied Mathematics OR Statistics at 10+2 level. |
| 14. B.Com., (General) | Pass in Intermediate or 10+2 or any equivalent examination. |
| 15. B.Com., (Computer) | Pass in Intermediate or 10+2 or any equivalent examination. |
| 16. B.B.A. (Bachelor of Business Administration) | Pass in Intermediate or 10+2 or any equivalent examination. |
| **III. OPEN UNIVERSITY SYSTEM (OUS)** | |
| 17. B.A., / B.Com., | With or without any formal educational qualifications (Through Eligibility test) |
| **IV. P.G. DIPLOMAS (ONE YEAR)** | |
| 18. P.G. Diploma in Mathematics | Graduate of any faculty. (3 years) |
| 19. P.G. Diploma in English Language Teaching | Graduate of any faculty. (3 years) |
| 20. P.G. Diploma in Business Management | Graduate of any faculty. (3 years) |
| 21. P.G. Diploma in Sports Management | Graduate of any faculty . (3 years) |
| 22. P.G. Diploma in Bioinformatics | B.Sc./BSc. (Ag.)/ B.Pharmacy / BVSc. / MBBS / BDS / BAMS / BHMS / BE / B.Tech./M.Sc./Ph.D. etc. with 50% of marks. |
| 23. P.G. Diploma in Telecom Software | B.E. / B.Tech |
| 24. P.G. Diploma in Computer Applications | Graduate of any faculty. (3 years), (1 year of 2 semesters) |
| 25. P.G. Diploma in Wellness Management | Graduate of Science. |

**V. MODULAR CERTIFICATE COURSES (CD BASED) : Intermediate Pass (365 days rolling admissions)**

Prospectus-cum-Application form can be had from 15th July, 2010. Those desirous of obtaining the Prospectus-cum-Application form by post must send a Damand Draft for Rs.150/- in favour of the Director, PGRRCDE, OU. Drawn from any nationalised Banks and payable at Hyderabad along with a self addressed envelope of 11" × 15" size. The Course, name and address of the candidate should be written on the back side of the Demand Draft. The Prospectus-cum-Application form in person can also be obtained by submitting a DD for Rs.100/-, at Sales counter or SBH Extension counter at PGRRCDE, the University Press & Publications, OU; Andhra Bank, Vidyanagar, Canara Bank, Mettuguda, Indian Bank, Shivam Road, New Nalla Kunta, State Bank of Hyderabad branches at Nizamabad, Nalgonda, Mahaboob Nagar and also from Coordinator, Girraj Govt. College, Nizamabad and Nagarjuna Govt. Degree College, Nalgonda.

## LAST DATE FOR SUBMISSION OF THE APPLICATION FORM

| COURSES | WITHOUT LATE FEE | WITH A MAXIMUM LATE FEE OF RS.250/- |
|---|---|---|
| M.B.A. / M.C.A. | 10th September | 10th November |
| M.A/M.Com/M.Sc/P.G. Diplomas | 10th October | 10th December |
| B.A. (Lang)/ B.A./B.Com./B.B.A. | 18th October | 18th December |
| P.G. Diploma in Computer Applications | 10th September | 10th October (with a maximum late fee of Rs.150/-) |
| P.G. Diploma in Bioinformatics | 15th August | 15th September (with a late of fee Rs.100/-) |

# CELL COLUMN



## ఏ బ్లూటూత్ ఫోన్ నుండైనా డేటా ట్రాన్స్‌ఫర్

మార్కెట్లో ఎన్ని మోడళ్ల మొబైల్ ఫోన్లు అందుబాటులోకి వచ్చినా చాలావరకూ ఫోన్ల విషయంలో ఫోన్‌లోని ఫైళ్లని పిసిలోకి ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా, పిసిలోని ఫైళ్లని ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా తప్పనిసరిగా PC Suite వంటి సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేయాల్సి వస్తుంటుంది. ఈ ఇబ్బందిని అధిగమించడానికి WCL Phone Explorer అనే ఉచిత ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీన్ని http://www.btframework.com/pc/PESetup.exe అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీన్ని ఇన్‌స్టాల్ చేశాక Phone మెనూలో ఉండే Connect అనే బటన్‌ని క్లిక్ చేస్తే ప్రస్తుతం మన పిసికి దగ్గరలో ఉన్న బ్లూటూత్ ఫోన్ల జాబితా చూపించబడుతుంది. ఇప్పటికే pair చేయబడిన ఫోన్ ఉంటే, నేరుగా ఆ ఫోన్ పేరుని ఎంచుకుని అందులోని ఫైళ్లని బ్రౌజ్ చేసుకోవచ్చు. కాపీ చేయొచ్చు.




## Androidకి యాహూ మెసెంజర్

గూగుల్ సంస్థచే అభివృద్ధి చెయ్యబడిన లినక్స్ ఆధారిత మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ అయిన android గురించి తెలిసిందే. ప్రస్తుతం అధికశాతం హ్యాండ్‌సెట్లలో Android ఆపరేటింగ్ సిస్టమ్ వాడబడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని యాహూ సంస్థ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో రన్ అయ్యే విధంగా Yahoo Mail, Yahoo Messenger అప్లికేషన్లని విడుదల చేసింది. అంతేకాదు iPhone, iPod Touch డివైజ్‌లలో మరింత మెరుగ్గా వాడుకోగలిగేలా యాహూ మెయిల్, న్యూస్ వెబ్‌సైట్లని తాజా HTML 5 ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌తో యాహూ సంస్థ రీడిజైన్ చేసింది.




## కాల్స్, మెసేజ్‌లను హ్యాండిల్ చేసే రిసెప్షనిస్ట్

మీరు ఏ సినిమా థియేటర్‌లోనో హాయి మూడ్‌లో సినిమా చూస్తున్నారనుకుందాం. అంతలో ఓ ముఖ్యమైన ఫోన్ వస్తే అటు ఆ ఫోన్‌ని ఎత్తలేరు, అలాగని ఎలాంటి రిప్లై ఇవ్వకుండా కామ్‌గానూ ఉండలేరు. ఇలా వేర్వేరు సందర్భాల్లో సెల్‌ఫోన్ యూజర్లకు ఉపయోగపడే సాఫ్ట్‌వేరే Mobile Receptionist. ఇది విండోస్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌కి చెందిన ఫోన్లపై పనిచేస్తుంది. ఆఫీసులోనూ, పబ్లిక్ ప్లేస్‌లోనూ, ఇంట్లోనూ, మీటింగ్‌లోనూ కాల్స్, మెసేజ్‌లను ఎలా హ్యాండిల్ చేయాలి అన్న దాన్ని బట్టి దీని సాయంతో మనకు నచ్చినట్లు ప్రొఫైళ్లని క్రియేట్ చేసుకోవచ్చు. http://philchuang.com/cs/blogs/mobrep/pages/productpage.aspx అనే లింక్ నుండి ఈ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




## వేగంగా వాల్యూమ్ కంట్రోల్ కోసం

మీవద్ద Android ఆపరేటింగ్ సిస్టమ్ కలిగిన ఫోన్ ఉన్నట్లయితే ఫోన్‌లోని మీడియా ఫైళ్లని ప్లే చేసేటప్పుడు, రింగ్‌టోన్ల కోసం, నోటిఫికేషన్లు, అలారమ్ సెట్ చేసుకున్నప్పుడు మనం కోరుకున్న విధంగా వాల్యూమ్‌ని వేగంగా అడ్జెస్ట్ చేసుకోవడానికి Mission Control అనే ఉచిత widget ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ G1, Hero వంటి స్టాండర్డ్ డెఫినిషన్ ఫోన్లతోపాటు, Evo, Nexus వంటి HD ఫోన్లపై సైతం ప్లే అవగలిగే వెర్షన్ మనకు లభిస్తోంది. http://tinyurl.com/35wcyo5 సైట్ నుండి దీన్ని పొందవచ్చు.

## IE9లో డౌన్‌లోడ్ మేనేజర్ ఉండబోతోంది

ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ 9 వెర్షన్‌లో అంతర్గతంగా డౌన్‌లోడ్ చేసుకునే ఫైళ్లని తాత్కాలికంగా పాజ్ చేసుకోగలిగే సదుపాయంతో ఓ ప్రత్యేకమైన డౌన్‌లోడ్ మేనేజర్ ప్రోగ్రామ్ పొందుపరచబడి ఉంటోంది.




## ఫైళ్ల టైమ్ స్టాంప్‌లను మార్చడం ఇక సాధ్యమే..

మన కంప్యూటర్లోని ప్రతీ ఫైల్‌కీ అది క్రియేట్ చేయబడిన తేదీ, చివరిసారిగా అది మోడిఫై చేయబడిన తేదీ timestampగా ఫైల్ ప్రాపర్టీలలో కన్పిస్తుంటుంది కదా! ఈ ఫైల్ క్రియేషన్, మోడిఫై చేయబడిన తేదీలను మనకు నచ్చినట్లు ఎడిట్ చేయాలంటే http://tinyurl.com/2cwpyw2 అనే వెబ్‌సైట్‌లో లభించే Restamper అనే చిన్న టూల్ ఉపయోగపడుతుంది.

**UnLocker అనే ప్రోగ్రామ్‌ని వాడడం ద్వారా ప్రస్తుతం వాడుకలో ఉన్న ఫైల్‌ని మెమరీ నుండి టెర్మినేట్ చేసి, దాన్ని డిలీట్ చేయొచ్చు.**

## ఫోన్‌లో వాల్‌పేపర్లు వాటంతట అవే మార్చబడాలా?







ఎప్పుడూ ఒకటే వాల్‌పేపర్ చూసి బోర్ కొడుతోందా? అలాగని చీటికీ మాటికీ మన ఫోన్ యొక్క వాల్‌పేపర్‌ని మార్చుకుంటూ ఉండాలన్నా అదో పెద్ద చిరాకైన వ్యవహారమే. అలాకాకుండా ప్రతీ ఐదు నిముషాలకోసారో, అరగంటకోసారో ఫోన్‌లోని వాల్‌పేపర్ దానంతట అదే మార్చబడేలా ఏర్పాటు చేయబడాలంటే Wallpaper Changer అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇది విండోస్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని కలిగిన ఫోన్లు ఉన్నవారికి ఉపకరిస్తుంది. మనం వాల్‌పేపర్లుగా సెట్ చేయదలుచుకున్న ఇమేజ్‌లు అన్నింటినీ ఒకచోట సేవ్ చేసుకుని ఆ ఫోల్డర్‌ని, అలాగే ఎంతసేపటికి ఓసారి వాల్‌పేపర్‌ని మార్చాలి అన్నది ఈ ప్రోగ్రామ్‌లో ఏర్పాటు చేస్తే ఇకపై దానంతట అదే వాల్‌పేపర్ మనకు నచ్చిన ఫొటోలతో మారిపోతుంటుంది.

## చక్కని సోషల్ నెట్‌వర్కింగ్ అప్లికేషన్

ఫేస్‌బుక్, ట్విట్టర్, లింక్డిన్ వంటి సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లని ఉపయోగించే వారు ఎక్కువయ్యారు.







దీన్ని దృష్టిలో ఉంచుకుని Symbian S60 5వ తరం ఫోన్ల కోసం **Socially** అనే ప్రత్యేకమైన అప్లికేషన్ రూపొందించబడింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఫేస్‌బుక్, ట్విట్టర్, లింక్డిన్ వంటి సర్వీసులన ఒకేచోట నుండి యాక్సెస్ చేయగలగడమే కాకుండా ఆ సర్వీసుల్లోని ఫ్రెండ్స్ ప్రొఫైల్ ఫొటోలను మన ఫోన్‌బుక్‌లోకి ఫోన్ కాంటాక్టులతో ఇది సింక్ చేస్తుంది. అలాగే మనకు ఏదైనా కాల్ బయటి నుండి వస్తుంటే ఆ కాలర్‌ని మన ఫోన్ కాంటాక్టులలో వెదికి వారి సోషల్ నెట్‌వర్కింగ్ ఐడిలనూ చూపిస్తుంది. www.sociallyapp.com/download.html సైట్‌లో లభిస్తుందిది.

## GPRS కనెక్షన్‌ని గమనించి నిలిపి వేయండి..

ప్రస్తుతం ప్రతీ ఫోన్‌లోనూ GPRS కనెక్షన్ తప్పనిసరిగా లభిస్తోంది. మనం ఫోన్‌లో సిమ్‌కార్డ్‌ని ఇన్సర్ట్ చేసిన వెంటనే మన టెలిఫోన్ ఆపరేటర్ నుండి GPRS సెట్టింగులు ఆటోమేటిక్‌గా డౌన్‌లోడ్ అయి ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతూ ఉంటున్నాయి. మనం ఫోన్‌లోని మొబైల్ బ్రౌజర్ ద్వారా ఏదైనా వెబ్‌సైట్‌ని ఓపెన్ చేసి కావలసిన సమాచారం బ్రౌజ్ చేసుకున్నాక కొద్దిసేపు ఖాళీగా ఉంటే దానంతట అదే gprs కనెక్షన్ డిస్‌కనెక్ట్ అయ్యే ఏర్పాటు కొన్ని ఫోన్లలో పొందుపరచబడి ఉంటుంది. అయితే కొన్ని ఫోన్లలో మనం స్వయంగా అలా ఎస్టాబ్లిష్ అయిన GPRS కనెక్షన్‌ని క్లోజ్ చేసేటంత వరకూ కనెక్షన్ aliveగానే ఉంటుంది. మీ ఫోన్‌లో గనుక ఇలా మీరు స్వయంగా నిలిపివేసేటంత వరకూ కనెక్షన్ aliveగా ఉంటూ ఉన్నట్లయితే నెట్‌లో మన పని పూర్తయిన వెంటనే ఆ కనెక్షన్‌ని మీకు మీరుగా ఆపేయండి. ●

## విండోస్‌లో షార్ట్‌కట్ ప్రమాదం పొంచి ఉంది..

విండోస్ XP3, ఆ తర్వాత విడుదల అయిన Vista, 7 వంటి అన్ని ఆపరేటింగ్ సిస్టమ్‌లలోనూ ఓ సెక్యూరిటీ లోపం పొంచి ఉంది. విండోస్‌లోని




వివిధ ప్రోగ్రాములు, ఫైళ్ల షార్ట్‌కట్‌లు .lnk అనే ఎక్స్‌టెన్షన్ నేమ్‌తో సేవ్ అవుతుంటాయి కదా! ఈ లింకు ఫైళ్ల ద్వారా వైరస్‌లతో కూడిన .DLL ఫైళ్లని హ్యాకర్లు మన కంప్యూటర్లో ఎగ్జిక్యూట్ చేసే అవకాశం ఈ సెక్యూరిటీ లోపం కల్పిస్తుంది. ఇప్పటివరకూ మైక్రోసాఫ్ట్ సంస్థ దీన్ని పూడ్చేలా ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్‌ని విడుదల చేయలేదు. ఈలోపు ఇలాంటి ప్రమాదాల బారిన పడకుండా http://tinyurl.com/23kawno అనే వెబ్‌సైట్‌లో లభించే Sophos Windows Shortcut Exploit Protection Tool అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేయండి. 3MB వరకూ సైజ్ కలిగిన ఈ ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేయబడిన తర్వాత ఈ ప్రోగ్రామ్‌చే మన కంప్యూటర్లో ఏమేమి మార్పులు చేయబడ్డాయి అన్నది పై చిత్రంలో విధంగా log ఫైల్ ద్వారా చూడవచ్చు. ఈ టూల్ లింకు ఫైళ్ల ద్వారా ప్రమాదకరమైన స్క్రిప్ట్‌లను ఎగ్జిక్యూట్ చేసే మార్గాలను మూసివేస్తుంది.

## ఆఫీస్ 2010, 2007లోని రిబ్బన్ కన్‌ఫ్యూజ్‌గా ఉంటే

ఆఫీస్ 2003 వెర్షన్ వరకూ మనకు కావలసిన అన్ని ఆప్షన్లూ మెనూలోనే పొందుపరచబడి లభించేవి. ఆ తర్వాతి కాలంలో Office 2007, Office 2010 వెర్షన్లలో అన్ని ఆప్షన్లు ribbon barలో అంతర్గతంగా పొందుపరచబడి కన్పిస్తున్నాయి. ఇప్పటికీ రిబ్బన్ ఇంటర్‌ఫేస్‌లో ఏ ప్రదేశంలో ఏ ఆప్షన్ ఉందో వెదికి పట్టుకోవడంలో గందరగోళానికి లోనయ్యే వారు http://tinyurl.com/2fqp43v అనే మైక్రోసాఫ్ట్ వెబ్‌సైట్‌లో లభించే 6MB పరిమాణం గల 'ఇంటరాక్టివ్ మెనూ టు రిబ్బన్ గైడ్' అనే చిన్న ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని మనకు కావలసిన ఆప్షన్లు కొత్త ఆఫీస్ వెర్షన్లలో ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవచ్చు.

**కొందరు హ్యాకర్లు 'వెబ్ బగ్స్' అనే చిన్న చిన్న ఇమేజ్‌లను తమ వెబ్‌పేజీల్లో పొందుపరచడం ద్వారా మనల్ని మోసం చేస్తుంటారు.**

# USEFUL SOFTWARES

## తిరిగి రికవర్ చెయ్యడానికి వీల్లేకుండా డిలీషన్

సహజంగా మన కంప్యూటర్లోని ఏవైనా ఫైళ్లు, ఫోల్డర్లని Shift+Del కీలను ప్రెస్ చేయడం ద్వారా రీసైకిల్‌బిన్‌కి వెళ్లకుండా శాశ్వతంగా తొలగించినా, Active Undelete, Get Databack for NTFS వంటి సాఫ్ట్‌వేర్ల సాయంతో




ఆయా పార్టీషన్లని క్షుణ్ణంగా స్కాన్ చేసిన పోయిన డేటాని తిరిగి రికవర్ చేసుకోవచ్చు. అయితే మనం మన కంప్యూటర్‌ని హార్డ్‌డిస్క్‌తో సహా వేరేవాళ్లకు అమ్ముతున్నప్పుడు అందులోని డేటా అస్సలు రికవర్ అవని విధంగా పర్మినెంట్‌గా డిలీట్ చెయ్యడానికి http://privacyroot.com/software/setups/setup_prevent_restore.exe అనే వెబ్‌సైట్‌లోని **Prevent Restore** పనికొస్తుంది.

## మెంబర్‌షిప్‌లను నిర్వహించుకోవడానికి




స్వచ్ఛంద సంస్థలను నిర్వహించేవారు తమ సంస్థల్లో సభ్యులుగా చేరేవారి వివరాలను నమోదు చేసుకోవడానికీ, నిర్వహించుకోవడానికి Membership 2003 పేరిట ఓ ఉచిత రెడీమేడ్ డేటాబేస్ లభిస్తోంది. దీన్ని ఉపయోగించాలంటే మీవద్ద MS-Office లేదా Open Officeలోని Access ప్రోగ్రామ్ లభిస్తూ ఉండాలి. ఈ డేటాబేస్‌లో మనం సంస్థలోని సభ్యుల వివరాలు, కమిటీల వివరాలు, అనౌన్స్‌మెంట్లు, సభ్యత్వ రుసుము చెల్లింపు పద్ధతులు మొదలైన వివరాలను నిర్వహించుకోవచ్చు. www.itchysfaccess.com అనే వెబ్‌సైట్ నుండి ఈ డేటాబేస్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడుకోవచ్చు.

## ముఖ్యమైన విషయాలు ఉన్న ఫళంగా నోట్ చేయడం

మీరు కంప్యూటర్‌పై సీరియస్‌గా పనిచేసుకుంటుండగా మీ మిత్రులు ఫోన్ చేసి ఏవైనా ముఖ్యమైన విషయాలను చెప్తుంటే వాటిని నోట్ చేసుకోవడా




నికి మనమందరం ముందుగా వెదికేది పెన్నూ, పేపర్‌నే! ఇలాంటి ముఖ్యమైన విషయాలను నేరుగా కంప్యూటర్లోనే ఎందుకు టైప్ చేసుకోకూడదు? ఈ సౌకర్యాన్ని కల్పిస్తూనే Win 7, Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లలో Sticky Notes అనే ఓ సౌకర్యం కల్పించబడింది. అయితే అందులోనూ లేని అనేక వినూత్న సదుపాయాలతో Magic Notes అనే ప్రోగ్రామ్ మనకు లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేశాక ఏదైనా ముఖ్యమైన విషయాన్ని note చేసుకోదలుచుకుంటే సింపుల్‌గా Ctrl+Alt+N అనే కీలను ప్రెస్ చేయడమే! www.magicnotes.com అనే వెబ్‌సైట్‌లో లభిస్తుంది ప్రోగ్రామ్.

## పవర్‌పాయింట్ ఫైళ్లని HTML లోకి కన్వర్షన్ కోసం

మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ అప్లికేషన్ ద్వారా మనం అవతలి వారికి చెప్పదలుచుకున్న విషయాలను మరింత స్పష్టంగా చెప్పడం కోసం స్లైడ్లతో కూడిన ప్రజెంటేషన్లని రూపొందించుకుంటూ ఉంటాం కదా! ఇలాంటి పవర్‌పాయింట్

## ఉచిత ఏంటీవైరస్‌లన్నీ ఒకేసారి డౌన్‌లోడింగ్‌కి

శక్తివంతమైన సదుపాయాలతో పెయిడ్ ఏంటీ వైరస్‌లు, ఇంటర్నెట్ సెక్యూరిటీ సూట్‌లూ లభిస్తున్నా మరోవైపు బేసిక్ సదుపాయాలతో పలు ఉచిత ఏంటీవైరస్, ఫైర్‌వాల్ ప్రోగ్రాములూ ఇంటర్నెట్‌లో లభిస్తున్నాయి. వాటిలో మనకు కావలసిన వాటిని ఎంచుకుని ఒక్క క్లిక్‌తో డౌన్‌లోడ్ చేసుకోవడానికి http://tinyurl.com/28z2qe6 సైట్‌లోని SSDownloader అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.




## EXIF సమాచారాన్ని txt, csv ఫార్మేట్లలోకి పొందడం

ప్రతి ఫోటోకీ అది ఏ కెమెరాతో తీయబడిందీ, రిజల్యూషన్ ఎంత వంటి పలు వివరాలు EXIF సమాచారం పేరుతో భద్రపరచబడి ఉంటాయని గతంలో వివరంగా చెప్పుకున్నాం. ఆ EXIF డేటాని txt, csv ఫైళ్ల రూపంలో సేవ్ చేసుకోవడానికి http://tinyurl.com/22klgsh అనే లింక్‌లోని EXIF Reader అనే ప్రోగ్రామ్ మనకు ఉపయుక్తంగా ఉంటుంది.

**SuperScan అనే ప్రోగ్రామ్ సాయంతో మన కంప్యూటర్లో హ్యాకర్లకు రాచమార్గంగా ఉండే ఓపెన్ పోర్టులను గుర్తించవచ్చు.**

ప్రజంటేషన్లని ఏకంగా HTML ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకోవడానికి Okdo PowerPoint to Html Converter అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ సాయంతో ppt, pptx, pptm ఫైల్ ఫార్మేట్లకు చెందిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్లని Html ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకోవచ్చు. ఒకేసారి పలు పవర్‌పాయింట్ ప్రజంటేషన్లని సైతం ఇది batchగా కన్వర్ట్ చేయగలుగుతుంది. Html ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేయబడిన తర్వాత కూడా పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌లోని text, layout, ఇమేజ్‌ల వంటివి చెక్కు చెదరవు. ఈ ప్రోగ్రామ్‌ని http://tinyurl.com/2ek3czd అనే వెబ్ లింకు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




## టైపింగ్ ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నారా?

విచిత్రమేమిటంటే ఎన్నో సంవత్సరాల నుండి కంప్యూటర్లని వాడుతున్న వారు కూడా వేగంగా టైప్ చెయ్యలేకపోవడం మనల్ని ఆశ్చర్యానికి లోనుచేస్తుంది. ఎలాగైనా టైపింగ్ ప్రాక్టీస్ చేయాలని స్థిరంగా నిశ్చయించుకుంటే రోజుకి కొంత సమయం టైపింగ్‌ని ప్రాక్టీస్ చెయ్యడానికి ప్రస్తుతం మనకు అనేక సాఫ్ట్‌వేర్లు అందుబాటులో ఉన్నాయి. అలాంటి వాటిలో KeyBlaze Typing Tutor అనే ప్రోగ్రామ్ ఒకటి. దీని సాయంతో మన కీబోర్డ్‌లోని అన్ని వరుసల్లోని అక్షరాలనూ, సంఖ్యలను, ప్రత్యేక చిహ్నాలను చూడకుండా వేగంగా టైప్ చేయగలిగేలా నైపుణ్యాతను పొందవచ్చు. www.nchsoftware.com/typingtutor/index.htmlలో దొరుకుతుందిది.




## యూట్యూబ్ వీడియోలను డౌన్‌లోడ్ కన్వర్ట్ చేయడానికి

Www.youtube.com అనే వెబ్‌సైట్‌లో సినిమా వీడియో క్లిప్‌లూ, ఫన్నీ వీడియోలూ, వివిధ అంశాలకు సంబంధించిన పలు అంశాలు లభిస్తాయని తెలిసిందే. ఆ Youtube సైట్ నుండి మనకు వచ్చిన వీడియోలను డౌన్‌లోడ్ చేసుకుని AVI ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకోవడానికి www.naevius.com/youtube_converter.htm అనే సైట్‌లో Naevius YouTube Converter అనే ప్రోగ్రామ్ లభిస్తోంది. ఇది ప్రక్క చిత్రంలోని విధంగా మనం ఇచ్చిన వీడియో URL ఆధారంగా దాన్ని డౌన్‌లోడ్ చేస్తుంది.




పలు తాజా ఫొటోషాప్ ఫిల్టర్లు కేవలం ఫొటోషాప్ CS వెర్షన్లపై మాత్రమే పనిచేస్తున్నాయి.

## రెండు టెక్స్ట్ ఫైళ్ల మధ్య తేడాని గుర్తించడం

ప్రోగ్రామర్లు కావచ్చు, ఎక్కువగా text ఫైళ్లపై పనిచేసే ఇతరులు కావచ్చు.. ఒక్కోసారి రెండు వేర్వేరు టెక్స్ట్ ఫైళ్ల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడానికి పలు తంటాలు పడవలసి వస్తుంటుంది. ముఖ్యంగా వందల కొద్దీ లైన్లతో దాదాపు ఒకే మాదిరి సమాచారంతో ఉన్న




రెండు వేర్వేరు ఫైళ్లని పోల్చి చూడవలసి వచ్చినప్పుడు http://diffchecker.com/ అనే వెబ్‌సైట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సైట్‌లోకి మన దగ్గర ఉన్న రెండు ఫైళ్లని File 1, File 2 అనే ఆప్షన్ల వద్ద ఉండే Browse బటన్ ద్వారా ఒకదాని తర్వాత ఒకటి అప్‌లోడ్ చేసి అడుగున కన్పించే Find Difference అనే బటన్‌ని క్లిక్ చేయడం గానీ, లేదా రెండు ఫైళ్లలోని సమాచారాన్ని ఆ సైట్‌లో ఎడమ, కుడి చేతి వైపు కన్పించే రెండు బాక్సులలో కాపీపేస్ట్ చేసి Find Difference అనే ఆప్షన్‌ని గానీ క్లిక్ చేస్తే ఆ రెండు ఫైళ్లలో ఎక్కడ ఏయే వ్యత్యాసాలు ఉన్నాయన్నది మనకు సులభంగా చూపించబడుతుంది.

## ఒకే షీట్‌లో పలు పేజీల ప్రింటింగ్‌కి

కేవలం ప్రూఫింగ్ అవసరాలకు గానీ, లేదా పేజీలను, ప్రింటర్‌లోని ఇంక్‌ని ఆదా చేసుకునేలా ప్రింటింగ్ జరపాలనుకుంటే http://www.abelssoft.net/cleverprint.php అనే వెబ్‌సైట్‌లో లభించే CleverPrint అనే అప్లికేషన్ ఉపయోగపడుతుంది. దీని సాయంతో ఒక డాక్యుమెంట్‌లో ఫొటోలను వదిలేసి కేవలం మేటర్‌ని మాత్రమే, అదీ కూడా ఒకే షీట్‌లో పలు పేజీల సమాచారాన్ని ప్రింట్ చేయొచ్చు.



# FiNE TUNE

***Film & Video Editing Academy***

Authorized Training Center




**ప్ర. Fine tune లో FCP పూర్తి చేసిన తర్వాత 100% Job గ్యారంటి ఇస్తారా ?**

– సాయి, విజయవాడ

జ. మేము మా అకాడమి తరపున టివి చానల్స్‌కు, ఎడిటింగ్ స్టూడియోస్‌కు, Animation Studios కు, సినిమా ఎడిటింగ్ కంపెనీలకు ఇంటర్వ్యూలకు పంపిస్తాము.

**ప్ర. Fine tuneలో FCP పూర్తి చేసిన విద్యార్థులకు మీరు regular గా contact లో ఉంటారా ?**

– రవి, అమలాపురం

జ. మేము ప్రతి విద్యార్థికి తప్పకుండా contact లో ఉంటాము. మీకు ఏమైనా డౌట్స్ ఉంటే phone ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని డౌట్స్‌ని clarify చేసుకోవచ్చు. లేదా నేరుగా ఏ సమయంలోనైనా సరే Institute కు వచ్చి తెలుసుకోవచ్చు.

**ప్ర. Academy లో FCP నేర్చుకొనే సమయంలో ప్రతి విద్యార్థి గురించి care తీసుకుంటారా ?**

– మహేష్, ఖమ్మం

జ. తప్పకుండా care తీసుకుంటాము. ఎందువలనంటే ప్రతి Batch కి 6 members students మాత్రమే ఉంటారు. కాబట్టి ప్రతి ఒక్కరి గురించి care తీసుకోవడం జరుగుతుంది.

**ప్ర. FCP కోర్సు నేర్చుకోవడానికి ముందు ఏదైనా computer కోర్సు చేసి ఉండాలా ?**

– వెంకట్ రెడ్డి, సూర్యాపేట

జ. FCP కోర్సు నేర్చుకోవడానికి ముందు ఏ విధమైన computer పరిజ్ఞానం అవసరంలేదు. ఎందువలనంటే మా Academy లో join అయిన తర్వాత one week operating system మీద classes ఉంటాయి.

**ప్ర. Fine tune లో FCP నేర్చుకున్న విద్యార్థుల career ఎలా ఉంటుంది ?**

– మల్లేష్, కరీంనగర్

జ. FCP నేర్చుకున్న విద్యార్థులకు career చాలా బాగుంటుంది. ఎందుకంటే 5 సంవత్సరాల క్రితంకి ఇప్పటికి చూసుకుంటే T.V. Channels సంఖ్య గాని, ఎడిటింగ్ studios సంఖ్య గాని బాగా పెరిగినాయి. కాబట్టి వీటిల్లో Editors అవసరం చాలా ఉంటుంది.

**ప్ర. నేను ఒక Institute లో ఇటువంటి Editing course చేసి ఉన్నాను. కాని అక్కడ సరియైన కోచింగ్ ఇవ్వలేకపోయినారు. నేను మీ Institute కి వచ్చి మీరు చెప్పే విధానాన్ని ఒకసారి Demo చూడవచ్చా ?**

– ఆనంద్‌వర్మ, వరంగల్

జ. తప్పకుండా! మా Instituteకి వచ్చి Demo Classes వినవచ్చును.

**ప్ర. హైదరాబాద్‌లో మీ అకాడమీ ఎక్కడ ఉంది ?**

– అనంత్, వరంగల్

జ. హైదరాబాద్‌లో మా అకాడమీ, అమీర్‌పేట్‌లో ఉంది. మాకు ఆంధ్రప్రదేశ్‌లో వేరే బ్రాంచ్‌లు ఏమీ లేవు.

**ప్ర. Fine tune ప్రత్యేకత కొంచెం వివరించగలరా ?**

– సుధీర్, రావులపాలెం

జ. ఆంధ్రప్రదేశ్‌లో "Fine Tune" ఏకైక ఆపిల్ ఆథరైజ్డ్ ట్రైనింగ్ సెంటర్. ఈ తరహా ఆపిల్ ఆథరైజ్డ్ ట్రైనింగ్ సెంటర్స్ ఇండియాలో కేవలం నాలుగు మాత్రమే వున్నాయి. "Fine Tune"లో సుమారు 15 సంవత్సరాల అనుభవం కలిగిన "ఆపిల్ సర్టిఫైడ్ ట్రైనర్"చే ట్రైనింగ్ ఇవ్వబడును. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కోర్సు మెటీరియల్ ఇవ్వబడును.

**# 510, Aditya Trade Centre, Ameerpet, Hyderabad - 38. Mobile : +91 9000022155**

**Email : student@finetune.in, Website : www.finetune.in**

M. Ruthvik

COMPUTER ERA - MONTHLY Regd. No. R&D/RNP/HSE-793 (2009-2011) RNI-AP Tel/2001/7726

